శ్రీ యమ్ యస్ లక్ష్మీనరసయ్య :— గౌరవ సభ్యులు చెప్పినది సరియైనది కాదు.

For additional machinery, the scheme requires atleast Rs 4 lakhs, and the ex-management submitted a scheme for taking over of the factory by the Government or by the Andhra Pradesh Industrial Development Corporation The scheme as submitted requires an amount of Rs. 10 lakhs

INDUSTRIAL ESTATE AT VIJAYAWADA.

175—

*391 Q —*Sri V. Visweswara Rao*:—Will the hon. Minister for Industries be pleased to state.

(*a*) whether there are any applications pending for plots and buildings at Vijayawada Industrial Estate;

(*b*) if so how many, and

(*c*) the action taken thereon ?

Sri M. N. Lakshminarasayya :—(*a*) Yes, sir

(*b*) Thirteen applications for allotment of plots under Assisted Private Industrial Estates pattern and seven applications for allotment of factory buildings.

(*c*) The applications are kept pending in the waiting list They will be considered soon after the factory buildings under construction are completed.

శ్రీ వి. విశ్వేశ్వరరావు —ఈ factory buildings పూర్తి కాలేదా? ఒకసారి industrial estate పూర్తి కావడము allot చేయడము జరిగినది. ఇంకా కొత్తవి కట్టడము జరుగుతోందా ?

శ్రీ యమ్. యస్. లక్ష్మీనరసయ్య :—ఇదివరకు కట్టినవి allot అయినవి. Demand ఎక్కువగా రావడమువల్ల ఎక్కువ units కడుతున్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—ఎన్ని units కడుతున్నారు వాటన్నింటికి applications వచ్చినవా ?

శ్రీ యమ్. యన్. లక్ష్మినరసయ్య :—Applications అన్నింటికి రాలేదు. ఇప్పుడు 15 units extra కడుతున్నారు. Applications మాత్రము 7 వచ్చినవి. Assisted Private Industrial Estate Pattern క్రింద 13 applications వచ్చినవి. ఈ pattern ప్రకారం 25 applications వచ్చినప్పుడే ఈ స్కీము start చేస్తారు.

Loans from the Small Scale Industrial Development Corporation.

176—

*445 Q.—*Sri V. Visweswara Rao* :—Will the hon. Minister for Industries be pleased to state :

(*a*) whether the Government are providing loans from the Small Scale Industrial Development Corporation; and

(*b*) if so the names of persons or institutions to whom loans are provided during 1961-62 ?

Sri M. N. Lakshminarasayya :—(*a*) Not yet, Sir. But a scheme for grant of loans has been approved by the Corporation.

(*b*) No loans have been provided to persons or institutions during 1961-62.

Sericulture in the State.

177—

*583 Q.—*Sri P. Rajagopal Naidu (Put by Sri C. D. Naidu)* :—Will the hon. Minister for Industries be pleased to State :

(*a*) the places in the State where Sericulture is practised, and

(*b*) the amount allotted for its development during 1962-63 ?

Sri M. N. Lakshminarasayya :—(*a*) Information is placed on the Table of the House.

(*b*) Rs. 5.88 lakhs (Rs. 2.15 lakhs for Plan Schemes and Rs. 3.73 lakhs for non-Plan schemes).

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE.

Places in the State where Sericulture is practised.

Ananthapur District.

1. Madakasira.
2. Hindupur.
3. Kadari taluks.

Chittoor District.

1. Palmaner.
2. Punganoor.

3. Madanapally and Voyalpad taluk.

Visakhapatnam District:

1. Agency areas of Chintapally and Araku.

West Godavari District:

1. Chintalapudi.

Kurnool District

1. Peopally.

Warangal District.

1. Venkatapur.
2. Salvai.

Karimnagar District.

1. Manair and Mahadevpur.

Nizamabad District.

1. Bikanoor.

Khammam District.

1. Venkatapuram.

Mahaboobnagar District.

1. Shadnagar.
2. Kosgi.

Adilabad District.

1. Chinoor.

Nalgonda District.

1. Devarkonda.

శ్రీ యస్. వేమయ్య :—అధ్యక్షా, ఈ పట్టుపురుగులను ఎక్కడ నుంచి తెస్తున్నారు ? ఇతరచోట్ల తీసుకొని రావడమువల్ల మధ్యలో కొన్ని చనిపోతున్నట్లు తెలుస్తున్నది. అరకువాలీలో చూశాను. పురుగులు సరిగా మనకు వున్నట్లయితే ఇంకా అభివృద్ధి చేయడానికి వీలవుతుందని చెప్పారు. ఈ విషయములో ఏ చర్యలు తీసుకొంటున్నారు ?

శ్రీ యమ్. యన్. లక్ష్మినర్సయ్య :—అరకువాలీకి నేనుకూడ పోయి చూశాను. అక్కడ బాగానే develop చేస్తున్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు —Table మీద పెట్టిన information లో కొన్ని సెంటర్సు మూసివేసినట్లుగా తెలుస్తున్నది. ఏవేవి మూసివేశారు. చింతలపూడిలో మూసివేసినట్లుగా తెలుస్తున్నది. కారణాలు చెపుతారా ?

శ్రీ యమ్. యన్. లక్ష్మినర్సయ్య .—మూసివేసినట్లు వార్త ఏమీ మాకు లేదు.

శ్రీ యమ్. పిచ్చయ్య :—చింతలపల్లి ఏజన్సీలో యీ పట్టుపురుగులను ఇంకా అదనముగా పెంచాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నదా ?

SURVEY BY THE DEPARTMENT OF MINES.

178—

*599 Q.—*Sri P. Rajagopal Naidu* (*put by Sri C. D. Naidu*):— Will the hon. Minister for Industries be pleased to state:

(*a*) the survey conducted by the Department of Mines during 1961–62 in the State; and

(*b*) the result of the survey?

Sri M. N. Lakshminarasayya.—(*a*) The Department has made detailed surveys of asbestos and barytes deposits in Pulivandla taluk, Cuddapah district and plotted large scale maps of asbestos belt for further exploratory investigations. The Department has also undertaken and continued the surveys of mica belt in Nellore district and also an assessment of the iron ore reserves in Miryalpenta block, Pakhal forest reserves in Warangal and Khammam districts.

(*b*) As the above three items of work are exploratory, no results were fore-cast by these investigations. The work in mica field of Nellore district comprises plotting of pegmatities only.

ఉన్నది. There are altogether 47 schemes for the development of sericulture in the State. Besidesthese, a scheme costing Rs. 0.75 lakhs for develop ment of sericulture in Chintapalli area in Vizag District where there are vast potentialities for development of sericulture have been taken up for implementation with the funds provided by the Social Welfare Department.

WELLS UNDER RURAL WATER-SUPPLY SCHEME.

179—

*279 Q.—*Sri S. Vemayya*.—Will the hon. Minister for Municipal Administration be pleased to state:

(*a*) the nmuber of wells, district-wise yet to be completed under Rural Water-supply Scheme;

(*b*) the year from which the execution of each work is pending;

(*c*) the steps that are being taken for their completion, and

(*d* the reasons for the delay in completion?

[*The Minister for Finance and Co-operation deputised the Minister for Municipal Administration and answered the questions*].

Sri K. Brahmananda Reddy.—(*a*) and (*b*) The required particulars are being gathered from the Collectors and they will be placed on the Table of the House on receipt.

(*c*) District Collectors are taking all possible steps for their completion. Government are also taking action to provide funds required for the completion of the works.

(*d*) The reasons for delay, among others, are unfavourable conditions of soil, non-availability of materials, lack of fund,s etc.

శ్రీ యస్. వేమయ్య :—మంత్రిగారు అసంపూర్తి సమాధానం ఇచ్చారు. పూర్తి ఇన్ఫర్మేషన్ వచ్చిన తరువాత చెప్పినా బాగుండేది. అయినా ఈ స్కీము పోయి ఇంకో స్కీము వచ్చింది. ఆర్. డబ్లియు. ఎస్ స్కీము చాలా కాలం క్రిందట క్లోస్ చేసారు ఆ స్కీము క్రింద తీసుకొన్న బావులన్నీ పదిసంవత్సరాలైనా పూర్తి కాకుండా వున్నాయి. పూర్తి అయినవాటికి కూడా డబ్బు యివ్వకుండా వున్నారు. కాబట్టి పాత స్కీమును త్వరిత గతిని పూర్తి చేయటానికి ఏ చర్యలు తీసుకొంటున్నారు? ఎంత కాలంలో wind up అవుతుంది ?

Sri K Brahmananda Reddy :—For the first part of the question, Sir, necessarily it takes time to collect information from each village and from each area. That is why that answer. Completion కు all possible steps తీసుకుంటున్నామని మనవిచేశాను. డబ్బు ఎలాట్‌మెంటును బట్టి త్వరితగతిని చేస్తున్నాము. అన్నీ కంప్లీట్ చేయటానికి చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—చాలా టైం అవుతుందంటున్నారు. అసలు ఈ ప్రశ్న ఎంతకాలం క్రింద వేశారు ? లోకసభలో పది రోజుల్లో కాశ్మీర్ మొదలు కేప్ కామరిన్ వరకు వున్న ఇన్ఫర్మేషన్ సప్లయిచేస్తూ వుంటారు. ఇక్కడ ప్రశ్నలు వేసి రెండు నెలలు అవుతున్నా సమాధానాలు రావటంలేదు. కనుక త్వరితంగా జవాబులు తెప్పించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—పార్లమెంటులో పది రోజులలో సమాధానాలు చెబుతున్నారని సభ్యులు ఇక్కడ కూర్చుని భావించుకొనటం పొరబాటు. వారు ఏ ఇన్ఫర్మేషన్ గావాలన్నా స్టేట్స్‌కు వ్రాయాలి. స్టేట్స్ క్రింది నుండి సమాధానం తెప్పించి పంపాలి. విశ్వనాథంగారి వంటి అనుభవజ్ఞులు పార్లమెంటులో పది రోజులలో సమాధానం చెబుతున్నారని అనుకొంటూవుంటే నేను ఏమి సమాధానం చెప్పగలను ? ఢిల్లీలో వుండేవారు ఎనిమిది రోజుల్లోనే ఇస్తారని చెప్పవచ్చు. కాని అది అసంభవమైన పని. ఎన్ని మైనర్ ఇర్రిగేషన్ టాంక్స్ వున్నాయి అని ఢిల్లి పార్లమెంటులో సభ్యుడు ప్రశ్నవేస్తే తాలూకా తాలూకాలో వున్న స్టాటిస్టిక్స్ తెప్పించటానికి సెంట్రల్ గవర్నమెంటుకు వున్న ఏజన్సీ స్టేటు గవర్నమెంటే. స్టేటు గవర్నమెంటుకు ఆర్. డి. వో. మొదలైన వారే. పది రోజుల్లో సమాధానం చెబుతున్నారంటే the information available either in the Secretariat or with the Heads of departments could be got in 10 days There is absolutely no difficulty. But if we have to collect information from remote areas, it is physically impossible for the Ministers in the Centre to answer any question within 10 days.

Sri Tenneti Viswanatham :—Just one point, Sir...... .

Mr Speaker :—After question hour is over, you can raise it.

APPELLATE POWERS OF ANAKAPALLI MUNICIPAL COUNCIL.

180—

*305 Q.—*Sri K Govinda Rao* :—Will the hon. Minister for Municipal Administration and Housing be pleased to state :

(*a*) whether it is a fact that the appellate powers of Anakapalli Municipal Council, Visakhapatnam district were removed nearly two years back; and

(*b*) if so, the reasons therefor?

Sri K. Brahmananda Reddy —(*a*) The appellate powers of the Council, Anakapalli, Visakhapatnam were withdrawn nearly a year ago.

(*b*) Indiscriminate, abnormal and arbitrary reduction of taxes by the Municipal Council resulting in the abuse of its appellate powers and causing detriment to the financial interests of the Municipality.

శ్రీ పి. వి. రమణ (కొండకర్ల) —వాల్యుయేషన్ ఆఫీసర్ ఎబ్‌నార్మల్‌గా రేట్స్ వేసేటప్పుడు కౌన్సిల్ కొంతవరకు తగ్గించటంలో గల పొరబాటేమిటి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —60 పర్సెంటు, 70 పర్సెంటు indiscriminate గా, abnormal గా, arbitrary గా reduce చేస్తున్నందువల్ల వారు appellate powers సక్రమంగా నిర్వహించలేదని విచారణ చేయబడి తగు నిర్ణయం చేయబడింది.

Mr Speaker —Questions are over.

BUSINESS OF THE HOUSE

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఢిల్లీలో పది రోజులలో ఇన్ఫర్మేషన్ ఇస్తున్నారనేది పొరపాటని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది పొరబాటు కాదండి. ఏదో చాలా ఇన్ఫర్మేషన్ కావలసినవి కొద్ది ఆలస్యమయితే కావచ్చును కాని సాధారణంగా వున్న వాటికి పది రోజులలో ఇన్ఫర్మేషన్ తెప్పించి ఇస్తున్నారు. ఇక్కడ అలా ఇవ్వటం లేదు. ఉదాహరణకు మనవిచేస్తాను. చాలా రోజుల క్రిందట నేనొక ప్రశ్న అడిగాను, టెక్స్‌టైల్ లైసెన్సులు ఎంత మందికి ఈ గవర్నమెంటు రికమండ్ చేసింది అని. దానికి ఇన్ఫర్మేషన్ ఎక్కడనుండి తీసుకు రానక్కరలేదు. ఇక్కడే వుంటుంది అయినా ఇంతవరకు దానికి సమాధానం రాలేదు. చాలా జాప్యం అవుతున్నదని వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. వేమయ్యగారి ప్రశ్నలో ఒకటి రెండు భాగాలకే ఇన్ఫర్మేషన్ ఆలస్యం అవుతుంది. స్కీమ్సు అయినప్పటికీ ఇంకా రాలేదంటే రెండు నెలలు అయినప్పటికీ ఇంకా జాప్యం జరుగుతున్నది కనుక చురుకుగా సమాధానాలు తెప్పించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

Sri N Sanjeeva Reddy:-I agree with him, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—రూరల్ వాటర్ సప్లయి స్కీమును 5, 6 సంవత్సరాల క్రితం wind up చేశారు. ఆ స్కీములకు సంబంధించిన పర్టిక్యులర్స్ ఒకప్పుడు రెవెన్యూ డిపార్టుమెంటు దగ్గర వున్నాయని చెప్పటం జరిగింది. కలెక్టర్స్ దగ్గర ఆ ఇన్‌ఫర్మేషన్ వుంటుంది. ప్రతి గ్రామానికి వెళ్లి ఇన్ఫర్మేషన్ సేకరించవలసిన అవసరం లేదు. 11 మంది కలెక్టర్లకు వ్రాస్తే సమాధానం వస్తుంది. అలా కాక అన్ని గ్రామాలకు వెళ్లి ఇన్ఫర్మేషన్ తీసుకు రావాలి కనుక చాలా టైమ్ తీసుకొంటుందని మంత్రిగారు చెప్పటం సరైనది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. యల్. నరసింహారావు.-ముఖ్యమంత్రి టైంలిమిట్ గురించి మాట్లాడుతూ పార్లమెంటులో పది రోజులలో ఇవ్వటం సంభవమయినది కాదు అని చెప్పారు. పార్లమెంటులో ఎలా జరుగుతుందో నాకు అనుభవం లేదుకాని హైదరాబాదు ఎసంబ్లీలో స్టార్ క్వశ్చన్‌కు అన్‌స్టార్ క్వశ్చన్‌కు 17 రోజుల్లో జవాబులు తెప్పించేవారు. అది లైబ్రరీలో వున్న ప్రొసీడింగ్స్ చూస్తే తెలుస్తుంది ఆ రోజుల్లో హైదరాబాదు ఎసంబ్లీకి మినిష్టర్స్ ఎంతో రెస్పెక్ట్ ఇచ్చేవారు. దానిని దృష్టిలో పెట్టుకొనే సంజీవరెడ్డి గారు ఇదివరకు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 17 రోజుల్లో సాధ్యంకాదు, 21 రోజుల్లో అయితే ప్రయత్నించ గలము అని వారు అంగీకరించడం జరిగింది. అందువల్ల ఆలస్యం కాకుండా వుండటానికి స్థానిక ఉద్యోగులకు త్వరగా పంపాలని హెచ్చరించి వారు అంగీకరించిన పద్ధతిలోనే 21 రోజులకైనా వచ్చేఏర్పాటు చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భువనగిరి) —నేను నెల రోజుల క్రితం 70 ప్రశ్నలు పంపించాను. కాని ఇంతవరకు ఒక ప్రశ్న కూడా రాలేదు. ఏవి అడ్మిట్ అయ్యాయో, ఏవి కాలేదో కూడా నాకు తెలుపలేదు హైదరాబాదు ఎసెంబ్లీలో ఒకవేళ ఆలస్యమయినప్పుడు అప్పటిస్పీకర్ గారు ఎందుకు ఆలస్యమైంది, రేపు ఉదయమే ఇవ్వండి అని రూలింగ్ ఇచ్చేవారు. 21 రోజులు టైమ్ ఇచ్చినా 70 ప్రశ్నలలో ఒక్కదానికి సమాధానం రాకపోవటం అన్యాయం కనుక ఈ విషయంలో మీరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను

శ్రీ యస్. వేమయ్య —నేను రూరల్ వాటర్ సప్లయి స్కీము గురించి అడిగిన ప్రశ్నకు స్టాటిస్టిక్స్ అవసరమున్నట్లు కన్పిస్తుంది. రెవెన్యూ బోర్డు వద్ద ఆ ఇన్ఫర్మేషన్ దొరుకుతుందని నాకు తెలుసు. ఈ స్కీమును వైండప్ చేసి చాలా సంవత్సరాలయినది. ఇప్పుడు నేషనల్ వాటర్ సప్లయి స్కీమ్స్ క్రింద తీసుకొంటున్నాము ఉన్న బావులను పూర్తిచేయాలని ఆర్డర్ ఇవ్వటం జరిగింది. కాని త్రవ్విన వాటికే ఇంతవరకూ పే చేయటం లేదని కంట్రాక్టర్లనుండి ఉత్తరాలు వస్తున్నాయి. రెవెన్యూ బోర్డుకు వ్రాస్తే దీనికి ఇన్ఫర్మేషన్ దొరికేది. అది తమ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

Sri N. Sanjeeva Reddy.-Comparative study always is not desirable, Mr. Speaker Sir. ఇంతకుముందువున్న ప్రభుత్వం చాలా చేసింది, ఈ ప్రభుత్వం చేయటంలేదుఅని చెప్పటంit is not desirable అలాఅయితే కె.ఎల్.నరశింహారావు గారితోనే ఒక కమిటి వేసి ఎన్ని ఆన్సర్ చేశారో పరిశీలింప చేయవలసివుంటుంది. అప్పుడు వున్న ఉద్యోగులే ఇప్పుడూ వున్నారు, అప్పుడు వున్న సెక్రెటరీస్ ఇప్పుడు వున్నారు ఆ రోజుల్లో కలెక్టర్లందరూ హైదరాబాదులోనే వుండేవారు, జిల్లాలలో అసలు వుండరు అని అనేవారు. ఇక్కడే వుండి స్టాటిస్టిక్స్ ఇచ్చేవారేమో. Most of the Collectors, it seems, lived in Hyderabad itself. Therefore, perhaps it was easy to give answers to questions here- just get them typed and give them here itself. ఎవరో అనుకొనే వార్త అను బట్టి మనం జడ్జి చేయటం మంచిదికాదు. వీలైనంత త్వరగా తేవాలనే మా ఆశ. రామచంద్రారెడ్డిగారు 70 ప్రశ్నలు వేశామని చెప్పారు. I must congratulate

him for putting so many questions in such a short time కాని అవన్నీ ఎందుకు పోయాయో నాకు అర్థం కావటం లేదు 8, 10 అయినా వచ్చి వుండ వలసింది We will certainly see to it, Mr. Speaker, Sir. You may examine and see why 70 questions put by one hon. Member have not come up. Even 8 or 10 questions should have been answered I think you may ask your Secretariat on that point, Sir. ఏమైనా తొందరగా తెప్పించాలనే మా ప్రయత్నం తొందరగా సమాధానాలు చెప్పాలనే మా ఆశ ప్రజా స్వామ్యంలో దాచిపెట్టుకోవలసింది ఏమీ లేదు ఆన్సర్ చేయాలనే మా ఆశ. We can only answer four or five questions per day.

మరి వేమయ్యగారు ఆఫీసర్లను whip up చేయమని అన్నారు. అది చేస్తూనే ఉంటాము ఒక్కొక్కసారి మొండికి పడడం, ఆలస్యంగా రావడం ఇలాంటివి జరుగుతూ ఉండవచ్చు తొందరగా information తెప్పించి answers ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము.

మిస్టర్ స్పీకర్ — ప్రశ్నల విషయంలో ఒక పద్ధతి అవలంబింప దలచు కొన్నాను గౌరవ సభ్యుల ప్రశ్నలు పంపించినపుడు, సాధారణంగా వాటిని disallow చేసినప్పుడు, వారికి ఒక endorsement ఇస్తూ ఉంటాను ఆ విధంగా endorsement ఇవ్వవలసిందని instruct చేశాను ఇస్తూ ఉన్నారు కాని ప్రశ్న లను allow చేసినప్పుడు, వాటికి సమాధానము, ఆయా departments పలానా తేదీకి తయారు చేయవలసిందని వ్రాసి పంపిస్తున్నాము. ఒకప్పుడు ఏదైనా department నుంచి ఆ తేదీకి information రాకుండా, extension of time అడుగుతూ ఉంటారు. Extension అడిగినప్పుడు ఒకసారి మాత్రమే extension ఇస్తూ ఉంటాము; రెండవసారి ఇవ్వడంలేదు. ఇక మీదట వీలైతే గౌరవసభ్యులే ఒక తేదీ నిర్ణయించితే బాగుంటుందని అనుకొంటాను ఆ తేదీలోపల answers వచ్చేందుకు ప్రయత్నం చేస్తాను. కాని ఆ తేదీకి answer రాకుండా వాళ్లు time అడిగినప్పుడు, వెంటనే గౌరవ సభ్యులకు endorsement కూడా ఇవ్వదలచు కొన్నాను కాబట్టి ఈ పద్ధతి అవలంబిస్తే బాగుంటుందని చెప్పదలచు కొన్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, తమరు చెప్పింది చాలా బాగుంది కాని, మేము పలానా date కు కావాలని ఒక date ఇవ్వడానికి, అసెంబ్లీ ఎప్పుడు సమావేశమవుతుందో తెలియకుండా ఉంటుంది. అసెంబ్లీ ఎప్పుడు ఉంటుందో తెలియ కుండా date ఇస్తే అది దేనికి పనికి వస్తుంది? అందుచేత అసెంబ్లీ పలానా తేదీని జరుగుతుంది, ఈ Minister ఈ రోజు ఉంటాడు, అనేది మాకు తెలియజేస్తే మాకు ఆ విధంగా ఒక date ఇవ్వడానికి అభ్యంతరం ఏమీలేదు ఈ పద్ధతి బాగానే ఉన్నది. కనుక ఆ విధంగా చేయాలని కోరుతున్నాను

మిస్టర్ స్పీకర్ —ఒక విషయం గౌరవ సభ్యులకు తెలుసునో తెలియదో గాని Business Advisory Committee లో ఒక నిర్ణయం చేసుకొన్నాము. ఇదివరకు మాదిరి కాకుండా, ఇక మీదట సంవత్సరానికి మూడు సమావేశాలు మాత్రం జరుపదలచుకొన్నాము. ఒకటి జూన్ నెల మొదటి వారములో ప్రారంభమై జులై 15 కు అయిపోతుంది, రెండవది, నవంబరు 1వ తారీఖున

ప్రారంభమై డిసెంబరు 15 తారీఖుకు అయిపోతుంది. ఇంకొకటి మరల ఫిబ్రవరి మధ్యలో ప్రారంభమై మార్చి ఆఖరు వరకు ఉంటుంది కాకపోతే, ఒక రోజు అటూ ఇటూ ఉంటే ఉండవచ్చు, కాని మామూలుగా ఈ తేదీలలో జరగాలని ఒక నిర్ణయానికి వచ్చినాము. సాధ్యమైనంత వరకు ఆ నిర్ణయాన్ని అమలు జరుప డానికి ప్రయత్నం చేస్తాను. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నలు పంపించవచ్చు

శ్రీ టి నాగిరెడ్డి — అధ్యక్షా, సాధారణంగా unstarred questions అని పంపిస్తూ ఉంటాము Supplementaries అవసరం లేనటువంటివి ఆ విధంగా unstarred గా పంపిస్తూ ఉంటాము Because I did not want to ask any particular questions, I wanted only some information అటువంటి unstarred questions కొన్ని పంపించాను. పార్లమెంటులో అలాంటి unstarred questionsకు answers, Table మీద పెట్టే అలవాటు ఉన్నది అలాంటి అలవాటు ఇక్కడ మనం కూడా పెట్టుకొంటె బాగుంటుంది. ఇప్పుడు నేను పంపించిన unstarred questions కు answers ఒక దానికి కూడా రాలేదు. ఎప్పుడో session end లో వచ్చి, అన్నిటిని కలిపి పుస్తకంలో print చేస్తే మాకేమి లాభము. మాకు ఈ బడ్జెట్ సందర్భంలో ఉపయోగపడడానికి information కోరినప్పుడు, session ఆఖరున ఎప్పుడో వచ్చి, అవి book లో print చేయిస్తే మాకేమీ ఉపయోగపడదు ఇప్పటికి ఒకటి కూడా నేను పంపించిన వాటిలో రాలేదు ఇక్కడ అటువంటి సాంప్రదాయం, పార్లమెంటులో మాదిరి, లేదేమో తరువాత కనుక్కొందామని అనుకొన్నాను కనుక అటువంటి unstarred question కు dates fix చేసి ప్రతిరోజు కొన్ని answers Table మీద పెట్టే ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ — కాని మాకు వచ్చిన 1200 ప్రశ్నలలో ఒకటి కూడా unstarred question రాలేదు However, we will try to adopt that policy

శ్రీ టి నాగిరెడ్డి — నేను కూడా ఇప్పుడే అనుకొంటున్నాను. ఇకమీదట unstarred questions పంపకూడదని ఎందుకంటే, వీటికి answers ఇప్పుడే రావు. Session ఆఖరున వస్తే దానివల్ల ఉపయోగం ఏమున్నది? వాటికి supplementaries అక్కరలేదనే ఉద్దేశంతో ఆవిధంగా పంపించాము కాని ఈ విధంగా చివరవరకు అవి అలస్యం అయ్యే పక్షములో వాటియొక్క ప్రయో జనం లేకుండా పోతున్నది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి —For unstarred questions, answers will be sent to the Members but will not be placed on the Table of the House. తరువాత, తమరు ప్రశ్నలకు dates సభ్యులే fix చేస్తే బాగుంటుందని అన్నారు. ఆ విధంగా అయితే చాలా కష్టమవుతుంది. వాళ్లు 4 రోజులకే answers కావాలని అడగవచ్చు కనుక వాటికి dates fix చేయవలసి వస్తే అది తమరే fix చేయడం మంచిది. సభ్యులకు వదిలిపెట్టకూడదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker — I won't do like that. I will fix a minimum of 10 or 15 days.

Sri. N. Sanjeeva Reddy·— Whatever it may be, it is better the Members do not fix up the dates. If it is fixed, it must be fixed by the Speaker.

శ్రీ తెన్నేటి విశ్వనాథం — అధ్యక్షా, Unstarred question కు answers Table మీద పెట్టండని వారు ఏదో కొత్త సాంప్రదాయము చెప్పుతున్నారు...
Mr Speaker — That is the suggestion of hon. Sri Nagireddi

శ్రీ టి. నాగిరెడ్డి — అధ్యక్షా, నేను Table మీద పెట్టడం అంటే, Memberకు supply చేయడం కాదు. పార్లమెంటులో ఒక సాంప్రదాయం ఉండేది. ఏదైనా ఒక ప్రశ్న అడిగితే, ఆ ప్రశ్నకు అవసరమైనటువంటి సమాధానము, ఆquestion paper, ఇవి Table మీద ఉంటాయి Table మీద answer పెట్టడం అంటే, లైబ్రరీలో ఒక కాపీ పెడతారు. రెండవది, సభ్యులకు, వారు 20 మంది కావచ్చు, 200 మంది కావచ్చు, 400 మంది కావచ్చు ఆ ప్రశ్న మీద interest ఉంటే, వారు Pariament Secretariatకు వ్రాస్తే ఆ రోజు సాయంత్రానికే మాకు answer వచ్చి చేరుతుంది. కాబట్టి ఏదో ఆ మెంబరుకు supply చేస్తాము అని పని తప్పించుకొనే వ్యవహారం మాత్రం చేయవద్దు అని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య — అధ్యక్షా, 1952 నుంచి కూడా నేను కూడా unstarred questions వేస్తూఉన్నాను. మన అసెంబ్లీలో వాటి answers ప్రతి మెంబరుకు supply చేసే అలవాటు ఉండేది. Table మీద పెట్టే అలవాటు ఉండేది. వాటికి answers త్వరగా పంపిస్తే బాగుంటుంది.

Mr. Speaker —Any how, by experience, I will try to evolve a sound and satisfactory practice.

Sri N Sanjeeva Reddy — I would suggest that it is left to the Speaker. We send the answers to the Legislature Secretariat వాటిని Table మీద పెట్టడం అనేది గవర్నమెంటుకు సంబంధంలేదు అందు చేత, మేము ఏదో పని తగ్గించుకోడానికి ప్రయత్నం చేస్తున్నాం అని Deputy Leader of Opposition చెప్పడం చాలా ఆశ్చర్యంగా ఉంది. It is something strange. What are we to do with it. We send the answers to the Speaker, to the Legislature Secretariat. It may be done both ways. I do not mean that the answers may be given to the hon. Members They may be placed on the Table of the House. I have no objection I am only suggesting to the hon Speaker that this procedure may be adopted.

Sri T. Nagi Reddy.—My suggestion came only after the hon. Chief Minister said that the answers can be supplied to the hon. Member who has put the question.

Mr. Speaker:—I will bear in mind all these suggestions and try to evolve a satisfactory policy.

CONDOLENCE RESOLUTION

re Demise of Sri Meka Koti Reddy, former Member of the Andhra Pradesh Legislative Assembly.

The Chief Minister (Sri N. Sanjiva Reddy) —Sir, I beg to move.

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Meka Koti Reddy, former member of the Andhra Pradesh Legislative Assembly, and conveys its deep sense of sympathy to the members of the bereaved family"

Mr Speaker —Motion moved.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి — అధ్యక్షా, కోటిరెడ్డిగారు మూడు నెలలకు ముందు శాసన సభ్యులుగా ఉండినారు మొన్న ఎన్నికలలో పోటీ చేయలేదు. వారు గుంటూరు జిల్లావారు వారిది పెనుమాక గ్రామం వారికి ఎక్కువ వయస్సు కూడా లేదు, 60 ఏళ్లు కూడాలేదు, తక్కువగానే ఉంటుంది చాలా పురాతనపు కాంగ్రెసు వాది ముప్పైఎయవ సంవత్సరంలో సత్యాగ్రహంలో కూడా పాల్గొన్నారు రెన్నర సంవత్సరాలు జైలులోనే ఉండినారు. చాలా చక్కనిరైతు ఇంత రాజకియ సంపత్తి ఉన్నానసరే, చక్కనిరైతు మాదిరిగానే ఉండేవారు వారి జీవితము, వారి వేషము, వారి భాష అంతా ఆ గకంగానే ఉండేది చాలా పెద్ద మనిషి, మంచి రైతు అనిపించుకొన్న వారు కాంగ్రెసుకు, దేశానికి చాలా సేవచేసిన మహాత్యాగపురుషుడు అలాంటి వారు శాసనసభలో అయిదేళ్ళుగా ఉండినారు వారు గడచిన నెలలో తలవని తలంపుగా చనిపోవడం చాలా విచారకరం. వారు జిల్లా కాంగ్రెసు కమిటీ సెక్రటరీగాను, తాలూకా కాంగ్రెసు కమిటీ సభ్యులుగాను, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యులుగాను ఉండినారు 1932లో రెన్నర సంవత్సరాలు జైలులో ఉండినారు వారికి libraries కార్యక్రమంతో చాలా సంపర్కం ఉండేది. వారికి హిందీ కూడా చక్కగా తెలుసు వారికి తెలుగు, హిందీ, ఇంగ్లీషు చక్కగా తెలుసు అలాంటి పెద్దమనిషి అస్తమించటం చాల విచారకరమైన విషయం. వారికి అయిదుగురు కుమాళ్లు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆ కుటుంబానికి ఈ సభ సానుభూతి తెలుపవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ జి. రామస్వామిరెడ్డి (పెద్దకూరపాడు) —అధ్యక్షా, శ్రీ మేకా కోటిరెడ్డిగారు సుప్రసిద్ధ కాంగ్రెసువాది స్వాతంత్ర్య పోరాటంలో ప్రతి సందర్భంలోను వారు ప్రముఖపాత్ర వహించారు. శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పినట్లు 1932 లో జైలుకు వెళ్లి 3½ సంవత్సరములు కారాగారవాస శిక్ష అనుభవించినారు. గుంటూరు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగా ఉన్నారు, రాష్ట్ర కాంగ్రెసు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. వివిధ కార్యక్రమాలలో ప్రముఖపాత్ర వహిస్తూ మే 26 న అస్తమించారు వారు ముఖ్యంగా గ్రంథాలయోద్యమంలో ప్రముఖపాత్ర వహించినారు పెనుమాక గ్రామంలో గుంటూరు జిల్లాలో పెద్ద గ్రంథాలయం స్వంతంగా స్థాపించిన ఘనత వారికే

దక్కింది అదే విధంగా పెనుమాక గ్రామంలో స్వంత కృషివల్ల ప్రత్యేకంగా ఒక హైస్కూలు కట్టించి దానియొక్క అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఈ విధంగా వారు ప్రతి జాతీయ ఉద్యమంలోను ప్రముఖపాత్ర వహించి అకాల మరణానికి గురి అయినారు. వారు లేని లోటు గుంటూరు జిల్లాకు ఎంతో నష్టదాయకం. వారి ఆత్మకు శాంతి కలుగు గాక యని ప్రార్థిస్తూ తమద్వారా వారి కుటుంబానికి సానుభూతి తెలియజేయ వలసినదిగా కోరుతున్నాను.

*శ్రీ వి శ్రీకృష్ణ (మంగళగిరి) — అధ్యక్షా, కీ. శే. మేకా కోటి రెడ్డి గారు గుంటూరు జిల్లా పెనుమాక గ్రామ వ్యాస్తవ్యులు నేను ఎన్నుకోబడిన నియోజక వర్గానికి సంబంధించిన ఒక ప్రముఖ కాంగ్రెసువాది జాతీయోద్యమంలో ప్రముఖపాత్ర నిర్వహించారు అప్పటినుంచి వారు అలాంటి సేవలో నిమగ్నులై ఉండిరి పెనుమాక గ్రామాభివృద్ధికోసం చాల కృషి చేశారు, ఇంక యితర సాంఘిక పురోభివృద్ధికి చేసిన కార్యకలాపాలలో ఆయన చాల ముఖ్యమైనపాత్ర నిర్వహించారు మొన్నటి ఎన్నికలలోకూడ చాల చురుకుగా పాల్గొని, ఎన్నికలు అయిపోయిన తరువాత కొద్ది మాసాలకే, కంటిజబ్బుకోసం వెళ్లినచోట అకస్మాత్తుగా మరణానికి గురికావడం అందరికీ విచారకరమైన విషయం. అలాంటి ఒక ముఖ్య ప్రజాసేవకుని కోల్పోవటం అందరికీ బాధ కలిగించినది వారి మరణానికి నానుతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి నా తరఫున కూడ సానుభూతి తెలియజేయవలసినదిగా కోరుతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి)·—అధ్యక్షా, మేకాకోటి రెడ్డి గారు నేను జాతీయ ఉద్యమంలో ప్రథమదశలో కలిసి పని చేశాము. 1930 సంవత్సరములో మేమందరం జైలుకు వెళ్లాము 1932 లో తీవ్ర ఉద్యమం ప్రారంభమైనప్పుడు జిల్లా కాంగ్రెసుకు ఆయన first dictator, నేను second dictator ను. అప్పుడు మా యిద్దరి మీద ఒకటే కేసు. జైలులో ఇద్దరం హాయిగా చాల రోజులు ఉండటానికి అవకాశం దొరికింది మొట్ట మొదట కాంగ్రెసు మంత్రివర్గం వచ్చిన తరువాత గుంటూరు జిల్లాలో కాన్ఫ రెన్సు జరిగింది మన ఈ బ్రహ్మానందరెడ్డిగారి అన్నగారు వెంకటరెడ్డిగారు కూడ బ్రతికి ఉన్నారు, వారు గోపాలరెడ్డిగారు,—పెద్దలంతా కాన్ఫరెన్సు జరిపారు అది మొట్టమొదట కాంగ్రెసు అధికారానికి వచ్చిన తరువాత జరిపిన సమావేశం త్యాగాలతో పుట్టినటువంటి కాంగ్రెసు అధికార వ్యామోహంలో పడి దెబ్బతింటుందేమోనని, అటువంటిది జరగకుండ ఆ సంస్థను చాల ఉన్నత స్థితిలో ఉంచాలని చాల తీవ్రంగా చర్చలు జరుపుకొన్న సమావేశం అది. ప్రథమంగా పెనుమాకలో జరిగింది. తరువాత ఆయన గ్రంథాలయోద్యమం, ఇంకా యితర ప్రజాఉద్యమాలలో పాల్గొని సేవ చేశారు. ఆయనను అంటూ వుండేవారం—ఆయన ఇంటి పేరు 'మేకా' కాని ఆ మనిషి కూడా 'మేక' యే, మేక ఎవరికీ హాని చేయదు, ఆయన కూడ ఎవరికీ హాని చేసి యెరుగదు. అయితే ఆయన జీవితములో బాధ పడిన సమస్య ఒకటి ఉన్నది. ఆయన

హైస్కూలు పెట్టాలని ప్రారంభించాడు, మూడు సంవత్సరముల వరకు నిర్వహించి తీసుకువద్దామంటే సాధ్యం కాలేదు, బాధ పడ్డాడు, మూడవ సంవత్సరములో జయప్రదంగా సాగిస్తే చాల సంతోషించాడు గుంటూరు జిల్లాలోని ప్రజా జీవితంలో— అన్ని రంగాలతోటి ఆయన కలిసి పనిచేశారు వారు పోయారన్న వార్త నాకు చాల బాధ కలిగించింది. చిరకాలంగా జాతీయ ఉద్యమంలో కలిసియుండి, దెబ్బలు తిని, జైళ్లకు పోయి, కలిసియున్నటువంటి వారు పోయినారంటే చాల బాధ పడినాను. వారి ఆకస్మిక మరణానికి వారికుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను. వారి జీవితాశయం—నిరంతరం ప్రజాసేవ చేయుటయే అటువంటి ఆశయంతో ఉన్నత త్యాగాలు చేస్తూ ముందుకు పోతామనే ఆశ వెలిబుచ్చుతూ, ఆయన ఆశయం సఫలం చేయటానికి ప్రయత్నిస్తారని అనుకొంటూ సెలవు తీసుకొంటున్నాను

*శ్రీ కె వి నారాయణ రెడ్డి (కమలాపూర్)— అధ్యక్షా, కీ. శే. కోటిరెడ్డిగారితో నాకు పరిచయం లేకున్నా, సభానాయకుడు చెప్పిన ప్రకారం వారి కుటుంబానికి మా పార్టీ తరఫునుంచి సానుభూతి తెలుపుతున్నాను వారు ప్రజా సేవకులు, ఇక్కడ శాసన సభ్యులుగా ఉండినారు కూడ మరొక సారి మా పార్టీ తరఫున వారి కుటుంబానికి సానుభూతి తెలుప వలసినదిగా కోరుతూ యీ తీర్మానాన్ని బలపరుస్తున్నాను

*శ్రీ జి. లచ్చన్న (సోంపేట) -అధ్యక్షా, మేకాకోటిరెడ్డిగారితో నాప్రథమ పరిచయం 1952 ఎన్నికల సందర్భంలో, వారుఆనాడు కాంగ్రెసును ప్రతిఘటించి ఎన్నుకోడానికి తగిన పరపతీ, ప్రాబల్యం కలిగినవ్యక్తిగా వారితో పరిచయం కలిగింది వారు శాంతి స్వభావులు, పార్టీవిభేదాలను పాటించకుండ అందరితో స్నేహభావంకలిగి వ్యవహరించిన యోగ్యులు, రాజకీయ జీవితాన్ని, శాసన సభా సభ్యత్వాన్ని సాగించిన పెద్దలు వారి మరణం పట్ల మాపార్టీసానుభూతిని వారి కుటుంబానికి తెలియజేస్తూ, పరమేశ్వరుడు వారి ఆత్మకు శాంతిని ప్రసాదించుగాక యని ప్రార్థిస్తూ సభానాయకులు ప్రవేశ పెట్టిన తీర్మానంతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను

* శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు) - అధ్యక్షా, పురాతన కాంగ్రెసు నాయకులు రానురాను మనమధ్య తగ్గిపోతూండే దశయిది. స్వాతంత్ర్య పోరాటములో పాల్గొన్నవారు, మనదేశ స్వాతంత్ర్యానికి ప్రధానకారకులైనవారు ఒకరొకరు రాలిపోతున్న సందర్భములో, ఆనాటి పోరాటములను జ్ఞాపకం తెచ్చుకొనటమేగాక ఏ ఆశయములు సిద్ధింపజేయటానికి మనం ఆనాడు పోరాడామనే దృష్టి క్రొత్తగా వచ్చినవారందరు అలవరచు కుంటే, ఇప్పుడు మనముందు దాటిపోతున్న వారందరికి మనశ్శాంతి చేకూరగలదు. ఆనిర్ణయం మనమందరం జ్ఞాపకం ఉంచుకోవాలని ఈ సందర్భములో మనవిచేస్తున్నాను. వారికుటుంబానికి సానుభూతి తెలపాలని ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మాపార్టీ తరఫున బలపరుసున్నాము.

Mr Speaker:—I associate myself with the feelings expressed by the Leader of the House, the Deputy Leader of the Opposition and other members of this House I had no occasion to move freely with late Sri Meka Kotireddy, but I had occasion to come in contact with him on a few occasions He appeared to be a very simple and unostentatious gentleman, a quiet and calm gentleman, never used to interfere in others' work, but always used to mind his own work, very pious and God-fearing man and it is unfortunate that a gentleman who had done yeoman service to his country not only in the freedom struggle but in public service is no more amongst us and it is but fitting that we should pass a condolence resolution and express our feelings to the members of the bereaved family and in memory of late Sri Meka Kotireddy. I would request hon Members to stand for a minute and observe silence.

Mr Speaker:—The question is

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Meka Koti Reddy, former member of the Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted *nem con.*

(The House then stood for a minute in silence)

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

NOTIFICATION ISSUED UNDER SECTION 11(1) OF THE ANDHRA PRADESH (ANDHRA AREA) MOTOR VEHICLES TAXATION ACT, 1931

The Minister for Labour and Transport (Sri B V Gurumurthy).— Sir, I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931) a copy of the Notification issued under section 11 (1) of the said Act published at page 1084 of Part-I of the Andhra Pradesh Gazette, dated the 13th June, 1957.

Mr. Speaker. Paper laid on the Table.

NOTIFICATIONS ISSUED UNDER THE ANDHRA PRADESH (ANDHRA AREA) MOTOR VEHICLES TAXATION ACT, 1931.

(G. O. Ms. No. 2644, Home, dated 16-12-60).

Sri B V. Gurumurthy:—Sir, I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931) a copy of the Notification issued with G. O. Ms No. 2644 Home, dated 16-12-1960 and published in Part-I of the Andhra Pradesh Gazette dated 5-1-1961.

Mr. Speaker:—Paper laid on the Table.

(G. O. Ms. No. 213, Home, dated 30-1-61).

Sri B. V. Gurumurthy:—Sir, I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931) a copy of the Notification issued with G. O. Ms. No. 213, Home, dated 30-1-1961 and published in Part-I of the Andhra Pradesh Gazette dated 23-2-1961

NOTIFICATION ISSUED UNDER SECTION 11 (1) OF THE ANDHRA PRADESH ANDHRA AREA) MOTOR VEHICLES TAXATION ACT, 1931.

Sri B V Gurumurthy·—Sir, I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931) a copy of the Notification issued under section 11 (1) of the said Act published in Part-I of the Andhra Pradesh Gazette dated 22nd June, 1961.

Mr. Speaker —Paper laid on the Table.

BUSINESS OF THE HOUSE.

Mr Speaker —I have to announce that the latest hour for the receipt of cut motions from hon Members is 3 p m on 29-6-1962, i e., Friday. Such motions as are received afterwards will not be admitted

Yesterday, on the point raised by Sri Vavilala Gopalakrishnayya, I said that I would give my ruling to-day, but the whole of yesterday I was busy and had no time. I will give my ruling on Saturday

Sri Vavilala Gopalakrishnayya —Sir, according to rules, the number of non-official days shall not be less than two days for every ten days.

మన ప్రభుత్వం బడ్జెట్‌కు సంబంధిచినటువంటి ఇతరకార్యక్రమం—బిల్సువగైరాలు-కొరకు యీ సమావేశములో 12 రోజులు తీసుకున్నది. మన రూల్సు ప్రకారము గవర్నమెంట్ వర్క్ పదిరోజులు ఉంటే, రెండు రోజులు-నాన్ఆఫిషియల్ డేస్ ఇవ్వాలి. ఇదివరకు బడ్జెట్ సెషన్‌లో ఇంకొక కార్యక్రమం చర్చించేది లేదు కనుక, నాన్ ఆఫిషియల్ డేస్ ఇచ్చేవారు కాదు. ఇప్పుడు బడ్జెట్ సెషన్‌లో బడ్జెట్‌కు సంబంధించనటువంటి ఇతర అఫిషియల్ బిజినెస్ కూడ పెరిగింది ఇప్పుడు 11 రోజులు ఇతర ఆఫిషియల్ కార్యక్రమం జరిగిందికాబట్టి, రెండురోజులు నాన్అఫిషియల్ డేస్ ఇవ్వాలని కోరుతున్నాను.

Mr Speaker ·—I am told that in the past the practice has been not to have any non-official days during the budget. We will follow it.

Sri T. Nagireddy·— If the non-official day has already been announced, some resolutions would have come and we would have allotted different dates and different places for the resolutions At present I personally think that since we have already adjusted the business in the Business Advisory Committee, we may not change the order of the business of the House I do not know whether it will be possible now to change it and to redraft the whole business.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య—ఇప్పుడు మనం Rules ను follow కాలేదు ఇదివరకు బడ్జెట్ సెషన్‌లో బిల్లులేవీ తీసుకువచ్చేవారుకాదు. మొదటి నుండి చివరవరకు బడ్జెట్ కార్యక్రమమే జరిగేది ఎప్పుడో ఒకరోజు ఒకటి, రెండు చిన్న బిల్లులు తెస్తే తెచ్చేవారు. ఇప్పుడు 11 రోజులు యీ బిల్లులపై వ్యవహారం జరిగింది కాబట్టి రెండు రోజులు- రూల్సుప్రకారం- మాకు నాన్ ఆఫీషియల్ డేస్ ఇవ్వాలని కోరుతున్నాను.

Mr Speaker:- I will consider it.

GENERAL DISCUSSION ON THE ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1962-63.

(Smt Roda Mistry in the Chair)

శ్రీ టి నాగిరెడ్డి—అధ్యక్షా, వివిద కారణములచేత యీబడ్జెట్ సమావేశము చాలా ముఖ్యమైన సమావేశము. ఎన్నికల తర్వాత జరుగుతున్నటువంటి మొట్టమొదటి బడ్జెట్ సమావేశము ఇది మూడవ పంచవర్ష ప్రణాళిక అమలుజరుపవలసిన ప్రధాన బాధ్యత యీ అసెంబ్లీది, యీ ప్రభుత్వానిదే కాబట్టి, మనము యీ ప్రణాళికగురించి చర్చించవలసిన బాధ్యత మనపైఉన్నది. రెవెన్యూ మంత్రిగారు మొన్న ప్రవేశపెట్టిన యీ భూమిశిస్తు హెచ్చింపుబిల్లు ఒక్కటేకాదు, ఇంకా అనేక పన్నుల చట్టాలు రాబోతున్నవి అనే బెదిరింపులతోనే ఆర్థికమంత్రిగారు యీబడ్జెట్ సమావేశాన్ని ప్రారంభించారు కాబట్టి, అది కూడ యీసమావేశములో చర్చించవలసిన ముఖ్యమైన అంశమే. మంత్రిగారు తన ఉపన్యాసంలో రెండవపంచవర్ష ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ మొత్తంగా సాధించిన విజయములను, సాధించలేని విషయములను గురించికూడ పేర్కొన్నారు మొత్తంమీద చూసినపుడు—ఆంధ్రదేశంయొక్క ఆర్థిక పరిస్థితి చాలా బాగా ఉన్నది అనే అభిప్రాయాన్ని మంత్రిగారు ప్రకటించారు. ఒక్క సంవత్సరం 61-62 లో పొరపాటున అన్‌ఫేవరబుల్ సీజనల్ కండిషన్స్ మనకు అడ్డంవచ్చాయి గాని—మిగిలిన అన్ని సంవత్సరాలలో మనంఎంతో అభివృద్ధిసాధించాము, ఎగ్రికల్చరల్ ప్రొడక్షన్స్ బాగానేఉంది, మన ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ అభివృద్ధి అయినది, ఎకనామిక్ సిట్యుయేషన్ ఆంధ్రదేశంలో చాలా బాగుంది -అనే అభిప్రాయాలను వెలిబుచ్చారు. వారలా వెలిబుచ్చవలసిన కారణం ఏమిటంటే-ప్రజలపైన పన్నులు వేయవలసిన అవసరం వచ్చిందిగనుక, అభివృద్ధి బాగాఉండనీ, ఉండకపోనీ—అభివృద్ధి బాగాఉన్నదని తప్పనిసరిగా చెప్పకపోయినట్లయితే పన్నులు వేయటానికి వీల్లేదుకాబట్టి—అభివృద్ధి బాగాఉన్నదని యీనాడు మంత్రిగారు చెప్పవలసివచ్చింది. "ఎందుకు బాగున్నదని అంటున్నాను" —అన్నది పేర్కొంటూ "Most of the industries registered significant increase in production అనీ ఉద్యోగావకాశాలు పెరిగాయని, there is a definite improvement in the employment opportunities for educated members in the urban areas" అని అన్నారు. మనకు ఫిజికల్ టార్గెట్స్ అని, ఫైనాన్షియల్ టార్గెట్స్అని ఉన్నవి. మంత్రిగారు రెండవపంచవర్షప్రణాళికగురించిమాట్లాడుతూ మనం ఫైనాన్షియల్ టార్గెట్స్‌ను అధిగమించి ఖర్చుపెట్టామని చెప్పారు. 175కోట్లనుండి 189 కోట్లవరకు ఖర్చుచేసాముకాబట్టి

మనం బ్రహ్మాండమైన అభివృద్ధిని-వంద పర్సెంట్ యే కాదు. ఇంకా పైగానే— సాధించామని చెప్పుకోటానికిమాత్రమే అది వినియోగపడుతుంది. అయితే అభివృద్ధి అంటే ఏమిటి అన్నది మొదటి ప్రశ్న మాఅమ్మాయి ఐదవ తరగతిలో ఉన్నది అనుకొందాము గత సంవత్సరం 5 మార్కులు వచ్చాయి, ఈ సంవత్సరం 10 మార్కులు వచ్చాయి వచ్చే సంవత్సరం 15 మార్కులు వచ్చాయి మార్కులైతే, 5 నుండి 10, 15 కు పోతున్నాయేగాని, క్లాసుమాత్రం దాటదు ఇదీ అభివృద్దే: మార్కులు పెరుగుతున్నాయా లేదా అని మంత్రిగారు అనవచ్చును, కాని ఆంధ్ర దేశంలో-ఇలాంటి అల్పసంతోషం—మంత్రిగా ఉన్నటువంటివారికి చాలా ప్రమాదమని నేను మొట్టమొదట చెప్పవలసినటువంటి అవసరము ఉన్నది. ఆంధ్ర ప్రదేశంలోని అన్ని ప్రధానమైన రంగాలలో, agriculture తీసుకున్నా, పరిశ్రమలు తీసుకున్నా, విద్యుచ్ఛక్తి తీసుకున్నా, irrigation తీసుకున్నా, అభివృద్ధి కన్పించడం లేదు. ఈ నాల్గింటిలోను ఆంధ్ర దేశం గత రెండు ప్రణాళికల కాలంలో చాల తక్కువశాతం అభివృద్ధినే సాధించిందిగాని తనకు ఉన్న జనాభా లెక్కను బట్టి, తనకు ఉన్న area ను బట్టి చూచుకొన్నా మన అభివృద్ధి ఆ మోతాదున లేదు ఇది చాల ప్రమాదం అని ప్రభుత్వం ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. నిన్న చర్చలు బాగానే జరిగినాయి. Agricultural Production అనేది ఆంధ్ర దేశంలో పడిపోతున్నది. మన ఖర్చు అంతా Agricultural Programmes మీదనే పెడుతున్నాము Second Plan లో 3 కోట్ల రూపాయలు Agricultural Programmes మీద పెట్టాము. 73 కోట్ల రూపాయలు మూడవ పంచవర్ష ప్రణాళికలో పెట్టదలచుకొన్నాము. ఈ సంవత్సరం కూడ Agricultural Programmes కు చాల ప్రాధాన్యం యిచ్చాము. Agricultural Programmes మీద మనం పెడుతున్న ఖర్చుకు కనీసం వడ్డీ అయినా గిట్టుబాటు అవుతున్నదా అనేది ఆలోచించాలి. ఏదో ఒక సంవత్సరం unfauourable conditions వల్ల Agricultural Production తగ్గింది. ఫరవా లేదు అనుకోక కరువు వచ్చింది. ఆ కరువువల్ల production పడిపోయింది అని మంత్రిగారు అనుకుంటే ప్రమాదం గత 10 సంవత్సరాల కాలంలో Agricultural prodcution ఏ మోతాదున పెరుగుతూ ఉన్నదని జాగ్రత్తగా పరిశీలించి చూసేటట్లయితే ఒక్క వరి పంటలో తప్ప అడపా తడపా మిగతా పంటలు ఏ కొద్దో తప్ప రైతుకు ఆధారం అయినటువంటి ప్రభుత్వానికి కూడ ఎక్కువ ఆదాయం రాగలిగినటువంటి raw material production పెరగడం లేదు. వేరుశెనగ తీసుకున్నా, నూనె గింజలు తీసుకున్నా, ప్రత్తి యింక ఏ యితర వ్యాపార పంటలు తీసుకున్నా ఆంధ్ర దేశంలో ఉత్పత్తి తరుగుతూనే ఉన్నది కాని పెరగడం లేదు. ప్రధానమైన ఈ అంశాన్ని budget లో గుర్తించకుండా దానికి తగువైన మార్పులతో budget ను ప్రవేశపెట్టకుండా, ఆంధ్ర దేశానికి ఏమి జబ్బు వచ్చినది అని ఆ జబ్బుయొక్క లక్షణాన్ని పరిశీలించి జాగ్రత్తగా మందు వేయడానికి పూనుకోకపోవడం చాల ప్రమాదకరం. అది ఎంత మాత్రం తగదు అని నేను మంత్రిగారికి ముందే చెప్పాలి. Agricultua

Production గురించి, ఒక సంవత్సరానికి ఒక సంవత్సరం వరుసగా పడిపోతున్నదనే దానిని గురించి మంత్రిగారు నిన్నటి ఉపన్యాసములను వినే ఉంటారు. Agricultural Production గురించి, ఒక ఆర్థిక శాస్త్రజ్ఞుడు వివిధ రాష్ట్రాలలోను ఈ పంచవర్ష ప్రణాళికా కాలంలో వ్యవసాయంలో ఏ ఏ రాష్ట్రంలో ఎంత అభివృద్ధి జరిగింది, భారతదేశం మొత్తం మీద ఎంత అభివృద్ధి జరిగింది అని లెక్కకట్టి ప్రకటించారు. Agricultural incomes in crores of rupees at current prices అని ఆంధ్ర దేశానికి, బీహారు దేశానికి, అస్సాం దేశానికి యిలా అన్ని రాష్ట్రాలకు ప్రకటించారు. దానిని బట్టి 1955-56 లో కన్న 1960-61 లో ఆంధ్ర దేశంలో వచ్చిన పెరుగుదల Current prices ను బట్టి ఏ సంవత్సరం price ఆ సంవత్సరానికి ఉన్నది — 49%. భారత దేశం మొత్తం మీద అన్ని రాష్ట్రాలకు కలుపుకొని average న పెరుగుదల 62% అన్ని రాష్ట్రాలకు విలువ కట్టినట్లుగానే ఆంధ్రదేశానికి కూడ విలువ కడితే ఆంధ్ర దేశం యొక్క Agricultural production 49% అనేవిషయాన్ని గమనించితే రెండవ పంచవర్ష ప్రణాళికలో Agricultural production మీదనే మన శక్తియుక్తులన్నీ వినియోగించి, మన ఖర్చు అంతా దానికే పెట్టి industries ను కూడ వెనక్కునెట్టి agriculture మీదనే కేంద్రీకరించి కృషిచేస్తే సాధించిన ఫలితం చాల తక్కువ అని తేలుతున్నది. Agricultural production వివిధ రాష్ట్రాలలో ఏరకంగా పెరిగిందో, మనం ఏ స్థానంలో ఉన్నాము అనేది కూడ చూడవచ్చు నేను పోయినసారి నా ఉపన్యాసంలో ఆంధ్రదేశం అక్షరం మొదటిది, అభివృద్ధిలో క్రిందిది అనేటప్పటికి ముఖ్యమంత్రిగారికి కొంచెం చురుక్కుమన్నది. నాగిరెడ్డి ఢిల్లీకి పోయినా మారినట్లు లేదే అన్నారు మన రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించండి. అది అవసరం లేకపోయినట్లయితే మనం దానికి అనుగుణమైన మార్గాలను అన్వేషించలేము, అసాధ్యం పన్నులు ఎక్కువగా వేద్దాం అంటే అభివృద్ధి జరిగిపోతుందా? జరగదు. పన్నులు వేస్తేనే అభివృద్ధి జరగదు. దానిని సక్రమంగా ఖర్చుపెట్టినట్లయితే అభివృద్ధి జరుగుతుంది. ఆంధ్ర దేశంలో 49% పెరిగితే మిగతా రాష్ట్రాల యొక్క percentage తో పోలిస్తే మనం ఎక్కడ ఉన్నాం. మొత్తం భారతదేశంలో 13 వ రాష్ట్రంగా ఉన్నాం. దీనిని అభివృద్ధి అంటామా? దీనిని satisfactory growth అంటామా? రెండవ పంచవర్ష ప్రణాళికలో మనం అనుకున్న వాటిని సాధించాము అనుకొందామా? ఇందాకనే నేను చెప్పాను. ఒక మార్కు తెచ్చుకున్నపిల్ల 5 మార్కులు తెచ్చుకున్నదని తృప్తి తప్ప ఒకటవ తరగతి నుంచి రెండవ తరగతికి పోలేదు అని చింతలేదు. ఆంధ్రదేశ ఆర్థిక పరిస్థితి satisfactory గా లేదు. చాల ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నది. Stagnation period లో ఉన్నది. దీనిని జాగ్రత్తగా కదల్చకపోయినట్లయితే రానున్న 5 సంవత్సరాల కాలంలో మనం ప్రమాదంలో పడబోతాము. Agriculture మనకు ప్రధానం అనుకున్నప్పుడు ఆ రంగంలోనే వెనకడుగు వేస్తున్నాము. దానిని ప్రభుత్వం

గమనించాలి. దానికి తగునైన మార్గాలు అన్వేషించాలి ఇంతకు మించి అగ్రికల్చర్‌కు సంబంధించి మిగతా విషయాలలోకి నేను ఇప్పుడు పోదలచుకోలేదు.

మంత్రిగారు మాట్లాడుతూ "We are satisfied even with the growth of industrial production Most of the industries registered significant increase in production." అని తన సంతోషాన్ని వెలిబుచ్చారు అసలు ఉన్న పరిశ్రమలే నాలుగు. ఆ నాలుగు పెరిగినాయని మనకు తృప్తి. క్రొత్తగా industries ను నిర్మించడానికి గత సంవత్సరంలో చేసిన కృషి ఏమి? ఆ కృషి యొక్క ఫలితం ఏమి? దానిలో మనం సాధించింది ఎంత? సాధించబోయేది ఎంత అని budget లో సూచనలు యిచ్చి ఉంటే తృప్తిపడేవాడిని. 5 సంవత్సరాల నుంచి వరుసపెట్టి వింటున్నాం. "Fertiliser factory రాబోతున్నది. Co-operative sugar factories రాబోతున్నాయి. Carbonisation plant రాబోతున్నది. Pig iron plant రాబోతున్నది. Marine diesel Engines factory రాబోతున్నది. Newsprint factory రాబోతున్నది" అని చెప్పారు ఇప్పటికి ఒక్క factory కూడ రాలేదు. దానికి సమాధానం ఎందుకు యివ్వలేదో తెలియడం లేదు. నైవేలిలో ఈ మధ్య బొగ్గు ఉత్పత్తి చేయడం మొదలు పెట్టారు ఆ బొగ్గులో నుంచి బొగ్గు ఉత్పత్తి చేయగలమా, steel ఉత్పత్తి చేయగలమా అని వాళ్లు ఈ 3 సంవత్సరాలలోను బ్రహ్మాండమైన కృషిచేసి దానికి అవసరమైన designs, estimates అన్నీ తయారు చేసి మొట్ట మొదట మేమే pig iron plant పెట్టబోతున్నాం అని వాళ్లు నిర్ణయంచేసి అమలు జరపడానికి పూనుకొన్నారు మనకు బొగ్గు క్రొత్తది కాదు. వాళ్ళకు నైవేలి బొగ్గు కొత్తది. మనం బొగ్గు యిప్పుడే త్రవ్వడం లేదు. ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్నది. ముడి ఇనుము కొత్తగా దొరకడం లేదు ఎన్నో పదుల సంవత్సరాల నుంచి export చేస్తూనే ఉన్నాము. మద్రాసు రాష్ట్రంలో pig iron plant కు అవసరమైన designs, estimates అన్నీ తయారు చేసి, వాటికి అవసరమైన research అంతా పూర్తి అయి plant పెట్టడానికి సిద్ధం అవుతూ ఉంటే ఆంధ్ర దేశానికి అన్నీ ఉండి పెట్టలేక పోతున్నాం. అంగట్లో అన్నీ ఉన్నాయి. . అనే సామెత మనకు చక్కగా అన్వయిస్తుందేమో? అన్నీ ఉండి మనం చేసుకోలేక పోయాము. Newsprint factory విషయమే తీసికొందాము. Newsprint factory కి అవసరమైన సరుకు ఉన్నా ఏమి చేయలేదు. కాబట్టి మనకు industries లో అభివృద్ధి బ్రహ్మాండంగా జరిగి పోతున్నదని అనుకోవడం చాల ప్రమాదం నేను మంత్రిగారికి చెప్పదలచుకొన్నాను.

మనకున్నదల్లా ఒక్క బొగ్గు దాని ఉత్పత్తి కాస్త పెరిగినమాట వాస్తవం. సిమెంటు కూడ కొద్దిగా పెరిగినమాట వాస్తవం. కాని, మనం నిర్ణయించిన ప్లాన్ టార్‌గెట్ ప్రకారం కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఎందుకు రాలేదు? దానికి వచ్చిన లోటు ఏమిటి? అధికం చేయడానికి మనం చేసిన ప్రయత్నాలేమిటి? ఈ సంవత్సరం పరిశ్రమలకు సంబంధించి కొత్తగా మనం అవలంబించ

బోతున్న పద్ధతులేమిటి ? నిన్న ముఖ్యమంత్రిగారు ఆంధ్ర పేపర్ మిల్స్ గూర్చి చెబుతూ వచ్చే సంవత్సరం ప్రొడక్షన్ ప్రారంభించవచ్చును అని చెప్పారు. ప్రారంభించితీరుతాం అని వారు చెప్పలేదు. ఈ విధమైన నత్తనడక ఆంధ్రదేశానికి చాలా ప్రమాదకరమని మనవిజేస్తున్నాను. ప్రొడక్షన్ ఇంక్రీజ్ అయితేనే రెవిన్యూస్ ఇంక్రీజ్ అవుతాయి, లేకపోతే కావు ప్రొడక్షన్ ఇంక్రీజ్ చేసుకోవలసిన అవసరం యీనాడు ఎంతయినా వున్నది. దీనికి సంబంధించి యీ బడ్జెటులో ఏవిధమైన సూచనలు కూడా లేవు ఒక ప్రధానమైన అంశం మాత్రం బడ్జెటులో కనిపిస్తున్నది. అది మనం తీర్చవలసిన ఋణం. మన అప్పులు, వాటి వడ్డీ రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. గత సంవత్సరం 7 కోట్లు వుంటే యీ సంవత్సరం అది, వడ్డీతోసహా 17 కోట్లు అయింది, ఉత్పత్తి పెరగకపోగా, అప్పు పెరిగిపోతున్నది. చివరికి యిది మనకు ఒక గుదిబండగా తయారవుతుందని, దీనిని తీర్చడం కొరకు పన్నులు వేసుకుంటూ పోవడం ఎంత ప్రమాదకరమైన పరిస్థితికి దారి తీస్తుందో యోచించవలసిందిగా కోరుతున్నాను అసలు మనం వేసుకునే అంచనాలే తక్కువ ఈపాటి మన పరిస్థితి చూస్తే, ఒక్క అడుగుకాదు, ఒక్క అంగుళం కూడా ముందుకు వెళ్ళలేకపోగా, రాను రాను వెనక్కి వెడుతున్నామని మనవిజేస్తున్నాను. 1956-57 లో దేశం మొత్తంమీద కంపెనీలు చెల్లించే భాగంలో మనది 2.1 శాతం 1960 కు వచ్చేటప్పటికి మన భాగం 1.4 శాతానికి పెరిగింది. కంపెనీలయొక్క వాటా ధనం పెరుగుదల దేశానికిగాని, రాష్ట్రానికి గాని పెరుగుదలయొక్క సూచన. దేశంలో తక్కినచోట్ల పెట్టుబడి వెయ్యి డెభై అయిదు కోట్ల రూపాయలనుండి వెయ్యి అయిదువందల తొంభై మూడు కోట్ల రూపాయలకు పెరిగితే మన ఆంధ్రదేశంలో పెట్టుబడి మాత్రం 22.65 కోట్లనుండి 22.71 కోట్లకు మాత్రం పెరిగింది. దీనినిబట్టే తెలుస్తుంది మనం ఎంత ప్రమాదకరమైన పరిస్థితిలో వున్నది. ఈ సమయంలో పరిస్థితులను యథాతథంగా చూసుకోనడం చాలా అవసరం. ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే మనం ముందుకువెళ్లడం మాట అటుంచి వెనక్కి వెడుతున్నామని మనవిజేస్తున్నాను. ఉత్పత్తి పెరిగింది, సంతృప్తికరంగా పెరిగింది అంటున్నారు. లెక్కల వివరాల లోనికి వెళ్లండి, ఎంత పెరిగిందీ తెలుస్తుంది. అలాగే పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి కూడ. ఉత్పత్తి పెరిగినమాట వాస్తవమే అయితే ఎంత ? అనేది ముఖ్యమైన విషయం. 1955-56 లో ఆంధ్రదేశంలో 67 కోట్ల రూపాయల విలువగలిగిన పారిశ్రామిక వస్తువుల వుత్పత్తి జరిగితే 60-61 కి వచ్చేప్పటికి 86 కోట్లు అయినది అంటే దాదాపు 28 శాతం మాత్రమే పెరిగినదన్నమాట. అదేవిధంగా యితరరాష్ట్రాలు చూడండి. ఇదేసమయంలో దేశంమొత్తంమీద ఉత్పత్తి 56 శాతానికి పెరిగింది. అంటే ఇందులో మనది పదమూడవస్థానం. ఒకటికాదు, రెండుకాదు, మూడుకాదు, నాలుగుకాదు, పదమూడవస్థానంలో వున్నాం. పేరులో మనది మొదటి రాష్ట్రం, జనాభాలో నాలుగవ రాష్ట్రం, వైశాల్యంలో అయిదవ రాష్ట్రం, ఉత్పత్తికి వచ్చేప్పటికి మాత్రం పదమూడవ రాష్ట్రం. రాజ్యపాలన చేస్తున్నవారికి అల్పసంతోషం కూడదు. 'చాలా సాధించారు' అని వారి

పీపుచరిస్తే అది మమ్ము మేము మోసంచేసుకొనడం, వారిని మోసం చేయడం ప్రజలను మోసంచేయడం అవుతుందని మనవి జేస్తున్నాను. నేను ఆ పని చేయను వాస్తవమైన విషయాలను గమనించమని చెబుతాను. 'మేము బ్రహ్మాండమైన కార్యక్రమాలు ప్రారంభించాము, మీరంతా నడుములు బిగించండి' అని ప్రజలకు చెబుతున్నారు వారు యిన్ని సంవత్సరాలూ నడుములు బిగించారు. ఇంక వారు యీ భారాన్ని మోయలేరు. మంత్రిగారు యింకొకమాట కూడ అన్నారు "Our taxation effort during second plan period is quite satisfactory" అని అన్నారు. టాక్సేషన్ ఎఫర్ట్ శాటిస్ ఫాక్టరీగా వున్నదిలెండి, మరి దేశంయొక్క ఆస్థి పెంపుదల ఎలావుంది అదిమాత్రం చాలా అసంతృప్తిగా వుందనే విషయం గుర్తించాలి.

*శ్రీ వాసుదేవ కృష్ణాజీనాయక్ :— 1955 లో మనస్థానం ఎంతవుందో చెబుతారా ?

శ్రీ టి నాగిరెడ్డి — ఆ వివరాలూ వున్నాయి 1955 లో కూడ మనం పదమూడవ స్థానంలోనే వున్నాం. (ఇంటరప్షన్) అవును మనం పధ్నాలుగవ స్థానానికి పోలేమా ? తప్పక పోగలం (నవ్వులు) 'ఈస్టరన్ ఎకానమిస్ట్', 'ఎకనామిక్ వీక్లీ' మొదలైన జర్నల్స్ చూడండి. మనం వివరాలను స్టడీ చేయమనండి? అర్థంకాకపోతే ఒక ఎక్స్పర్ట్ను పిలుచుకొని, వారిద్వారా ఆలోచిస్తే బాగుంటుందని నేను మంత్రివర్గానికి జాగ్రత్తగానే విన్నవించదలచుకున్నాను.

ఇకపోతే విద్యుచ్ఛక్తి గూర్చి చెప్పవలసి వుంది ఏ దేశంయొక్క అభివృద్ధి అయినా, రాష్ట్రంయొక్క అభివృద్ధి అయినా మూడు ముఖ్యాంశాలపై ఆధారపడి వుంటుంది. ఆ మూడు అంశాలు — ఒకటి వ్యవసాయ, రెండు పరిశ్రమలు, మూడు విద్యుచ్ఛక్తి యితర నీటిపారుదల సౌకర్యాలు. మనం ఎప్పుడూ ఒకందుకు గర్వపడతాం. ఏనాడో, నూరు సంవత్సరాల క్రిందట, కాటన్ దొరగారు కొన్ని ఆనకట్టలను నిర్మించారు. అవి బ్రహ్మాండమైన ఆనకట్టలు. వారి తరవాత, గత పది సంవత్సరాలలో మన నీటిపారుదల సౌకర్యాలను ఎంతవరకు పెంచుకున్నాం ? రానున్న అయిదు సంవత్సరాల కాలం ఎంతవరకు పెంచుకోబోతున్నాం ? మూడవ ప్రణాళిక చదివితే తెలుస్తుంది. ఇందులో కూడ యితర రాష్ట్రాలతో పోల్చితే మన రాష్ట్రపు పరిస్థితి మెరుగ్గాలేదు. 'అభివృద్ధి' అంటే ఏమిటి ? దేశంలో యితర రాష్ట్రాలతో పోల్చిచూసినప్పుడే అది నిర్ణయించడానికి వీలుంటుంది మనం మన పిల్లవాడిని స్కూలుకు పంపినప్పుడు తక్కిన పిల్లలకంటె మనవాడికి ఎక్కువమార్కులు వచ్చాయా, లేదా అని ఆలోచిస్తాం. అలాగే పరుగు పందెంలో మనవాడు తక్కినవాళ్లకంటె ముందు వున్నాడా, వెనక వున్నాడా. ఎక్కడ వున్నాడు ? అని తక్కిన పరుగెత్తే వాళ్లతో పోల్చిచూస్తాం, అంతేగాని వెనక అయితే అయింది మనవాడు కూడా పరుగెత్తుతున్నాడులే అని వూరుకోము అందువలన మనం ఎంతవరకు అభివృద్ధి చెందాము అని యోచించినప్పుడు యితర రాష్ట్రాలతో పోల్చి చూడవలసి వుంటుందని మనవిజేస్తున్నాను

ఈ నాడు దేశంలో జరుగుతున్న economic race లో మనస్థానం ఏమిటి? What is our place; where do we stand? అనేది నా ప్రశ్న. రెండవ ప్రణాళికాంతానికి పెద్ద పెద్ద నీటి పారుదల పథకాలవల్ల కలిగే లాభాలు, మూడవ ప్రణాళికలో జరిగే కార్యక్రమాలు అని వివిధరాష్ట్రాల లెక్కలు యిచ్చారు. అందులో మన రాష్ట్ర స్థానం ఎంతోనని నేను జాగ్రత్తగా లెక్క కట్టాను. మనం 7వ స్థానంలో వున్నాము. 3వ పంచవర్ష ప్రణాళికాంతానికి తుంగభద్ర ఎగువ కాలవ పూర్తి అవుతుంది. నాగార్జున సాగర్ నుంచి నీరు వగులుతాము అంటు న్నారు. పడిపోయిన కడెం ప్రాజెక్టు కూడ మళ్ళీ నిలబడుతుంది - యివన్నీ వచ్చే సరికి మనం ఎక్కడ వుంటామనేది లెక్కల ప్రకారం చూస్తే దేశం మొత్తంలో మన రాష్ట్ర శాతం 7 1. మన రాష్ట్ర స్థానం 7 నుంచి 8వ స్థానానికి పెరిగింది. మనదంతా ఎప్పుడూ పెరుగుదలేగా !నీటిపారుదల విషయం యిట్లా వుంద. తృప్తిపడదామా ? పరిశ్రమల విషయంలో మనం మొదటి నుంచీ వెనుకబడే వున్నాము, మమ్ములను ఏమిచేయమంటారు అంటారా ? నీటిపారుదల సౌకర్యాలలోనా, పరిశ్రమలలోనా, వ్యవసాయోత్పత్తులలోనా-ఎందులో మన రాష్ట్రం అభివృద్ధిలోవుంది? దేశంలో మన పెరుగుదల శాతం మిగతా రాష్ట్రాల కంటె మెరుగ్గా వుందా? లేదు ఇవి మా లెక్కలుకావు ప్రభుత్వం ప్రకటించిన లెక్కలు. అయినప్పటికీ మన మంత్రి గారికి ఎంతో satisfaction. The pride of place being naturally assigned to agricultural and irrigation schemes. Having assigned the pride of place where do we expect to stand at the end of the Second Plan? Therefore, it is not the financial targets that are more important. What we achieved in physical targets has to be considered and that is the only economic factor which has to be taken into account. Having failed in all these things, I am sure that a certificate cannot be given to this Ministry. It has failed. ఈ ప్రభుత్వం వారు మేము యిప్పుడేకదా వచ్చాము అంటారేమో కాని నా అభిప్రాయములో యిది బలే గవర్నమెంటు 1952 లో నేను అసెంబ్లీలో ప్రవేశించినప్పుడు, 1955లో ఓడిపోయినప్పుడు 1962లో యిప్పుడు యిక్కడకు వచ్చినప్పుడు......అంతా ఒకటే, కాంగ్రెసు గవర్నమెంటు. కాని ఈ ప్రభుత్వానికి imagination లేదనేది నా charge. ఎందుకంటె యీనాడు-విద్యుచ్ఛక్తి విషయములో యింతతీవ్ర ప్రమాదదశలో పడ్డామంటే, ఆంధ్రలో వ్యవసాయానికిగాని, ప్రజలకుగాని విద్యుచ్ఛక్తి లేకుండా పోయిందంటేగాని, రానున్న 5 సంవత్సరాల కాలంలో విద్యుచ్ఛక్తిని ఎక్కువచేసుకోలేమనేది వాస్తవం అంటేగాని కారణంప్రధానంగా ప్రభుత్వంయొక్క unimaginative economic policyయే. మన ప్రభుత్వానికి రెండు సంవత్సరాలలో ప్రమాదం వస్తోంది, పెంచే చర్యతీసుకుందాము, స్కీము ఎస్టిమేట్లు వేద్దాము, financial sanction కు పరుగెత్తుదాము అనే దూరపాలోచన లేకపోబట్టే యీ కొరత వచ్చింది 1962 మార్చి నెలాఖరువరకు ప్రభుత్వం నిద్రపోయింది హాయిగా. ఇప్పుడు financial sanction రాలేదు, foreign exchange లేదు, మమ్ములను ఏమిచేయమంటారు బ్రహ్మాండమైన crisis వచ్చింది అంటారు నేను యిదంతా నిజమే అనుకున్నాను. మొన్నటివరకు

యిందులో సగమే నిజమని తెలియదు. మొన్న నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు పాత వారంతా వున్నారుకదాయని ఒకసారి పార్లమెంటుకు వెళ్ళాను. ఆ రోజున విమలాదేవిగారు ఒక ప్రశ్న వేశారు. మా రాష్ట్రప్రభుత్వంవారు కొత్తగూడెం థర్మల్ స్టేషనుకు అవసరమైన సమాచారం అంతా అందించినప్పటికి మీరు ఎందుకు శాంక్షను చేయలేదు అనేది ఆ ప్రశ్న. దానికి అక్కడి మంత్రిగారు 'లేదు, యింతవరకు మాకు అలాంటి సమాచారంగాని, complete estimates గాని, designs గాని రాలేదు' అని చెప్పారు. ఆ తరువాత నే నాకు అర్థమైంది. అయితే, కేంద్రప్రభుత్వంలో పొరపాటు లేదనికాదు కేంద్రం యీనాడు ఆంధ్ర దేశానికి అన్ని రంగాలలోను అన్యాయం చేస్తున్నదా, లేదా అనే ప్రశ్న కాదు. మనం ఎప్పటికప్పుడు plans తోను, estimates తోను తయారై designs అన్నీ చేతిలో పెట్టుకుని సమయం వచ్చినప్పుడు దానినిగూర్చి, foreign exchange సంపాదించుకోడానికి బదులు ఎప్పటికప్పుడు పరుగెత్తుతున్నాము 3 సంవత్స రాలైనా యీ ప్రభుత్వం designs తయారు చేయలేకపోయింది. ఎందుకు నిద్రపోయింది? Foreign exchange సిద్ధంగావుండే నాటికి మనస్కీము తయారై కేంద్రప్రభుత్వంలో వుండి technical sanction పొందివుంటే, ఆ తరువాత financial sanction, ఆ తరువాత foreign exchange sanction పొందడం సులభంకాని, యిప్పుడు హైదరాబాదునుంచి ఢిల్లీకి పరుగెత్తితే ఏమి ఉపయోగం వుంటుందని అడుగుతున్నాను ఈనాడు మనస్థితి ఏమిటి, 3 వ పంచవర్ష ప్రణాళిక తరువాత ఏమి కాబోతున్నది ? అప్పుడప్పుడు ముఖ్యమంత్రిగారు యిచ్చే statements చూస్తుంటే నాకు కోపంకూడ వస్తూంటుంది. ఆయన ఒక స్టేట్ మెంటులో 3 సంవత్సరాలు తరువాత ఆంధ్రదేశానికి కొల్లలుగా విద్యుచ్ఛక్తి సప్లయి చేస్తానన్నారు ఎక్కడనుంచి అనేది నా ప్రశ్న విద్యుచ్ఛక్తి ఏదో మీట నొక్కితే వచ్చేది కాదు సామాన్యంగా ఉత్పత్తిచేయడం సాధ్యం కాదు. మనకు alternative schemes, alternative plans లేవు. నేను మొన్న ఒకవార్త చూచాను మద్రాసు రాష్ట్రంలో నైవెలీ థర్మల్ ప్లాంటు పూర్తి అయ్యేటప్ప టికి, యిప్పటినుంచి కొత్త స్కీములు, designs తయారు చేసి సిద్ధంగా వుంచి అది పూర్తయ్యేలోపలనే కేంద్రప్రభుత్వానికి పంపించి, Consumers consume చేసేలోపలనే కొత్త థర్మల్ స్టేషను పెట్టాలని మద్రాసు ప్రభుత్వం యీనాటినుంచీ ఆలోచన చేస్తున్నదట మరి మనం ఎక్కడ వున్నాము ? మన పొజిషన్ ఎట్లావున్నది ? Where do we stand in the production of electric energy in the country ? రెండవ పంచవర్ష ప్రణాళిక ఆరంభంలో అంటే మొదటి పంచవర్ష ప్రణాళికాంతరంలో దేశంలో వివిధరాష్ట్రాలలో ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తినిబట్టి చూస్తే మనది 7వ స్థానం ఉత్పత్తి చేసినటువంటిది మొత్తం భారతదేశములో 5 2 % రెండవ పంచవర్ష ప్రణాళికాంతంలో మనం ఎక్కడ వున్నాము! మనది 9 వ స్థానం. అదీ అభివృద్ధి. 7 నుంచి 9వ స్థానానికి పోయాము. ఈవిధంగా ఎందుకు జరిగింది? 3వ పంచవర్ష ప్రణాళికాంతానికి మనం ఆశించిన, మనం estimates లో

చేసినటువంటి power అంతా ఉత్పత్తి చేయగలుగుతామని యీనాడు మంత్రిగారు ఖచ్చితంగా చెప్పగలరా ? చెప్పలేరు. వెనుకబడ్డవాళ్లం వెనుకే వుంటాం. గురజాడ అప్పారావుగారు 'వెనుకబడితే వెనుకే' అని చెప్పారు. మనకు ఆలోచన లేకపోబట్టి, తగిన కృషి చేయకపోబట్టి యీనాడు విద్యుచ్ఛక్తి విషయంలో ఆంధ్రదేశం స్థానం వెనుకబడివున్నది 3వ ప్రణాళికాంతానికి మనకు ఊహకు అందని స్థానం ఏ 5వ స్థానమో వస్తుందేమోననిపిస్తోంది. నేను యిట్లా చెప్పడానికి ఒక కారణంవుంది. మూడవ పంచవర్ష ప్రణాళికాంతానికి మనం ఉత్పత్తి చేయబోతున్న విద్యుచ్ఛక్తి నిబట్టి అంచనా కట్టినప్పటికీ మన స్థానం 10 కాని, 9 కాదు కేంద్ర ప్రభుత్వం మూడవ ప్రణాళికలో ఈ లెక్కలు కట్టేటపుడు రాష్ట్రం రాష్ట్రానికి ఎంత విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతోందో చెప్పి, astrisk మార్కు పెట్టి డి. వి సి ని బెంగాలులోను నైవెలీ ద్వారా తయారయే థర్మల్ పవర్ను మద్రాసులోను కలుపలేదు కలుపలేకుండానే లెక్కలు చెప్పారు అగ్రికల్చర్ ప్రొడక్షన్లోగాని, పారిశ్రామిక ఉత్పత్తిలో గాని, నీటిపారుదల సౌకర్యాల విషయంలోగాని, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయంలోకాని మిగతా రాష్ట్రాలతో పోల్చిచూస్తే మన స్థానం మూడుకాదు, నాలుగుకాదు, ఆయిదు కాదు, పదికి క్రిందనేకాని పైనకాదు ఈ వాస్తవాన్ని నేను చెప్పినపుడు గతసారి బహుశా మంత్రిగారు our rate of progress అంటే అర్థంకాక, నాగిరెడ్డి ఆంధ్రదేశంలోని మన పరిస్థితిని చాలా తక్కువ అంచనా వేస్తున్నాడని చెప్పడానికి కారణమైనది Time లేక ఆనాడు సంపూర్తిగా వివరించడానికి వీలుకాకపోయింది. ఈనాడు ఒకటి రెండు దృష్టాంతాలతో వదలిపెట్టాను. ప్రమాదకరమైన ఆర్థిక పరిస్థితులలో మనం వున్నాం, ఆలోచించాలని మంత్రివర్గానికి విజ్ఞప్తి చేస్తే మంత్రివర్గం అది పట్టించుకోలేదు. మనం చాలా ఉత్పత్తి దశలో వున్నాం, బాగానే ఉంది, quite satisfactory గా అభివృద్ధి అవుతున్నాం అనే ధోరణి కన్పిస్తున్నది. విద్యుచ్ఛక్తికి సంబంధించి ఇంతవరకు ఒకటి చెప్పారు రెండు 11 మెగో వాట్స్ గాస్ టర్బో జనరేటర్స్ తెప్పించడానికి foreign exchange release చేయడానికి భారత ప్రభుత్వం accept చేసినదని చెప్పారు. ఇట్లా accept చేసినట్లు నెలక్రితమేవినవస్తోంది. నెలక్రితమే accept చేసారో మొన్న మొన్న నే accept చేసారో మాకు తెలియదు. ఆ జనరేటర్లను తెప్పించుకోడానికి ఏమికృషి చేస్తున్నారు, ఎప్పుడువస్తాయి, ఎక్కడ స్థాపిస్తారు అనేవిషయాలపై మనకు ఒక అంచనాలేదు. దానిని గురించి ప్రస్తావించనే ప్రస్తావించరు. industrial development కు, నిజానికి ఏ development కైనా కూడా, కొంచం దూరాలోచన ఉండాలి, దానికి ఎంత కేటాయించాలనేది ఆలోచించుకోవాలి, మన మంత్రి మండలికి industrial sense కాని industrial nerve కాని లేదని నా అభిప్రాయం ఆంధ్రప్రదేశంలో చాలా మందికి ఉండదు. మనమందరమూ పల్లెటూళ్లనుంచి వచ్చినవారము అయినా inject చేసి ఎక్కించుకోవాలి. లేకపోతే మనకు, దేశానికి ప్రమాదం Mining and Geological survey కి మన ఆంధ్రప్రభుత్వం ఎంత కేటాయించిందో మంత్రిగారు చెబుతారా ?

ఏమండి—బ్రహ్మాండంగా కేటాయించారు! మూడు లక్షల రూపాయిలు! మూడు లక్షల రూపాయిలను కేటాయించి ఆంధ్రదేశంలో మనకుండే సహజ సంపదను కనుక్కోవడానికి సాధ్యం అవుతుందా అని అడుగుతున్నాను. ఏవో మనమూ పుస్తకాలలో వ్రాసుకుంటూ వుంటాము. విజయనగరం బజారులలో మణులు, మాణిక్యాలు ప్రోగులు పోసి అమ్మేవారట! మా వజ్రకరూరులో వజ్రాలున్నాయని ఇప్పటికీ చెప్పుకుంటూంటాను. చెప్పుకోడమే కాని మన ప్రభుత్వం ఏమైనా సర్వేచేయించి ఎక్కడ బంగారం దొరుకుతుంది, ఎక్కడ వజ్రాలు దొరుకుతాయో సాధించడానికి పూనుకున్నారా? మంత్రిగారికి ఒక విజ్ఞప్తి. నెవెల్లి లిగ్నైట్ ప్రాజెక్టు చరిత్ర ఒకసారి చదివాలి. అదృష్టవశాత్తు నేను పార్లమెంటు ఎస్టిమేట్సు కమిటీ సభ్యుడుగా వుంటూ ఆ చరిత్రను చదవడం తటస్థించింది మద్రాసు ప్రభుత్వం ఆ ప్రాజెక్టు నిర్మాణానికిగాను ఎంత తీవ్రమైన కృషి చేసినది ఎంత పట్టుదలతో కృషి చేసినది తెలుస్తుంది అది ఆనందదాయకమైన చరిత్ర, ఎంతఖర్చు చేసారు, అవసరమయితే ఎంతమంది విదేశీయులను పిలిపించారు తమ ఖర్చుతోనే—పట్టుదలను వీడకుండా, నష్టంలేదని నిరూపించడానికి ఎంత టెక్నికల్ మాటర్ ప్రోగు చేసారు! మనం వింటూంటాము గోదావరి లోయ మనకు చాలా ప్రధానమైనదని, గనులు కలిగినది అని, ఆ లోయలో బొగ్గు, నూనె, gas ఉందని వింటున్నాము. వినడమే కాని Geological survey ఎందుకుచేరు? వాటిని కనుక్కుంటే ఆంధ్రదేశంలో వద్దన్నా పరిశ్రమలు రావా? అపుడు ఎవరూ అడ్డు పడలేరు; ఎవరి చేతకాదు అందుకు అవసరమైన circumstances create చేయాలి కాని—అవసరమైన శక్తిని—let it be in the form of coal or gas or oil, does not matter—ఆ అవసరమైన శక్తిని create చేయడానికి చేస్తున్న కృషి ఏమిటి? మూడు లక్షలు కేటాయిస్తే—ఆ మూడు లక్షలు కూడా ఎప్పుడూ ఖర్చు కావుకదా! ఖర్చులు ఎక్కువ వేసి, ఆదాయం తక్కువ చూపి, minus balance ఉంది కాబట్టి జనంమీద పన్నులు వేసి, వేసిన ఖర్చులు వెచ్చించకపోవడం మనకు అలవాటు! ఆ అలవాటు చొప్పున mining and geological survey కి ఎక్కువ ఖర్చు వేసారేమో అని నా భయం! మన ప్రభుత్వం పరిశ్రమలకు కాని mining and geological survey కి కాని పెట్టే ఖర్చు చూసి ఎవరైనా సిగ్గుపడవలసిన అవసరం ఉంది. అయిదు సంవత్సరాల తరువాత ఈనాటికి మనం నిర్మించదలచుకున్న ఏ ఫ్యాక్టరీకి ప్లాన్‌లేదు, design లేదు, estimate తయారు చేయలేదు. పేపరులో ప్రకటన చేసాము తప్ప అంతకుమించి ఏమీ జరుగలేదు. The same happened with the fertilizer factory. The same happened with news print factory The same is going to happen, I am afraid, with the pig iron plant మూడవ ప్రణాళిక ముసాయిదాలో ఆంధ్రదేశానికి పబ్లిక్ సెక్టర్‌లో చేర్చబడిన fertilizer factory. ఈ కారణంవల్లనే ప్లాన్ finalized form లో వచ్చేసరికి కొత్తగూడెం కొట్టిపారవేసి గోరఖ్‌పూర్ ను చేర్చి finalize చేశారన్నమాట. ఆశ్చర్యం! అవమానం! దానికి బాధ్యులు ఎవరు? ఈ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాకపోతే బాధ్యులెవరు? మన నిర్లక్ష్యం, మన అనాలోచిత కార్యక్రమం అట్లా ఉంది. ఆనాడు మనలో మనకు ఉన్నతగవులు తీర్చేవాడే లేకపోతే దానిని తీర్చే

వాడు ఎవడు? దానివల్ల ఆంధ్రదేశానికి మూడవ ప్రణాళికలో చాలా నష్టం జరిగింది. ఆ నష్టాన్ని పూడ్చడానికి మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటు మాత్రం చాలదు ఆ నష్టాన్ని మరింత నష్టంగా చేయడానికి మంత్రిగారి బడ్జెటు సిద్ధం అవుతోందని అంశకుమించి కాదని నా అభిప్రాయం ఈ ఖర్చులలో అతి ప్రధానమైనవి పేర్కొనాలి. మంత్రిగారు budget at a glance అని ఈ పుస్తకం ఇచ్చినందుకైనా thanks చెప్పాలి. ఆ టన్నుల కాగితాలు తిరగవేసి చావకుండా ఇదైనా ఇచ్చారు! 1962-63 లో ప్రధానంగా పేర్కొన్న ఖర్చు ఏది? 1961-62 లో nation building services క్రింద 52 కోట్లు ఖర్చు 1962-63 లో 56 కోట్లు. నాలుగు కోట్లు పెంచాము Administrative services క్రింద 27 కోట్ల నుంచి 33 కోట్లకు పెంచాము కాని Debt services క్రింద ఏడు కోట్ల నుంచి 15 కోట్లకు పెంచాము ఇది కూడా ఒక అభివృద్ధి! ఒలకపోసుకున్న పాలను ఎత్తుకోవడం ప్రధాన బాధ్యతగా కనిపిస్తున్నది ఎందుకు చేస్తున్నామంటే తీర్చుకోడం చేతకాలేదు ఈ అప్పుల పాలసీ రైటా, దేశం అభివృద్ధి చెందుతున్నదా? అప్పు తెచ్చినది capital expenditure కే వెడుతున్నదా? అసలు capital expenditure అంటే ఏమిటి? రోడ్డు వేస్తే capital expenditure అవుతుందా— నేను అడుగుతున్నాను Poultry farm పెడితే, seed distribution, fertilizer distribution చేస్తే, capital expenditure అవుతుందా? Economic terms లో interest ఏది repay చేయగలుగుతుందో, ఏది మన ఆస్తిని పెంచడానికి అవసరమైన concrete thing—it must be a project, it must be a power plant, it must be an industry, it must be a company with trade–But not pigs and cocks—certainly not–so far as the Government is concerned కేంద్రప్రభుత్వం యొక్క Shylockian Policy ని మనం అంగీకరించిన కారణం చేత కేంద్రం యిస్తున్న ఏ అప్పయినాసరే అది అవసరమైనా అనవసరమైన ప్రతిదానికి చాల పట్టుదలతో అనవసరంగా హెచ్చు వడ్డీ వసూలు చేస్తున్నారు కాబట్టి రానురాను ఆంధ్ర రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి అప్పులపాలై సొంతనిర్ణయం చేసుకోడానికి వీలు లేని దుర్గతిలో పడిపోతుంది ఇప్పటికే పడిందోయేమో నాకు తెలియదు నేను అక్కడ కూర్చుంటే తెలిసివచ్చేది. దేనికిగాను అప్పులుచేస్తున్నారు? ఒక లిస్టు యిచ్చారు, దీనిని చదువుతూఉంటే భయం వేస్తుంది, ఒక్క నాగార్జునసాగర్ కు చేసిన 8 కోట్ల రూపాయలు తప్ప మనం చేసిన అప్పులు అంత బాగాఉన్నాయి! Police Housing Scheme కి 40 లక్షల రూపాయలు అప్పు, వడ్డీ 4%! Low Income Housing Scheme కి 64 లక్షల రూపాయలు, వడ్డీ ఎంత? 4%! అట్లానే Agricultural production లో purchase and distribution of fertilizers కి 393 లక్షలు రూపాయలు అప్పు. వడ్డీ 4%! ప్రభుత్వానికి ప్రభుత్వానికి మధ్య జరిగిన వ్యవహారాల సందర్భంలో అందులోనూ భారతదేశంలోనే ఉన్న ప్రభుత్వాలు అన్నీ కలిసి కట్టుగా ప్లాను అమలు జరుపవలసినవై ఉండగా ఫెర్టిలైజర్సు పంపిస్తే $4\frac{1}{2}$% వడ్డీ వసూలు చేయడం కాబూలీవాలాకన్న అన్యాయంగా ఉన్నది. నాకు బాగా జ్ఞాపకం 1957-58 సంవత్సరం లోనో, 1958-59 సంవత్సరం లోనో జాగ్రత్తగా

నాకు dates జ్ఞాపకం లేవుగాని కేంద్రప్రభుత్వానికి ఆడిటర్ జనరల్ యిచ్చిన రిపోర్టులో ఒక వాక్యాన్ని నిక్కచ్చిగా చెప్పాడు. "పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు తాతాలకు, ఇండియన్ స్టేట్ ఇండస్ట్రీస్‌కి అప్పులు యిస్తే వడ్డీ లేకుండా యివ్వడం యేమిటి, స్టేటుగవర్నమెంటుకి వడ్డీ కిట్టుబాటు కాని అప్పులయినాసరే వడ్డీ కట్టడం ఏమిటి, యింతకన్న దుర్మార్గం కలదా ?" అని ఆడిటర్ జనరల్ ప్రశ్నిస్తే మూడు కోట్ల మందికి ప్రతినిధులైన మన రాష్ట్ర ప్రభుత్వం ఈ దుర్మార్గాన్ని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వమును ప్రశ్నించరాదా అని నా ప్రశ్న ఈ రూపంలో వరుసపెట్టి కేంద్ర ప్రభుత్వంనుంచి తెచ్చిన అప్పులమీద అప్పులు యీనాటికి ఎన్ని అయినాయి ? దాదాపు, 100 కోట్ల రూపాయలైనది రు 86 కోట్ల వేశారు 31-3-61 తేదీకి కేంద్ర ప్రభుత్వానికి మనం యివ్వవలసిన అప్పు. ప్లాను పెరిగిన కొద్ది మనం 19 కోట్లో, 30 కోట్లో, 40 కోట్లో రూపాయలు అప్పు తెచ్చుకుంటునే ఉంటాముకదా తక్కువ అంచనావేసి 14 కోట్లు ఈ సంవత్సరం తెచ్చుకుంటే వంద కోట్ల రూపాయలు అవుతుంది. కాబట్టి ప్రభుత్వం మన అప్పుల పాలసీగురించి జాగ్రత్తగా ఆలోచించాలి. నేను ఈ నాడు ప్రభుత్వం అవలంబిస్తున్న అప్పుల పద్ధతికి పూర్తిగా వ్యతిరేకం కారణం యిది అప్పులను తెచ్చి Consolidated Fund లో కలుపవద్దు, అది తప్పు, అప్పులు తీసుకొన్నప్పుడు ప్రజల వద్దనుంచిగాని ఎవరివద్దనుంచి అయినాసరే వీలైతే ఎప్పటికప్పుడు అసెంబ్లీకి తెలపడం న్యాయం వంద కోట్ల రూపాయలు అప్పుతెస్తాం, దానిని గంగలో పారపోస్తాం అంటే ఎట్లా? దేనికి గాను అని concretize చేసి చెప్పాలి. నేను ప్రజలదగ్గరకు పోతున్నాను పది కోట్ల రూపాయలు అప్పు అడుగబోతున్నాను, దానిని power plant కి ఇరిగేషను ప్రాజెక్టులకు ఖర్చుపెడతాను అని చెప్పి తీసుకోండి లేకపోతే అప్పుల భారంపెరిగి ప్రజలవద్ద తీసుకునే అప్పులు కేంద్ర ప్రభుత్వంనుంచి తీసుకునే అప్పులు పెరిగిపోతుంటే వాటిని తీర్చడానికి ఎవరు బాధ్యులు ? జనం, జనం ఎట్లా తీర్చుతారు ? ఎక్కువ పన్నులు చెల్లించి అది తప్ప వేరేమార్గం ఉండదు. అప్పులు అటువంటివి మనం ఒకసారి మదరాసు బడ్జెటు 1957-58 త్రిప్పి చూద్దాం. థెర్మల్ ప్లాంటుకని బహుశా బ్రిటిషు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యుచ్ఛక్తి కేంద్రాల నిర్మాణానికి ప్రత్యేకంగా అప్పులు చేసి నిర్మించి వాటిలోనుంచి వస్తున్న ఆదాయము ద్వారా అప్పులను వడ్డీలను చెల్లించుకున్నారు అది సరియైన పాలసీ అప్పులు చేయడం అనేది బాధ్యతతో కూడిన పని అ అప్పులను తీర్చడానికి అవసరమైన capital assets ను మనం జాగ్రత్తగా సృష్టించుకోవడం అవసరం లేకపోతే ప్రభుత్వం దివాలా తీస్తుంది ప్రభుత్వం దివాలాతీస్తే జనం దివాలాతీస్తారు, కాబట్టి సాధ్యమైనంతవరకు ప్రభుత్వం చేస్తున్న అప్పులు దేని., దేనికిగాను ఖర్చు పెడతారనేది లెజిస్లేచరుకు రిపోర్టు యివ్వండని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను ఆ విధముగా చేసినప్పుడు ప్రజలదగ్గర వసూలు చేసే అప్పు న్యాయమైనదా, కాదా అని లెజిస్లేచరు తీర్పు యిస్తుంది. అది సక్రమమైన పద్ధతి. ఆ పద్ధతిలో అప్పులను సంపాదించడానికి ప్రజల యొక్క

సహకారాన్ని ఎక్కువగా పొందగలరు. మరొక విధముగా ప్రజల సహకారాన్ని పెంపొందించుకోలేరు అప్పులను తీర్చడానికి assets ను సృష్టించుకోవాలంటే దేనికపడితే దానికి అప్పులు చేయకూడదు. పల్లెటూరిలో ఒక అలవాటున్నది శనగకాయలు అమ్మగావచిన డబ్బును, బియ్యం అమ్మగా వచ్చిన డబ్బును, మిరప కాయలమ్మగా వచ్చిన డబ్బును అన్నీ కలిపి ఆడువారు గూటిలో వేస్తారు దేనిలోంచి ఎంత వచ్చిందో ఎవరికీ తెలియదు. ప్రభుత్వం కూడా అంతా గూట్లో వేసేపద్ధతి మానుకొని ఏ డబ్బును దేనికి ఎంత ఖర్చు పెడుతున్నారనేది వివరాలు యివ్వవలసిన అవసరముందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను అది చేయకపోతేయీనాడు ఆంధ్ర ప్రదేశం ఎంత ప్రమాదకరమైన పరిస్థితిలో ఉందో దానికి మించిన ప్రమాదాన్ని మనం ఎదురుకోబోతున్నాం కట్టగడపటగా నేను ఒక విషయం చెప్పాలి ఒక సీరియస్ ప్రాబ్లం మీద ప్రభుత్వానికి ఒక స్కీము లేదా అని నా ప్రశ్న మొన్న మన బల్లమీద ఒక స్టేటుమెంటు పెట్టారు. Pilot scheme for the amelioration of drought affected areas ఏర్పాటు అన్నారు. 15 సంవత్సరాలైనది యింకా పైలెట్ స్కీములోనే ఉన్నాం ఒక ప్లాను లేదా? ఆ కారణంచేతనే గత సంవత్సరం యిప్పుడు వచ్చినంత కరువు వచ్చినప్పుడు ప్రభుత్వాన్ని request చేశాము ఒక కమిటీ వేయాలి వారు కరువుల చరిత్ర చదవాలి నీరులేక ఎంత బాధకరంగా ఉన్నదో చదివిన తరువాత దానికి అవసరమైన మార్గాలు సూచించాలి. ప్రభుత్వానికి ఆలోచన లేనప్పుడు పదిమంది సహాయం తీసుకోవాలి.

(*Mr Speaker in the chair*)

పది సంవత్సరాల పరిపాలన తరువాత, వంద సంవత్సరాల కరువు పరిస్థితి తరువాత సంవత్సరానికి 16" వర్షంతో త్రాగడానికి మంచినీరు లేక బాధపడుతూ ఉంటే పైలట్ స్కీము అని మమ్ములను ఎందుకు ప్రభుత్వం అవమానపరచ దలచుకున్నారు? 15 సంవత్సరాలుగా దీనికి ఒక ప్లాను వేయలేక పోయినారా? పదిహేను సంవత్సరాలుగా ఆ ప్రాంతానికి అవసరమైన సహాయం ఎందుకు అందజేయలేకపొయారు? పోనీ ఉన్న సహాయమైనా యిచ్చారా? ప్రపంచ చరిత్రలో తుంగభద్ర ప్రాజెక్టు వంటి చిన్నప్రాజెక్టు— నాగార్జునసాగర్ భక్రానంగల్ ప్రాజెక్టులవంటి పెద్దదికాదు—1945 సంవత్సరంలో ప్రారంభమైనది ఇప్పుడు 1962 లో ఉన్నాం. ఈనాటికి కూడా ఆ ప్రాజెక్టు పూర్తికాలేదు హైలెవెలు కెనాల్ మొదటిదశ పూర్తవుతుంది. 1965 వ సంవత్సరానికి! రెండవదశ ఎప్పటికి పూర్తవుతుందో దేముడికి కూడా తెలియదు. ఇన్ని సంవత్సరాలు కాలం ఇంతచిన్న ప్రాజెక్టు నిర్మాణానికి తీసుకోవడం ఇరిగేషన్ హిస్టరీలో ఎక్కడైనా జరిగిందేమో కనుక్కొమంటున్నాను. ఆనాడే పార్లమెంటులో చెప్పారు. బయట నాకు కనుపించినవారితో చెప్పాను First stage అంటున్నారు. ఇది ప్రమాదము Second stage వస్తుందో రాదో తెలియదు. అది వచ్చేటట్లయితే ఎందుకు అంగీకరించరు,

మూడవ ప్రణాళికలో ఎందుకు చేర్చరు తిరిగి తగాదాలు పెట్టబోతున్నారు. మైసూరు ఆంధ్రరాష్ట్రాలకు మధ్యతగాదాలు పెంచడానికి ఈ first stage కారణ మవుతుందని చెప్పాను. ఇది అందరు అంగీకరించిన ప్రాజెక్టు కరువు ప్రాంతాలకు నీరువచ్చే ప్రాజెక్టు యిది. దురదృష్టవశాత్తు యీనాడు యీ తుంగభద్ర ఎగువకాలువ కూడ గుల్హాతీ కమీషన్‌కే పోయింది గుల్హాతీ అనే వారు చాల పెద్దవారుగా వున్నారు ఏదికనపడినా అన్నీ వారిక్రిందకే వస్తాయని అంటున్నారు చెరువులు, కుంటలు మాత్రము తీసుకోలేదు ఆంధ్ర మైసూరు రాష్ట్రాలవారు తుంగభద్ర నీటిని పంచుకోనడము జరిగింది. సమయము వచ్చినపుడు తుంగభద్ర ఎగువకాల్వను త్వరగా నిర్మించకపోయిన కారణముగా ఈ పరిస్థితి ఏర్పడినది జనానికి కళ్లనీళ్లు తుడవడానికి పులివెందల కాల్వకుపోయి ఒక టెంకాయ కొట్టివచ్చారు అందరు తృప్తిపడ్డారు. పులివెందల కాల్వకు నీరు వస్తుందేమో అని సంతోషించాము పులివెందలకు నీరు ఎక్కడనుంచి వస్తుంది అని నా ప్రశ్న. నీళ్లు లేవు. ఉన్నాయని చెపితే ప్రభుత్వము ఇంతకు ముందు ఇచ్చిన రికార్డు అంతా తప్పు. అధికారము వారిచేతులలో వుంది కదా అని, బడ్జెటు పేపర్సులో వారి ఇష్టము వచ్చినట్లు వ్రాయవచ్చునుకదా అనే ఉద్దేశముతో revised estimates లో పులివెందల కాల్వకు రు. 1,000/-లు కేటాయించారు. 3 నెలలు తిరగకముందే ఈనాడు ఒక దమ్మిడీ కూడా కేటాయించకుండా ప్రజానీకము మీద చేస్తున్నదాడి ఏమి తెలియచేస్తున్నది అని అడుతుగున్నాను. ఇవన్నీ చేసిన తరువాత "మాకు పన్నులు కావాలి" అని అడగటానికి moral responsibility ఏమి వున్నది అని అడుగుతున్నారు. Moral గా గాని, Political గా గాని, ఆర్థికముగా గాని యీనాడు ప్రభుత్వానికి పన్నులు ఎక్కువకావాలని అడగటానికి హక్కులేదు. గత 10 సంవత్సరాల కాలములో మొత్తము భారతదేశముతో ఆంధ్రరాష్ట్రానికి ఇచ్చిన స్థానము (13, 7, 8, 9, 10) గురించి చదివి వరసగా వినిపించాను. విద్యావిషయములో కూడ చదివి వినిపించమంటే వినిపిస్తాను. మన రాష్ట్రములో అభివృద్ధి అయిన పట్టణాలు, ఇతర రాష్ట్రాలతో అభివృద్ధి అయిన పట్టణాలసంగతి వినిపించమంటే వినిపిస్తాను. పట్టణాలు అభివృద్ధికాలేదు. కాబట్టి గ్రామసీమలలో వ్యవసాయ దారుల వత్తిడి ప్రబలమై ఎంత బాధపడుతున్నారో మంత్రిగారికి అర్థమవుతుందేమో! ఇది అంతా ఈ 10 సంవత్సరాల పరిపాలనా ఫలితము దేనిలో అభివృద్ధి చూపించినట్లు తిరుపతి మంగలి ఒకరికి పూర్తయిన తరువాత ఇంకొకరికి క్షవరం చేయడట ఒకరిని పూర్తిచేసి ఇంకొకరికి పోడు అందరికి 4 కత్తిరింపులు పెడతాడు వరసపెట్టి కూర్చోపెడతాడు తరువాత ఒక ప్రక్కనుంచి మొదలు పెట్టి చేస్తాడు. అందరికి అయ్యేవరకు లేచిపోయేదానికి వీలులేదు అలాగే మన ప్రభుత్వముకూడ అన్నింటికి టెంకాయలు కొట్టివస్తోంది కర్నూలుకు ఒక టెంకాయ ఇచ్చారు ఎన్నికల కాలములో ఎన్ని ఇర్రిగేషన్ ప్రాజక్టులకు ప్రభుత్వము foundation stones వేసినది ? ప్రారంభోత్సవములు జరిపింది ? అని ప్రశ్న పంపించాము. దురదృష్టవశాత్తు ఇంకా answer రాలేదు ఇంత

లోపల వస్తుందని ఆశించాము. ఎందుకులే ఇట్లా దూరముగా నెట్టుదామని అనుకున్నారో ఏమో తెలియదు. అలాంటప్పుడు moral authority ఏమివుంది ? ఈ పద్ధతిలో సరిగా వ్యవహారాలు నడపలేరు Famine area వుంది బకాయీలు ఎక్కడ వసూలు చేయము అని చెప్పారు నేను రాక్షసకృత్యము అంటే, రామచంద్రారెడ్డిగారికి కొంచెము నొప్పి తగిలి "మేము మానవ మాత్రులముకాదా. మాకు మాత్రము హృదయములేదా" అని అన్నారు. ప్రభుత్వము పంపించే ఆర్డర్సుకు ఏ గతి పడుతున్నదో ఆలోచించండి. మంత్రిగారు ఒక ఆర్డరును పంపితే ఆ ఆర్డరును క్రిందవున్న ఉద్యోగస్థులు ఎందుకు అమలు జరపరు? కడప జిల్లా కమలాపురం తాలూకానుంచి వచ్చిన తంతి చదివి వినిపిస్తాను "Forcible collection-Harassment continuing-Deputy Collector with police officials and police constables raided Urutur in Kamalapuram taluk on 22nd and 23rd-Seized cattle and other properties including groundnut for sowing, food grains, carts and meal plates of the following persons" అని వరుసగా పేర్లు ఇచ్చారు అత్యధిక అధికారము కలిగిన ఈ శాసన సభలో మంత్రిగారు నిలబడి "ఇలాంటి కార్యక్రమాలు అమలు జరుపము మేము రాక్షసులము కాము మేము మానవులమే. మాకు హృదయము వుంది" అని మంత్రిగారు చెప్పిన మాటలకు విలువలేదనేది ఈ తంతిద్వారా తేలిపోలేదా ?

* ఆర్థికమంత్రి (శ్రీ కె బ్రహ్మానందరెడ్డి) — అన్ని తంతులు నిజమేనా?

శ్రీ టి నాగిరెడ్డి :— ఈ తంతి నిజమే నేను రుజువు చేయగలను. రుజువుచేయలేని తంతులమాట చెప్పను. ఇంకొక దృష్టాంతము చెపుతాను నా నియోజక వర్గములోని సింగవమల ఫిర్కాలోని బండమీద పల్లెగ్రామములో ఒక రైతు ఇంటిలో 2 పల్లాల ధాన్యమువుంది ఆ ప్రాంతములో 4 సంవత్సరాలుగా కరువులేదని ఎవ్వరూ చెప్పలేరుకదా 1961 లో పడిన వర్షపాతము 15అంగుళాలో, 16 అంగుళాలో. అంతకుముందు 19 అంగుళాల వర్షము పడినది చెరువులు నిండలేదు బావులలో నీరులేదు. తినడానికి తిండిలేదు పశువులకు గడ్డిలేదు. వందల మంది రైతులు ఆ ప్రాంతాలనుండి ఇతర ప్రాంతాలకు వెళ్లారు నమ్మక పోవచ్చు కాని ఆ గ్రామానికి వెళ్లి ఆ రైతు ఇంటిలోవున్న ధాన్యమును restrain చేసి నోటీసు ఇచ్చిపోవచ్చుకదా. "బలవంతము చెయ్యము అహింసతోనే వసూలు చేస్తాము న్యాయముగానే అడుగుతాము'' అని మా ముందు మాటలు చెపుతారు ప్రజలకు మాత్రము ఆ మాటలు వినపడకుండాచేసి భయపెట్టడమెందుకు రాజకీయ ముగా చైతన్యముపొందిన గ్రామాలలో అయితే ఈ బెదిరింపులకు లొంగరు. వెనుకపడిన ప్రాంతాలలోని గ్రామాలలో రాజకీయముగా అభివృద్ధి అయిన జనము లేరు కాబట్టి భయపడి అవమానము అవుతుందేమో అనే చింతతో నూటికి 24/-, 25/-, 30/- రూపాయలు వడ్డీకి అప్పుతెచ్చి గవర్నమెంటుకు కట్టారు. ప్రభుత్వము చెపుతున్న మాటలకు ఆచరణలో పెడుతున్న చేతలకు సంబంధము ఏమిటి అని అడుగుతున్నాను. అంతకుమించి ఈ సమస్యమీద మాట్లాడదలచు కోలేదు. ప్రజల సంగతి విడిచిపెట్టండి. ప్రభుత్వానికి Legislature మీద అయినా గౌరవము, మర్యాద వున్నదా అని నాకు ఒక్కొక్కసారి సందేహం వస్తుంది.

Public Accounts Committee కు Estimates Committee కి మన ప్రభుత్వము ఇస్తున్న విలువ ఏమిటి ? ప్రశ్నలు అడిగితే సమాధానాలు రావడానికి సంవత్సరము పడుతోందని Public Accounts Committe report లో వున్నది అలాంటప్పుడు ఈ కమిటీలు ఎందుకు ? ఈ రెండు కమిటీలు ప్రభుత్వానికి రెండు కన్నులలాంటివి. ఈ రెండు సక్రమముగా పనిచేస్తే, గుడ్డివి కాకపోతే, వీటిమీద ఆధారపడి ముఖ్యమంత్రిగారు అన్నట్లు clean administration ను నడపవచ్చు కాని ప్రభుత్వము వీటికి ఇస్తున్న మర్యాద ఏమిటి. Public Accounts Committee Reports, లో వచ్చిన వాటి మీద ఎందుకుగాను విచారణ జరగదు ? పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటి అడిగిన ప్రశ్నలకు డిపార్టుమెంట్స్ నుండి జవాబులు ఎందుకు త్వరగా రావు ? కారణం ఒకటి అదృష్టవశాత్తూ నేను రెండు Houses చూశాను. పార్లమెంటులో వున్న పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీ, ఎస్టిమెట్స్ కమిటి, వీటికి వున్న గౌరవం, బాధ్యతను మన పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటి, మన ఎస్టిమేట్స్ కమిటిలో పోల్చి చూసినప్పుడు ఈ ప్రభుత్వం వీటికివి ఇవ్వటం లేదు ఆ కారణం చేతనే ఈనాడు ప్రభుత్వం clean administration నడపటం లేదు ప్రతి బడ్జెటులోనూ ఇంత ఖర్చు పెట్టబడుతుందని వ్రాస్తారు ఆ మొత్తాన్ని ఆ పద్దుల క్రింద ఖర్చు పెట్టాలని బడ్జెటులో ఏ పద్దుకు ఎంత ఖర్చు పెట్టాలని వ్రాస్తారో వ్రాసింది వ్రాసినట్లుగా ఆయా పద్దుల క్రింద ఖర్చు పెట్టరు మొత్తం డబ్బు అంతా ఖర్చుయిందా లేదా అనేదే వారికి ముఖ్యం కేవలం ఖర్చు అవటమే లేదు కావలసింది అది తప్పుకూడా ఎసెంబ్లి ఇచ్చిన అధికారాలకు మించి అధిక అధికారాలు మంత్రివర్గం తీసికొంటున్నది దాని ద్వారా administration చక్కబడదు దాని ద్వారా అభివృద్ధిని పొందలేము అని ప్రతి Estimate Committee ప్రతి Public Accounts Committee చెబుతున్నది. అయినా ప్రభుత్వం వీటిని ఖాతరు చేయదు కాబట్టి ఆంధ్ర దేశపు స్థితిగతులను అంచనా వేయ లేక పోయింది. అయినా దానిలో వున్న లోటు పాట్లను సవరించటానికి వీలుగాకూడా వారు బడ్జెటు తయారు చేయలేదు అందువల్ల రాను రాను ఆంధ్ర ప్రదేశం వెనకడుగు వేసే ప్రమాదం వున్నదని కన్పిస్తున్నది. ఆంధ్ర ప్రజల జీవనాభివృద్ధిని, ఆర్థికాభివృద్ధిని కాని పరిశీలించటం జరగలేదు. కనుక ఇది ఆంధ్ర దేశానికి తగిన బడ్జెటు లేదు. ఆ కారణం చేతనే బడ్జెటులో Capital expenditure తగ్గుతున్నది. కేవలం death services ను మాత్రం ఎక్కువగా అభివృద్ధి చేస్తున్నాము మూడవ పంచవర్ష ప్రణాళికలో ఇంతవరకూ పెట్టవలసిన ఖర్చులో తక్కువ పర్సంటేజ్ ఖర్చు పెట్టాము 100 కి 100 ఖర్చుకాదు. ఖర్చుపెట్టలేము తొందరపడి ఖర్చు పెట్టటానికి ప్రయత్నిస్తే అది సక్రమంగా ఖర్చు కాదు అయిదు సంవత్సరాలకాలంలో ఆంధ్రదేశ పరిస్థితి ఎలా వున్నదో ఆలోచించ వలసిందిగా మంత్రివర్గాన్ని కోరుతున్నాను. కాని మంత్రివర్గం అవేవి ఆలోచించ కుండా రైతుల మీద ఎంత పన్ను వేద్దామా ? Sales tax ఎట్లా పెంచుదామా, Motor Vehicles Tax ఎంత పెంచుదామా అని ఆలోచిస్తున్నది. అటువంటి వాటినన్నింటిని కట్టిపెట్టి ఆంధ్ర దేశానికి న్యాయమైన ఆర్థిక పరిపాలన, సుస్థిరమైన

ఆర్థిక విధానాన్ని కలుగచేయటానికే మంత్రివర్గం ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

శ్రీ మహమద్ ఇస్మాయిల్ (సామర్లకోట)—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు 1962-63 సంవత్సరానికి ప్రవేశ పెట్టిన రివైజ్డ్ బడ్జెటులో కొంతమేరకు లోపాలు వున్నప్పటికీ సాహసంతో ధైర్యంతో కూడిన బడ్జెటు అని చెప్పటానికి నేను సాహసిస్తున్నాను శ్రీ నాగిరెడ్డిగారు ఆంధ్ర రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి ప్రమాదకరమైన స్థితిలో వుందని చెప్పారు. ఒక వేళ అలావుందని అనుకొన్నప్ప టికీ కూడా ఎంతో సాహసంతో ధైర్యంతో రాష్ట్రంలోని ప్రజలకు కావలసిన ప్రయోజనాలతో కూడిన బడ్జెటును వారు ప్రవేశ పెట్టినందుకు వారిని అభినందిస్తు న్నాను. ఇతర రాష్ట్రాలలోని బడ్జెటు కేంద్ర ప్రభుత్వ బడ్జెటు చూస్తే మన బడ్జెటులోనే ప్రజలకు కావలసిన సౌకర్యాలను గురించి ఎన్నో విషయాలు వున్నాయి. అందువల్లనే ఇది bold and courageous Budget అని చెప్పవలసి వున్నది అయినా దానిలో కొన్ని లోపాలు లేక పోలేదు శ్రీ నాగిరెడ్డిగారు చెప్పినట్లు వ్యవసాయ రంగంలో, విద్యుచ్ఛక్తి రంగంలో ఇరిగేషన్ రంగంలో పనులు కుంటు బడుతున్నాయి. రెండవ పంచవర్ష ప్రణాళికా పూర్తి అయిన తరువాత కూడ మనం వెనుకంజవేస్తువుంటే అది శోచనీయమైన విషయం. విద్యుచ్ఛక్తిని ఎక్కువగా సరఫరా చేయించటానికి ఎక్కువ స్కీములను అమలు జరుపవలసి వుంది. మనకు కావలసిన సౌకర్యాలు చేకూర్చటానికి taxes వేస్తున్నారని అనుకొంటున్నాము. ఆ డబ్బుతో యింకా ఎక్కువ స్కీములు అమలు జరుపటానికి అవకాశం వుంటుంది. ప్రతి పక్ష ఉపనాయకులు మాట్లా డుతూ మన రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి చాల ప్రమాదంలో వుందని చెప్పారు' దీనిని గురించి ఆలోచించవలసివుంది. ఏమైనా వ్యవసాయ రంగంలో చాలా అన్యాయమైన పరిస్థితులు వున్నాయని ఒప్పుకోవాలి. రెండవ పంచవర్ష ప్రణా ళిక పూర్తి అయిన పిదప కూడా ఏమి అభివృద్ధి జరగలేదని ఆర్థిక మంత్రిగారి బడ్జెటు స్పీచ్‌లోనే వుంది. ఎందుకు పరిస్థితులు ఏర్పడినాయో ఆలోచించవలసి వుంది. ఈనాడు రైతులపై అధికమైన పన్నుల భారాన్ని వేయటానికి సిద్ధంగా వున్నప్పుడు వారికి కావలసిన సౌకర్యాలు కలుగచేయాలి. ఇంతవరకు వారికి ఎలాంటి సౌకర్యాలు కలుగచేయక పోవటం శోచనీయం. వారికి సౌకర్యము కలుగచేయకపోవటానికి కారణం రెడ్ టేపిజమే. బ్యూరోక్రసీ వల్ల కాంగ్రెస్ పార్టీకి అపార నష్టం రావటమే కాక లేనిపోని అపనిందలుకూడ రావటానికి అవకాశం వుంది. ఈనాడు ఏ డిపార్టుమెంటులో చూచినా కరప్షన్ నిండిపుంది. బిజినెస్ డీల్ జరుగుతున్నది. అటువంటి పరిస్థితులలో మనం రాష్ట్రాన్ని నడిపిస్తు న్నాము. నేను Officers మీద నిందలు వేయటం లేదు. మంచి కేరెక్టర్ వున్నవారు ఉన్నారు. అయినా దురదృష్టవశాత్తు 80% ఆఫీసర్లలో కరప్షన్ వుందని నా నమ్మకం. అటువంటి పరిస్థితిని బాగు చేయవలసివుంది ఈనాడు clean and efficient administration తీసుకువస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పి నప్పుడు ఆంధ్ర దేశం సంతోషించింది. ఇన్నాళ్ళ పడుతున్న కష్టాలు పోతాయని

అనుకొన్నాను కాని అలాంటి పరిస్థితి ఏర్పడుతుందనే నమ్మకం యింకా కుదరటం లేదు.

ఈ రోజున కోట్ల కొలది రూపాయలు మనం రెండవ ప్రణాళికలో వ్యవసాయం మీద ఖర్చు చేసినాము ఇంత ఖర్చు చేసినప్పటికినీ, ఈనాడు వ్యవసాయ రంగములో అభివృద్ధి జరగలేదు. ఇంక యిలాగే జరిగినట్లయితే, రైతాంగం మనమీద తిరగబడే అవకాశం కూడా ఉన్నది. అలాంటి అవకాశాలు కల్పించక, ఇప్పటికైన మనం ఈ విషయాన్ని తెలుసుకొని ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ వహించవలసి యున్నది తరువాత Anti-corruption Bureau అనేది పెట్టారు 4 వందలు, 5 వందలు కేసులు వచ్చినాయి. ఆ కేసులన్నీ ఇంకా విచారణ జరుగుతున్నాయి అక్కడ చూస్తే కేంద్ర ప్రభుత్వము ఒక చట్టము సవరించింది, ఏదో 50 సంవత్సరాలు వయస్సు అయితే retire కావాలని కాని అసలు corruption ను root out చేయడం యెలాగు? ఈ administration ను clean చేయడం ఏలాగు, efficient చేయడం ఎలాగ అనేది ఆలోచించడానికి ఒక కమిటీనైనా వేసి ఆలోచించాలి Administration Reforms Committee వేశారు. ఆ కమిటీ ఎన్నో విధాల recommendations చేసింది. ఆ recommendations అయినా పూర్తి చేయలేదు. ఈ రోజున efficiency ఎలాగు తీసుకొని వస్తారో తెలియడంలేదు. ఏ hotel లో చూచినా, ఏ Bar లో చూచినా ఏ దారిలో చూచినా, dials జరుగుతున్నయి వాటిని ఏ రీతిగా దూరము చేస్తారని నేను అడుగుతున్నాను. నేను ఒక నిర్మొగ మాటమైన suggestion ఇవ్వదలచు కొన్నాను ప్రభుత్వానికి Anti-corruption Bureau పెట్టారు గాని దానికి Chief Secretary గారు అధినేతగా ఉన్నారు కాని వారికి ఎన్నో పనులు, బాధ్యతలు ఉన్నాయి అందుచేత వారు దానిమీద concentrate చేయలేక పోతున్నారు అందువల్ల ఈ anti-corruption గురించి ఒక ప్రత్యేక మైనటువంటి మంత్రిని నియమిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను మంత్రివర్గం మారినప్పటికినీ, ఆ మంత్రి మారకుండా ఉండే విధంగా ఉండాలి అలాంటి మంత్రిని ఒకరిని anti-corruption మీద పెట్టి రాష్ట్రములో ఎక్కడ కూడా corruption అనేది లేకుండా చేయడానికి ఆ విధంగా ప్రయత్నం చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అలా చేసినప్పుడు, ఈ plan లో అన్ని స్కీములు సక్రమంగా జరగడానికి అవకాశం ఉంటుంది వ్యవసాయ రంగము అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. వ్యవసాయం తరువాత ప్రధానమైనటు వంటిది industries ఈ విషయంలో ప్రధానంగా శ్రీ టి నాగిరెడ్డిగారితో ఏకీభవిస్తున్నాను ఎందు వల్లనంటె మన ఆంధ్ర ప్రభుత్వానికి ఇంకా ఆ sense రాలేదు మనం industries ను develop చేయడం చాలా అవసరం మద్రాసు రాష్ట్రములో ఆ ప్రభుత్వము ఏవిధమైనటువంటి చర్యలు తీసుకొన్నారో, ఆ రాష్ట్రము ఏవిధంగా అభివృద్ధి చెందిందో ఆ విధంగానే మన రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి చేసుకోవాలని మనవి చేస్తున్నాను. రాజమండ్రి Paper Mill విషయం చూడండి. అది అక్కడ నుంచి ఎత్తి వేస్తారని పేపర్లలో వింటున్నాము. అలాంటి పనులు చేయకుండా

మన రాష్ట్రంలో ఇంకా ఎన్నో industries ను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉన్నది Mangalore లో tiles factories ఉన్నాయి అక్కడ రోజుకు 30, 40 వేల tiles తయారుచేసి ప్రజలకు సరఫరా చేసేటటువంటి పెద్దపెద్ద factories ఉన్నాయి. అలాంటి factories ఇక్కడ పెట్టడానికి అవకాశం ఉన్నది. అంతే కాదు, iron factory విషయం తీసుకోండి మనం iron ore అంతా జపాన్‌కు పంపిస్తున్నాము ఆ విధంగా విదేశాలకు పంపకుండా దానిని ఆపుదలచేసి ఇక్కడే iron factory నిర్మాణంచేసి దానిని ఉపయోగించడానికి ప్రయత్నం చేయవలెనని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అదే విధంగా రెండవ ప్రణాళికలో electricity విషయంలో మనకు దూరదృష్టి లేకపోవడం వల్ల ఒక పెద్ద లోపము సంభవించింది. గ్రామాలన్నింటికి electricity supply చేస్తామని చెప్పారు ఆఖరుకు కేంద్ర ప్రభుత్వానికి కూడా ఈ ఆంధ్ర రాష్ట్రములో మూడు వేల గ్రామాలకు electricity supply చేస్తామని చెప్పారు కాని మూడవ ప్రణాళిక ప్రారంభమై ఒక సంవత్సరం అయిపోతున్నది. అప్పుడే electricity లో కోత వచ్చేసింది అంటే కొన్ని స్కీములు మనం అమలు జరపలేక పోయినాము. ఇతర రాష్ట్రాలలో మనకు border disputes రావడంవల్ల ఆ స్కీము అమలు జరపలేక పోయినామని అన్నారు కాని దీనివల్ల చాలా ఆందోళనకరమైన పరిస్థితి ప్రజలలో ఏర్పడింది. దీనిని వెంటనే పరిష్కరించడానికి, ముఖ్య మంత్రిగారు గాని ఇంకొక మంత్రిగారు గాని స్వయముగా వెళ్ళి, నెలో, రెండు నెలలో దాని కొరకు కృషిచేసి ఆపని పూర్తి చేసినట్లయితే ఈ ఆందోళన తగ్గుతుందని కనుక ఆ విధంగా చేయవలెనని మనవి చేస్తున్నాను ఆర్థిక మంత్రిగారు రెండవ ప్రణాళికలో 14 కోట్లు extra ఖర్చు అయిపోయిందని అన్నారు చాలా సంతోషించ వలసిన విషయమే. ప్రజల అభివృద్ధి కొరకు చేశారు, కాని మనం financial position కూడ చూసుకోవలసిన అవసరం ఉన్నది. మన ఆంధ్రదేశంలో మనకు ఉన్న ways and means position సరియైన పద్ధతులలో తీసుకొని రావలసిన అవసరం ఉన్నది లేకపోతే మనకు debt position ఎక్కువ అయిపోయి మరల దానిని సరిచేసుకొనుటకు చాలా కష్టపడవలసియుంటుంది. కనుక మూడవ ప్రణాళికలోనైనా అట్లాంటి పనిచేయకుండా, extra ఖర్చుపెట్టకుండా ఉండే పద్ధతులలో పనులు జరిగేటట్లు చూస్తారని ఆశిస్తున్నాము. ఇన్ని లోపాలు ఉన్నప్పటికినీ, ఇన్ని విమర్శలకు గురిఅయినప్పటికీ కూడా, ఈ సమయంలోనే యిలాంటి బడ్జెటు, deficit budget కాదు, surplus budget తీసుకురావడం సాహసపూరితం అని చెప్పవలసి యుంటుంది. ఎందుకంటె, వారికి మన ఆర్థిక పరిస్థితి తెలిసేయున్నది. 1951 లో మన రాష్ట్రములో 3 కోట్ల జనాభా ఉంటె, 1960 లో 60 లక్షల జనాభా పెరిగిపోయింది. అయినప్పటికినీ, రాష్ట్రాన్ని, ప్రజలను ఎన్నో విధాల అభివృద్ధిచేయవలసిన అవసరం ఉన్నది. ఈరోజున విద్యారంగములో 22 కోట్లు రూపాయలవరకు ఖర్చు చేయడానికి ఈ బడ్జెటులో కేటాయించారు. అదే విధంగా ఇతర విషయాలలో కూడా, Medical, Public Health మొదలగు

వాటన్నిటిలో ఎక్కువ ఖర్చు చేయడానికి ఏర్పాటుచేశారు. ఈవిధంగా మన ఆర్థిక పరిస్థితి బాగాలేక పోయినప్పటికినీ, అన్నివిధాలా, అన్ని రంగాలలోను ఎక్కువ అభివృద్ధిని సాధించడానికి పథకాలు వేసి ఎక్కువగా ఖర్చు పెడుతున్నారు అందువలననే, ఇటువంటి Budget ను ప్రవేశ పెట్టినందుకు ఆర్థిక మంత్రిగారిని అభినందించక తప్పదు ఎందుకంటె ఇలాంటిపరిస్థితులు ఉన్నప్పటికి మనగౌరవం, ప్రతిష్టలుపోకుండా చూచుకోవలసిన అవసరంఉన్నది స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనకు 12 సంవత్సరాల అనుభవం వచ్చినతరువాత కూడా మనం తెలుసుకోకపోతే, లోపాలు పెరిగిపోతాయి ఇప్పుడు electricity విషయంలో లోపాలు ఏ విధంగా పెరిగినాయో అదే విధంగానే ఇతర విషయాలలోకూడా జరగవచ్చు. వ్యవసాయ రంగములో అభివృద్ధి ఏ విధంగా జరగలేదో, industries విషయంలో అభివృద్ధి ఏ విధంగా జరగలేదో, ఈ విషయాలన్ని బాగా ఆలోచించి దేనిలోను ఏలాటి లోపాలు రాకుండా చూడవలసిన అవసరం ఉన్నది. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు మొట్టమొదట ముఖ్యమంత్రి పదవికి రాగానే ఒక వాగ్దానం చేశారు. "I will give you clear, honest and efficient administration" అని వారు చెప్పారు అటువంటి efficient administration కావాలనే ప్రజలు ఈ రోజున కోరుతున్నారు. వారు ఆ విధంగా చేయగలరని నాకూ తెలుసును కాని, ఈ Chief Secretary మీద గాని, లేక Anti-corruption Bureau మీదగాని దీనిని వదలివేయడానికి అవకాశం లేదు. ఒక మంచి integrity కలిగినటువంటి, కాంగ్రెసు మనిషిని తీసుకవచ్చి పెట్టి ఆ department ను నడిపించవలెనని చెప్పాలి. ప్రతి department లో కూడా integrity ఉండవలసిన అవసరం ఉన్నది. files ఎందుకు move అవడం లేదు ఎక్కడ ఏమి జరుగుతున్నది అని తెలుసుకోవాలి. వ్యవసాయ రంగంలోగాని, industries రంగములోగాని మనము బాగా ముందుకు ఎందుకుగాను పోవడం లేదో పరిశీలించి తగు విధముగా అన్ని పరిస్థితులు సరిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉన్నవి. నేను ఈ సందర్భంలో కొన్ని నిర్మోగమాటమైన suggestions యిచ్చి విరమిస్తాను. ఈ బడ్జెటులో మా జిల్లాకు సంబంధించి ఏమీ provide చేయలేదు. ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు లేదు. ఇది అయిదు తాలూకాలకు ప్రయోజకరమైన స్కీము అది ఎన్నో సంవత్సరములనుంచి అట్లాగే ఉంచివేశారు. 1947 నుంచి, ఉమ్మడి మద్రాసు రాష్ట్రములోనుంచి కూడా కరువు ప్రాంతాలన్నీ ఈలాగే ఉండిపోయినాయి. ఇప్పుడుకూడా తెలంగాణా, ఆంధ్ర, రాయలసీమ అని విభజన చేశారు. ఆంధ్ర ప్రాంతములోకూడా కరువు ప్రాంతాలు ఉన్నాయి. ఈ ఏలేరు రిజర్వాయర్ కరువు ప్రాంతాలలో, మెట్ట ప్రాంతాలలో ఉన్నటువంటివే అందుచేత, ఈ రిజర్వాయరును మాత్రం తప్పక తీసుకోవాలి అలాగే రామపాదసాగర్ ప్రాజెక్టు గురించి ప్రజానీకం ఎంతో కాలంనుంచి ఆశిస్తున్నది. అది రెండవ ప్రణాళికలో లేకపోయినా, మూడవ ప్రణాళికలోనైనా ఉంటుందని అనుకున్నాము. కాని ఆ ఆశకూడా లేకపోయింది. కనుక కనీసం అది నాల్గవ ప్రణాళికలోనైనా వచ్చేదానికి ప్రయత్నం చేయవలెనని పదేపదే మనవి

చేస్తున్నాను. ఎందుచేతనంటే, ఇది ఆంధ్ర దేశానికి చాలా అవసరం కరువు ప్రాంతాలకు నీరు సరఫరా చేయడానికి ఇది చాలా ఉపయోగపడుతుంది. విశాఖ పట్నం జిల్లాకుకూడా ఇది ఎక్కువ ఉపయోగపడుతుంది కనీసం, నాల్గవ ప్రణాళికలోనైనా ఇది వచ్చేటట్లు ప్రయత్నం చేయవలెనని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గోదావరి డెల్టాలో లంక భూములు ఉన్నవి, పంట పండదు, ఇసుకతో నిండి మేటలేసి ఉంటాయి అక్కడ కొంతమంది పంటలు పండిస్తుంటే పన్నులు వేస్తున్నారు పన్నులు వేయకుండ అక్కడ చేసుకొంటున్న వారిని free గా వదిలివేయాలి 4 సంవత్సరాల కొకసారి ఎప్పుడో పండుతుంది. అటు వంటి భూములమీద పన్ను వేయటం తప్పు అని మనవిచేస్తున్నాను—సముద్ర తీరంలో వాడబలిజీలు ఉన్నాయి ఎన్నో master plans తయారు చేస్తున్నారు మా ప్రాంతం చాల వెనుకబడిన ప్రాంతం—సామర్లకోట ప్రాంతం సముద్రతీరం ఉన్నది—ఉప్పాడ, పదిమైళ్ళ పరిసరాలు ఉన్నవి Fishermen ఉన్నారు. బీద రికంతో కష్టాలు అనుభవిస్తున్నారు Master planతయారుచేసి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

* శ్రీ ఎ సర్వేశ్వరరావు (ఏలూరు) — అధ్యక్షా ఇప్పుడు ప్రముఖుల ఉపన్యాసాలు విన్నతరువాత ఈనాటి ఆంధ్రప్రదేశ్ యొక్క బడ్జెటు పరిస్థితి మొత్తం భారతదేశంలో ఏ స్థాయిలో ఉన్నదో వ్యక్తం అవుతుంది మంత్రిగారి ఉపన్యాసంలోనే—వ్యవసాయరంగంలో అంత అభివృద్ధి కనిపించుట లేదని చెబుతూనే వచ్చారు అయితే వ్యవసాయానికి సంబంధించి, కొన్నికొన్ని ప్రాంతాల్లో చాల తక్కువఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి చేసి అభివృద్ధిపరచే అవకాశం ఉన్నది అయినప్పటికి ఆ ప్రాంతములో అనేకమంది ఉద్యోగస్థులుగాని, ఇతరులుగాని, వినోదయాత్రలు, విలాసయాత్రలు చేస్తూ వచ్చారేగాని ఆ ప్రాంతం ప్రజల దుస్థితి గురించి ఈ 10 సంవత్సరములనుంచి ఎక్కువ శ్రద్ధచేసినట్లు కనిపించదు. నేను 48 గ్రామాలగురించి మాట్లాడుతున్నాను అవి కొల్లేటిగ్రామాలు, కొన్ని ద్వీపకల్పాలు, కొన్ని లంకలుగా ఉన్నవి గ్రామీణ జీవితం దుర్భరంగా ఉన్నది, విద్యలేక, విజ్ఞానంలేక త్రాగుటకు సంవత్సరములో కొన్ని నెలలు నీరులేక బాధపడుతున్నారు. వారంతా వడ్డెలు, హరిజనులు, వెనుకబడిన జాతులవారున్నారు. అనేకచోట్ల వెనుకబడిన జాతులవారికి సదుపాయములు కలుగజేస్తున్నా, ముఖ్యంగా డెల్టా ప్రాంతాల్లో అన్ని గ్రామాలు సౌభాగ్యవంతంగా వుంటాయన్నట్లు భావించుటచేత నేను చెప్పిన గ్రామాలయొక్క అభివృద్ధికి కృషి చేయకపోవుటచేత, ఆ ప్రాంతం చాల వెనకపడియున్నది అక్కడ ఎక్కువ ఖర్చుపెట్టవలసిన అవసరంకూడ లేదు. కొల్లేటిప్రాంతం భూములు అక్కడి గ్రామీణులకే యిచ్చి వ్యక్తిగతంగా పట్టాలు యిస్తే వ్యవసాయం అభివృద్ధిచేసి ఎక్కువ పంటలు పండించటానికి అవకాశం ఉన్నది. Field Labour Co-operative Societies పెడుతున్నారు. వారికి యిచ్చే లంకభూములు సర్వే చేయకపోవటంవల్ల 150 ఎకరాలు యిచ్చామని చెప్పినచోట 100 ఎకరాలు, 200 ఎకరాలు యిచ్చామని చెప్పినచోట 150 ఎకరాలు ఉండుట వలన, ఒకరికి ఇచ్చిన భూములు మరొకరు అక్రమించటం, తగాదాలు రావటం,

కొన్ని సందర్భాలలో జనం చనిపోవటంకూడ జరుగుతోంది అందువలన ఆ ప్రాంతం సర్వే చేయించుట చాల అవసరం. ఆ ప్రాంతం చుట్టుప్రక్కల ఉండే ధనవంతులు, బాగా పెట్టబడి పెట్టగలిగినవారు కొల్లేటి గ్రామాలకు పోయి పెట్టుబడిపెట్టి, సామాన్య జీవితం అనుభవించే వారి సౌభాగ్యాన్ని దోచుకు పోతున్నారు. అక్కడవుండే స్థానిక గ్రామవాసులకే పట్టాలు యిచ్చి అప్పులు యిచ్చి సౌకర్యాలు కలుగజేస్తే పెద్దవారికి ధనవంతులకు లీజుఆర్డర్సు యివ్వకుండవుంటే, స్థానిక ప్రజలస్థితి బాగుపడుతుంది ఇచ్చే లీజుఆర్డర్సు సకాలములో రావటంలేదు. డిసెంబరు మొదటివారములో వస్తే సేద్యం చేసుకొని అనుభవించటానికి అవకాశం ఉంటుంది అక్కడ పండే పంట రెండవపంట. చాల risky పరిస్థితులు వేసవి కాలంలో గాడ్పులు ఎక్కువైతే పంట పాడవుతుంది వట్టిరోజులలో ముంపుతో పాడవుతుంది లీజులో రెమిషన్ అనేది లేదుకనుక పంటలు పాడైనా సౌకర్యాలు కలుగజేయుటలేదు లీజుషరతులలో, పంట పాడైతే రెమిషన్ యివ్వనక్కర లేదనే condition తీసివేస్తేతప్ప అక్కడివారికి ఏరకమైన సౌకర్యం లేదు

కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలు నాగరిక ప్రదేశాలయినా, అక్కడనే వున్న కొల్లేటిప్రాంతం మరో ప్రపంచంలో ఉన్నట్లు కనబడుతుంది రహదార్లులేవు. ఆ ప్రాంతంనుంచి 8 లక్షలు, 9 లక్షలు ధాన్యం ఏలూరుతాలూకాకు సంబంధించి ఎగుమతి అవుతుంది రోడ్లు లేనందున అక్కడి పంటకు బస్తాకు రెండు మూడు రూపాయల తక్కువధర గిట్టుబాటవుతుంది. ముఖ్యంగా గుండుగొల్లునుంచి చెట్టునపాడు వరకు, ఆగడాల్లంక చానెల్ ద్వారా వేస్తే రహదారి సౌకర్యం కలిగి బస్తాకు రెండుమూడు రూపాయలు అదనంగా రైతుకు వస్తుంది దగ్గరలో ఉన్న ఆకివీడు, కైకలూరు, గుడివాడ వెళ్లాలంటే చుట్టూ తిరిగి వెళ్లవలసివస్తోంది. ఏలూరు సమీపంలో శ్రీపర్రు గ్రామం ఉన్నది ఆ గ్రామంమీదుగా కొల్లేరుమీదుగా రోడ్డు వేస్తే కైకలూరు తాలూకాకు connect అవుతుంది. ఎక్కువ ఉపయోగ పడుతుంది అక్కడ పెదవడ్లగూడ, చినవడ్లగూడ అని రెండు వంతెనలు చిన్నవి కట్టవలసివస్తుంది. అట్లా చేస్తే ఆ ప్రపంచాన్ని నాగరిక ప్రపంచంలో కలిపినవారం అవుతాము, వారి ఆర్థికపరిస్థితి బాగుచేసి ఉన్నతస్థితికి తీసుకురావటానికి సహాయ పడినవారం అవుతాము

ఏలూరు పట్టణానికి సంబంధించి లెవెల్ క్రాసింగ్స్ విషయమై ముఖ్యమంత్రి గారి దృష్టికి, రహదార్లమంత్రిగారి దృష్టికి తెచ్చాము. ఒక సామెత ఉన్నది— అక్క మనది అయితే, బావ మనవాడు అవుతాడా—అని. కాని ఈ విషయంలో అది reverse గా కనపడుతోంది కేంద్రప్రభుత్వం, మనం approach roads వేస్తే మిగతా భాగాన్ని రాష్ట్రప్రభుత్వం చేస్తే, రైల్వే లెవెల్ క్రాసింగ్స్ విషయంలో వారు సహాయం చేస్తామన్నారు ఏలూరు మ్యునిసిపాలిటీ తనకోటా యివ్వటానికి సిద్ధంగా ఉన్నది; కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. కాని రాష్ట్రప్రభుత్వానికి మన కష్టసుఖాలు తెలిసినప్పటికీ ఆ సామెత వీరివిషయంలో reverse చేసి చెప్పకోవలసి వస్తోంది— కేంద్రంలో బావ మనవాడు అవుతున్నాడుగాని, ఇక్కడ అక్క మనది

కాకుండా పోతోంది. లెవెల్ క్రాసింగ్స్ 6, 7 ఉన్నవి. రోజుకు 18, 19 రైళ్లు పోతూంటాయి, ప్రజలకు ఎంతో ఇబ్బందిగా ఉంటోంది. ఈ విషయంలో ప్రత్యేకంగా ఆర్థికసహాయం కోరటంలేదు. రాష్ట్రప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని, ఆ కార్యక్రమానికి తోడ్పడవలెనని కోరుతున్నాను.

ఏలూరునీటిపథకానికి సంబంధించి క్రిందటి బడ్జెటు సమయంలో చెప్పాము ఆనాటినుండి ఈనాటివరకు ఆఫీసులచుట్టూ తిరుగుతున్నాము ఈ విషయంలో ప్రత్యేకంగా ఆర్థికసహాయం కోరటంలేదు మ్యునిసిపాలిటీ డబ్బు యిచ్చింది. Plans పంపింది. కాని ఇక్కడ red-tapism ఎక్కువగా పనిచేస్తోంది. మూడు నెలలనుంచి ప్రయత్నం చేస్తున్నా టెండర్సు స్క్రూటినైజ్‌చేసి పంపటం జరుగుట లేదు వేసవికాలం పోయింది వర్షాకాలంలో ఇబ్బంది అవుతుంది అందుచేత ఈ మహాసభద్వారా ఆ విషయాలను మరొకసారి ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను— మా ప్రాంతంలో తమ్మిలేరు ఉన్నది. ఆ చుట్టుప్రక్కల ఉన్నటువంటి గ్రామీణులనుండి సుమారు 250 ఎకరాలవరకు వరదనివారణ కార్యక్రమాల కొరకు ప్రభుత్వం తీసుకొన్నది. కొమ్మనవోలు, ఏలూరు, పోనంగి వగైరా గ్రామాల ప్రజలనుండి ఆ భూమి తీసుకొని ఇప్పటికి మూడు సంవత్సరాలైంది. ఎవరిదగ్గర ఎంత భూమి తీసుకొన్నారో చెప్పరు ఎంత కాంపెన్‌సేషన్ ఇస్తారో చెప్పరు. తమ్మిలేరు బండ్స్ మాత్రం పెంచారు వారికి కాంపెన్‌సేషన్ యీనాటివరకు ఇవ్వరు. అక్కడి ప్రజలు ఎన్నిసార్లు ఆఫీసుచుట్టూ తిరిగినా, ఉద్యోగులు మాట్లాడరు రెండు మూడు ఎకరాలు ఉన్నవారియొక్క భూమి లాక్కొన్నప్పుడు వారికి కాంపెన్‌సేషన్ వెంటనే ఇవ్వకపోతే వారెట్లా బ్రతుకుతారు? ఆ ప్రక్కనే డ్రయినేజ్‌స్కీము తయారవుతున్నది. డ్రయినేజ్ వారు వెనువెంటనే కాంపెన్‌సేషన్ ఫిక్స్‌చేసి డబ్బు ఇచ్చారు డ్రయినేజ్ డిపార్టుమెంట్ చురుకుగా పనిచేసి వారి కాంపెన్‌సేషన్ ఫిక్స్‌చేసి ఇచ్చింది. కాని ఫ్లడ్ కంట్రోల్‌కు సంబంధించిన డిపార్ట్‌మెంట్ మాత్రం వారికివ్వవలసిన కాంపెన్‌సేషన్ ఫిక్స్‌చేయకుండా కాలయాపనచేస్తూ, అక్కడివారిని ఇబ్బంది పెడుతున్నది అని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri T. Balakrishnaiah :—(*Satyavedu*) Mr. Speaker, Sir, while supporting the budget presented by the hon. Finance Minister, I would like to say a few things

I came here, first of all to speak about agriculture and its importance. But, when I heard the long and vehement speeches of the hon Deputy Leader of Opposition, Sri T Nagi Reddy, I thought I should give him some reply, before I speak about the agriculture industry which is the major industry of this Country

It is always a common feature with the Opposition to criticise every thing If we say that we want to introduce new taxes they say "No, you should not introduce fresh taxes". When we say that there is development; they say "There is no development". Always they will oppose. Opposing tendency is always dominant

in the mind of the Opposition Leader That is now quite clear from his speeches.

*శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగోల) — గౌరవసభ్యులు చెప్పినదానిని బట్టి ప్రభుత్వం "We do not propose to levy any taxes". అని అన కూడదా ? అప్పుడు ప్రతిపక్షం దానికి వ్యతిరేకంగా చెబుతుందేమో చూడవచ్చు కదా !

Sri T Balakrishnaiah: That is why, I am giving suitable reply to the hon. Deputy Leader who spoke elaborately and at length He knows pretty well the crisis that the Government of India is now facing. The Congress Government is very particular of constructing its economy and also of raising the standards better than any other opposition party in this Country. Not only they are more interested in the welfare of the State but also in the welfare of the peasants, in the welfare of the middle-class and in the welfare of the N.G Os. and all people They want to raise the standards and build up the economy of the country But what is mainly wanted is finance The hon Deputy Leader knows pretty well that our Ministers in the Central Government are striving their best to get foreign aid But, we cannot, for a long time, depend upon the foreign nations for aid becuase ours is a soverign country and the countries which are giving some donations always expect the recipient countries to develop their economy by introducing taxation, efficient administration and by taking up nation building activities Without taxation. how can we build up our nation ? The hon Deputy Leader knows pretty well that the foreign aid can be obtained as long as there is relationship between the donor and the recipient countries and if that relationship is only amicable and friendly Suppose if there are ideological differences between the two countries then they may refuse to give any aid. In such circumstances, we will have to stand on our own feet and build up self-economy.

In this connection, I would like to say that now Soviet Russia which was helping China has completely withdrawn aid to China. Even wheat loan and other things are withdrawn. They are demanding reimbursement of expenditure that they have incurred on China during Korean war. This is because there are ideological differences between these two Nations Therefore, I sumbit that whenever we want to do anything, money is essential Without money nothing can be done.

My friend, the hon. Deputy Leader of Opposition has failed to give any constructive ideas or suggestions as to how to get money. He first began with agriculture, then he discussed about industry, then he went on to power and electricity and then he jumped to the collection of arrears of revenue and so on and so forth. There was no consistency in his talk. There were no substantial ideas. It was only a vague and long and elaborate talk with all vehemence. I

really appreciate it because it is very lengthy and because he gave some statistics also I do not know the author of the Book from which he quoted the statistics . .

Sri T Nagi Reddy The Third Five-Year Plan was my statistical data

Sri T Balakrishnaiah—Yesterday, some hon. members spoke about taxation and other things. But they failed to mention the important and salient features of the Anantaraman Committee Report. I have gone through that Report afterwards He studied about the rainfall, price, conditions of the soil and all that Then he came to the conclusion that sur-charges can be levied, water-cess can be levied and that taxes may be increased But he did not speak about he additional assessment When the Committee was formed, there was no idea about increase of this assessment They had only an idea of increasing sur-charge, water rate etc Even then, those facts which he has described about rainfall, food-grain prices and other things are very useful in determining this additional assessment on land. Fo instance, I want to say that during Zamindari regime, in Chittoor District, the rate per gunta (16 guntas make one acre) under wet ayacut under tank bed was Rs. 3. That comes to about Rs 48 per acre Now the rate under the tank is only Rs 10 per acre That is the wet rate How much is reduced ? Rs 38 are reduced in the rate , Now, the rate is only Rs 10 per acre for wet land, but prevoiusly it was about Rs 48. Further the Zamindars were taking on three crops Samba, Puvasi and Naviri. If any amount was due from the ryots, they would go to court and get a Decree and even after 12 years, they would realise that money from the ryots. Now, if the ryot is not in a position to pay the rent and if the Collector is satisfied, the Collector could write off

We know pretty well that in our country Agriculture industry is the major industry and most of the people are depending upon these crops Therefore, it is necessary that it should be developed and peasants should be protected Government is bestowing its attention on the peasants by giving aid and help. We know pretty well and we have realised that the peasants are the backbone of this nation. That is why we have set apart a major portion of the plan amount towards agriculture, irrigation and power and the figures given also bear this out. Under the Third Plan for this year 1962-63, the amount is Rs. 49,97,00,000 and the amount set apart towards agriculture, irrigation and power is Rs. 36,82,00,000 This is a major portion, *i.e.*, 68 per cent of the amount is given towards agricultural development. But since most of the crops are rain-fed crops, when monsoons fail, these crops also are failing. In such cases the ryots can apply to the Tahsildar, Collector or Deputy Collector and get remission. That provision is also there Therefore this Government is not ignorant of the difficulties of the ryots and the Government never failed to safeguard the interests of the peasants and also to develop the agricultural industry Therefore in the present budget, the taxation policy and the amounts set apart for various items of developmental activities

are quite satisfactory but there is one thing; amounts are set apart for various schemes and plans but no amount has been set apart for those areas that have been acquired from Madras State newly Those areas really require some development because while the Madras Government have spent nearly 65 lakhs of rupees for Tiruttani taluk towards development of agricultural farming, introducing electricity, roads and social development and so on and so forth but in our State our Andhra Pradesh Government gave very recently only Rs. 10 lakhs ofr the areas transferred to our State. That is not sufficient We require Rs 25 lakhs more to develop Satyawedu taluk and other territories that we have acquired.

In this connection I want to say that there is relationship between industry and agriculture Our agriculture is providing work for the peasants only for 3 to 4 months during rainy season and afterwards they are thrown out of employment. To give them work we have to start small scale industries. In Japan also they have started small scale industries. Therefore they were able to create alternative employment. Whenever there was fall or failure of agriculture they take to industries. Therefore there is always a relationship between industry and agriculture. Our Government has to concentrate on agriculture and small scale industries which will provide work If there is work there is no need for starvation. There is no need to be afraid of any taxation I request this Government to consider all these aspects and to pay better attention towards agriculture and small scale industries.

* శ్రీ ఎమ్.వి. రాఘవరావు:—అధ్యక్షా, క్రొత్త పన్నులను ప్రజలపై వేయబోతున్నాం అని budget ను ప్రతిపాదించారు మనకు స్వతంత్రం వచ్చి షుమారు 14 సంవత్సరాలు అయినప్పటికి ప్రభుత్వం అనేక రూపాలలో కఠినమైన నిబంధనలు పెట్టి ప్రజల వద్దనుండి డబ్బు సేకరించడమే తప్ప, తిరిగి దానిని ప్రజలకొరకు గ్రామాల అభివృద్ధికొరకు ఖర్చు పెట్టడంలో కఠినమైన నిబంధనలు పెట్టకుండా ఉన్నందువల్ల, ఈ డబ్బు ప్రభుత్వంలో ఉన్న ఉద్యోగస్థుల ద్వారాను అధికారంలో ఉన్న పెద్దల ద్వారాను దుబారా అవుతున్నది. రైతులకు ఎరువులు supply చేశాము అందువల్ల హెచ్చు పన్నులు వేస్తున్నాము అని చెప్పారు. రైతులకు ఎరువులను ఖరీదుకు supply చేస్తున్నారు. ఆ supply చేయడంలో కూడ ఒక G. O. అమలు జరిపి ఉన్నారు. భూమిదున్నే ప్రతి రైతుకు ఎరువును control rate కు పుచ్చుకొనే హక్కు ప్రభుత్వం వారు యిచ్చి ఉన్నారు. card system మీద ఎరువును రైతులకు supply చేయాలని G. O pass చేసి ఉన్నారు. మిగతా జిల్లాల సంగతి నాకు పూర్తిగా తెలియదుగాని మా తూర్పు గోదావరి జిల్లాలో card system మీద ఎరువులను రైతులకు supply చేయడంలో చాల అన్యాయం జరుగుతున్నది. ప్రభుత్వం G. O. pass చేసినది. కాని జిల్లాలలో పరిషత్‌ల ద్వారా సమితి ప్రెసిడెంటుల ద్వారా ఈ ఎరువుల పంపకం జరుగుతున్నది. వారు తప్పుచేస్తున్నప్పుడు ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోలేదు కాబట్టి ప్రభుత్వం రైతుకు చేసే సేవ ఏమిటో, సహాయం ఏమిటో అర్థంకాలి

పరిస్థితిలో ప్రజలు ఉండిపోయారు. ఒక G O. pass చేసి అమలు జరిపినప్పుడు ఆ G. O. ప్రకారం ప్రజాక్షేమంకోసం, ప్రభుత్వోద్యోగులు, యితర ఉద్యోగులు సహాయ పడుతున్నారా లేదా అనేది ప్రభుత్వం చూడడం లేదని మనవి చేస్తున్నాను. మా తూర్పుగోదావరి జిల్లాలో నేను విన్న భోగట్టాను బట్టి 55 లక్షలు రూపాయల కిమ్మత్తుగల రసాయనిక ఎరువులు వచ్చాయని అన్నారు. 55 లక్షల కిమ్మత్తుగల రసాయినిక ఎరువులు తూర్పుగోదావరి జిల్లాకు ప్రభుత్వం కేటాయించడం చాల సంతోషకరమైన విషయం. ఆ రసాయనిక ఎరువులను చిన్న పెద్ద తారతమ్యం లేకుండా రైతులకు సమితులద్వారా పరిషత్‌లద్వారా supply అవుతున్నదా, లేదా అనేది ప్రభుత్వం చూడడంలేదు. ప్రభుత్వం రైతుపై అదనం పన్ను వేసినది, రైతు బాధపడుతున్నాడు. ప్రభుత్వం ద్వారా రైతుకు కావలసిన పనిముట్లు, పేనాంరేకు వగైరాలను control rate కు యిచ్చే సౌకర్యం ప్రభుత్వం చేయడం లేదని ప్రతి ఒక్కరిలోను అసంతృప్తి ఉన్నది. మిత్రుడు ఇస్మాయిల్ గారు చెప్పినట్లు ఆఫీసర్‌లలో చాల లోపాలు ఉన్నాయి అధికారాలు అన్నీ పూర్తిగా సమితులకు, పరిషత్‌లకు వదలిపెట్టి ప్రజలకు ప్రభుత్వం వారు యిచ్చే సౌకర్యాలు, అందుతున్నాయో లేదో చూడడంగాని, అధికారంలోగల పెద్దలు అధికారాన్ని దుర్వినియోగం చేసినప్పుడు ప్రభుత్వం action తీసుకొని punishment యివ్వకుండా free గా వదలి పెట్టినందువల్ల ప్రభుత్వం చేసే సౌకర్యాలు ప్రజలకు అర్థంకాని పరిస్థితిలో ఉన్నవని మనవి చేసుకుంటున్నాను ఇప్పుడు వ్యవసాయ season, ఎరువులు సప్లయి చేయుటకో G. O. pass అయి 2 సంవత్సరాలు అయింది. ఈ సంవత్సరంనుంచి అయినా card system మీద దున్నే భూమిని బట్టి ఎరువులు యివ్వవలెనని కలెక్టరుద్వారా పరిషత్‌లకు, సమితులకు orders జారీ చేయించవలెనని కోరుతున్నాను. ఆ విధంగా చేయకపోయినట్లయితే మా జిల్లాలో అందరి రైతులకు ఎరువులు supply కావు. అధికారం గలవారి బంధువులకు, రాజకీయంగా పలుకుబడి గలవారికి ఎరువు supply కావడము, మిగతా వారికి supply కాకపోవడము, ఈ విధంగా అన్యాయాలు జరిగిపోతున్నాయి. కనుక ప్రభుత్వం వారు త్వరలో action తీసుకోవాలని card system అమలు జరపాలని కోరుతున్నాను. ప్రభుత్వం కోటా allot చేసి రైతులకు ఖరీదుకు యిస్తున్నా ఎవరు ఎరువులు యిస్తారో తెలియక చాల మంది రైతులు అమాయకత్వంలో పడి ఉన్నారు. ప్రభుత్వం కఠినమైన order ను జారీచేయకుండా ప్రజలకు అధికారం యిచ్చినందువల్ల రైతులు, అన్నివర్గాల ప్రజలు చాలామంది బాధపడుతున్నారు. ఎప్పుడు ఏ అధికారాన్ని ప్రజలకు రాజకీయంగా యిచ్చినప్పటికీ కఠినమైన ఆంక్షలుపెట్టి వాళ్ళకు అధికారం ఇవ్వాలి. కాని పూర్తి స్వేచ్ఛనిచ్చినందువల్ల న్యాయం జరగడంలేదు అని మనవిచేస్తున్నాను. ఏలేరు ప్రాజెక్టు గూర్చి మూడవ ప్రణాళికలో ఏమీలేదు. ఎనిమిదేళ్ల క్రితమే, శ్రీ సంజీవరెడ్డిగారు పబ్లిక్‌వర్క్సు మంత్రిగా వుండగా యీ ప్రాజెక్టు సంబంధించి ఇన్‌వెస్టిగేషన్ జరిపి, ఎస్టిమేట్స్ తయారుచేయడం జరిగింది.

మూడవ ప్రణాళికలో ఆ ప్రాజెక్టును ప్రారంభిస్తామని, ఆ తరువాత నవంబరు నెలలో నే ప్రారంభిస్తామని ఎన్నికలముందు పత్రికలలో ప్రకటించడం జరిగింది. దరిమిలా, నేను చీఫ్ ఇంజనీయరు కార్యాలయానికి వెళ్లి అసిస్టెంటు ఇంజనీయరును, డిప్యూటీ చీఫ్ ఇంజనీయరును కలుసుకుంటే అదింకా ప్లానింగ్ లోనే వున్నదని, అక్కడనుండి ఎస్టిమేట్సు వస్తే, దానికి ప్రభుత్వం డబ్బు శాంక్షన్ చేస్తే ప్రారంభించడమవుతుందని, మంత్రులతో చెప్పకోండి అని వారు చెప్పడం జరిగింది. ఈ ఏలేరు ప్రాజెక్టు నాలుగు తాలూకాలకు సంబంధించినది. మెట్ట తాలూకా అయిన ప్రత్తిపాడు, తుని తాలూకా, పెద్దాపురం తాలూకా పిఠాపురం తాలూకాలోని కొన్ని మెట్ట గ్రామాలకు యిది బాగా ఉపయోగ పడుతుంది. ఇది చాలా తక్కువ మొత్తంతో, ఎక్కువ ప్రాంతానికి ఉపయోగపడే ప్రాజెక్టు. 2 కోట్ల 80 లక్షల రూపాయలతో దీని నిర్మాణం జరుగుతుంది. ఇప్పటికే చాలా కాలయాపన అయిపోయింది. దయచేసి, వెంటనే ఎస్టిమేట్సు మొదలైనవి తెప్పించి వెంటనే పనిని కొనసాగించడానికి పూనుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

రౌతులపూడి ఫిర్కాలో అంపాడ రిజర్వాయరు అనే స్కీము వున్నది. ఇది లక్షాయిరవై వేల రూపాయిలతో జరిగే కార్యక్రమం ఇంజనీర్లనుపంపి ఎస్టిమేట్సుకూడ తయారుచేయించారు కాని, యింతవరకు అదిసూపరింటెండింగ్ ఇంజనీయరు కార్యాలయంనుండి బయటకు రావడంలేదు దాని విషయంలో కూడ ప్రభుత్వం తగు శ్రద్ధవహించి, వెనుకబడిన ప్రాంతానికి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను రౌతులపూడి ఏటికి అడ్డముగా ఒక డామ్ కట్టడానికి 50 వేల రూపాయలకు యిదివరకు ప్రభుత్వంవారు ఒక ఎస్టిమేట్స్ తయారుచేయించారు నాలుగైదు సంవత్సరాలైనప్పటికి, అది ఆ ఆఫీసునుండి యీ ఆఫీసుకు, యీ ఆఫీసునుండి ఆ ఆఫీసుకు వెళ్లడం తప్ప యింతవరకు పని ప్రారంభించలేదు. చిన్నచిన్న పెట్టుబడులతో ఎక్కువ ప్రాంతాలకు ఉపయోగపడే యిటువంటి కార్యక్రమాల విషయంలో ప్రభుత్వం అశ్రద్ధచేయడం సరికాదని మనవిజేస్తున్నాను. వీటివలన ప్రభుత్వం తనకు ఏమి చేస్తున్నదో ప్రజలకు బాగా అర్థమవుతుందని, కనుక ఆవిధంగా చేయవలసిందిగా ప్రభుత్వానికి మనవిజేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

*శ్రీ పేట బాపయ్య (తిరువూరు).— అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను బలపరుస్తున్నాను మంత్రిగారు తమ ప్రసంగములో మనం సాధించిన కార్యక్రమాలను, మన ఆశయాలను, మనకున్న యిబ్బందులను కూడ తెలుపుతూ తమ ప్రసంగాన్ని ముగించారు. వారి యిబ్బందులు కూడా సరిగా చెప్పినందుకు మనం వారిని అభినందించాలి. ఈ బడ్జెటులో వ్యవసాయ రంగానికి ప్రథమ స్థానాన్ని యిచ్చారు. మనది వ్యవసాయిక దేశం. దానికి ఎక్కువ కేటాయించవలసిన అవసరమున్నది. అదేప్రకారంగా ఆర్థికమంత్రిగారు కూడ చేశారు. అంతేగాక, ఈ సంవత్సరం వ్యవసాయోత్పత్తులలో కొంత

వెనుకంజపడిందని కూడ వారు చెప్పారు. దానికి ప్రతిపక్ష సభ్యులు 'అదిగో, ఆర్థికమంత్రిగారు కూడ ఒప్పుకున్నారు' అని పదే పదే అంటున్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడమేగాక, వ్యతిరేకంగాకూడ వుండడంవలన కొన్ని ప్రాంతాలలో కొంతవరకు కుంటుపడిన మాట నిజమేనని వారన్నారు. అది వాతావరణ పరిస్థితులయొక్క వ్యతిరేకతవలననేగాని, ప్రభుత్వంయొక్క లోపం వలన ఏమీ కాదు. వ్యవసాయ రంగములో ఏమైనా అభివృద్ధి జరిగిందా ? అంటే—'లేదు' అని చెబుతుండడం చాలా విచారకరం. స్వాతంత్ర్య సంపాదన అనంతరం వ్యవసాయ రంగములో మన దేశం చాలా అభివృద్ధిని సాధించినది ప్రభుత్వం అనేకరకాలైన వ్యవసాయ పనిముట్లు, మొదలైనవి సరఫరాచేస్తూ సహాయం చేస్తున్నది ఎరువులు సరఫరా చేస్తున్నారు. అయితే ఎరువులు సంపూర్ణంగా చేస్తున్నారా, 90 రూపాయలు పెట్టి బ్లాకుమార్కెట్‌లో కొనుక్కొనవలసి వస్తున్నది అని చెప్పారు నిజమే. కొన్ని లోపాలు వున్నాయి. ప్రభుత్వం కూడ అనేకవిధాలుగా ప్రయత్నం చేస్తున్నది. లోపాలు క్రమేపి తొలగించుకొనడానికి సాధ్యమవుతుంది. ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ ఎంతసేపూ లోపాలు మాత్రమే చెప్పారుగాని, మనం సాధించుకున్న వాటినిగూర్చి చెప్పకపోవడం మాత్రం చాలా విచారకరం. లోపాలు వున్నమాట నిజమే. 200 సంవత్సరాలు మనం బానిసత్వంలో గడిపాము. మనది ఎంతో వెనుకబడిన దేశం. నెమ్మదిగా అభివృద్ధిని సాధించుకొనవలసి వుంటుంది. ఒక్కసారి అది సాధ్యం కాదు. అనేక విషయాలలో ప్రభుత్వం ముందంజవేసి నడుస్తున్నది. శ్రీ నాగిరెడ్డిగారు మాట్లాడుతూ యితర రాష్ట్రాలతో మన రాష్ట్రాన్ని పోల్చి మనం చాలా వెనుకబడి వున్నాం, వెనుకబడివున్నాం అని చెప్పారు. అయితే మనం ముందుకుపోయిన విషయాలు మాత్రం వారు చెప్పలేదు. తక్కిన రాష్ట్రాలకంటె ముందుగా మనం మన రాష్ట్రంలో అధికార వికేంద్రీకరణ కార్యక్రమాన్ని అమలు జరుపుకుంటున్నాం. గ్రామ పంచాయితీలు, సమితులు, జిల్లా పరిషత్తులు ఏర్పాటుచేసి ప్రజా ప్రతినిధుల చేతిలోకి అధికారాన్ని యిచ్చి ప్రజలే తమ అభివృద్ధికి తాము కృషిచేసే అవకాశం మొట్టమొదట అన్ని రాష్ట్రాలకంటె ముందు మన రాష్ట్రంలో మనం చేసుకున్నాం. ఇతర రాష్ట్రాలు యీ విషయంలో మనలను ఆదర్శంగా వుంచుకొని వ్యవహరిస్తున్నది. వారంతా మన రాష్ట్రాన్ని అభినందిస్తున్నారుకూడ అంతేగాక, మన ప్రభుత్వం ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య కార్యక్రమాన్ని అమలుజరుపుతున్నది. ఇది విద్యాభివృద్ధికి చాలా తోడ్పడుతుంది. మైనింగ్ కార్పొరేషన్, ఇండస్ట్రియల్ కార్పొరేషన్, ఫినాన్షియల్ కార్పొరేషన్ మొదలగు అభివృద్ధికరమైన సంస్థలను ఏర్పాటు చేసుకుంటున్నాం. ఈ విషయాలేవీ వారు చెప్పలేదు. కేవలం విమర్శ కొరకు మాట్లాడటం మంచిదికాదు. ఒక్కసారి అభివృద్ధి సాధించడం ఎప్పుడూ సాధ్యం కాదనే విషయం మనం మరచిపోకూడదు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చెప్పవలసిన అగత్యం మనపై వుంది.

లాండ్ రెవిన్యూ పెంచుతూ తీసుకువచ్చిన బిల్లుపై ఎన్నో రకాలైన విమర్శలు చేశారు. ఒకవైపున ప్లానులు వగైరాలు సక్రమంగా జరగవలెనంటారు అవన్నీ సరిగా జరగాలంటే పన్నులు వేసుకోవాలి పన్నులు లేకుండా ఎట్లా చేయగలం? అభివృద్ధి కావాలంటే పన్నులు తప్పకుండా వేసుకోవాలి స్వతంత్రం వచ్చి 14 సంవత్సరాలయినా, రైతు ఏమీ అభివృద్ధి చెందలేదు అని విమర్శ చేశారు అది చాల విచారకరమైన విషయం నిజంగా రైతు అభివృద్ధి కాలేదా? ఈనాడు మెట్టగ్రామాలలో కూడ రైతు ఎంతో అభివృద్ధి లోనికి వచ్చాడు. కొత్తరకం వ్యవసాయం కార్యక్రమాలు చేపట్టి పంటలు ఎక్కువ పండిస్తున్నారు శిస్తు డబ్బులు తప్ప మరేమీ ఖర్చులు లేకుండా డెల్టా గ్రామాలలో ఎకరానికి 18, 20 బస్తాల కౌలుకు యిస్తున్నారు. దీనినిబట్టి వ్యవసాయం అభివృద్ధి అయిందంటారా, లేదంటారా? డెల్టాలలోనేకాదు, మెట్ట ప్రాంతాలలో కూడ కాస్తో, కూస్తో అభివృద్ధి వున్నది కాని లేకపోలేదు. అభివృద్ధి జరగలేదని చెప్పడం మాత్రం విచారకరం నా నియోజకవర్గంలో బంజరు భూముల పంపకం జరుగుతోంది పేదవారికి, హరిజనులకూ భూములు యివ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశం. అది చాల మంచి వుద్దేశము. ఈ సంవత్సరం బంజరు భూముల పంపకం త్వరగా జరగాలని ప్రత్యేక స్టాఫ్‌ను వేశారు ఆ స్టాఫ్ మొన్నటివరకు పనిచేసింది జూన్ నెలాఖరుతో వారిని తొలగిస్తారని అంటున్నారు ఇంతవరకు పంపకం సాంతం పూర్తికాలేదు. కొన్నిచోట్ల మాత్రమే పూర్తి అయింది, పట్టాలు యిచ్చారు. అన్నిచోట్లా యింకా పూర్తికాలేదు అందువల్ల, ఈ స్టాఫ్‌ను యింకా కొంత కాలం వుంచి, ఆ పని పూర్తిచేయాలని కోరుతున్నాను యీ కార్యక్రమాన్ని ఇదివరకువలె తహశీల్దారులకు, రెవిన్యూ ఇన్‌స్పెక్టరులకూ అప్పజెప్పితే జాప్యం జరుగుతుంది. జాప్యం లేకుండా చేయాలంటే యింకా రెండు మూడు నెలలపాటు యీ ప్రత్యేక సిబ్బంది గడువును పెంచి, యీ పని పూర్తి అయ్యేటట్లు చూడవలసినదని కోరుతున్నాను జమీందారీ ప్రాంతంలో సెటిల్మెంట్సు ఎప్పుడో జరిగాయి అందులో అనేక అవకతవకలు జరిగాయి. చిత్తు పట్టాలు యిచ్చారు. సెటిల్మెంటు సమయంలో రైతులకు తెలియకుండా సర్వే మున్నగు వ్యవహారాలు జరిగాయి. అప్పుడు రేట్లుకూడ నిర్ణయించారు. చాల ఫర్టయిల్ భూములకు తక్కువరేటు, ఎందుకూ పనికిరాని భూములకు ఎక్కువరేటు నిర్ణయించడం జరిగింది. అది ఎట్లా జరిగిందో తెలియదు ఒక ఫర్టయిల్ భూమికి తక్కువరేటు, దానికి ఒక ఫర్లాంగు దూరంలో వున్న ఊసరవిల్లి క్షేత్రానికి ఎక్కువరేటు ఎట్లా నిర్ణయించారో యిప్పుడు చెప్పడం కష్టం ఒక రైతుకు పది ఎకరాలుంటే, ఆ సర్వే నంబరులో 13 ఎకరాలుంటే - అదనంగా యున్న భూమిని ఆ రైతుకు కలిపి రైతుకు 13 ఎకరాలకు పట్టా యిచ్చారు, కొన్నిచోట్ల విడగొట్టి ఆ జాస్తి భూమిని బంజరు భూములుగా చేశారు. అనేక రకాలైన అవకతవకలు జరిగాయి. సక్రమంగా న్యాయంగా జరిగిందా లేదా అనేది చూచి అన్యాయం జరిగినవారికి న్యాయం కల్పించవలసి

గాను ప్రతి జిల్లాకు ఏ స్పెషలు ఆఫీసరునో వేసి యీ అవకతవకలు సరిచేయిం చాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*శ్రీ పి. శేషావతారం (నరసాపురం) :— అధ్యక్షా, ఈనాటి బడ్జటును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను ఈ సందర్భంలోనే కొన్ని ప్రధానమైన అంశములను ప్రభుత్వదృష్టికి తేసంకల్పించాను. గోదావరి డెల్టా ప్రాంతాలు ధాన్యాగారాలని, ఆంధ్రదేశంలోని హెచ్చు భాగానికి భోజనం పెట్టేవిగా వున్నాయనీ అందరం చూచి గర్విస్తున్నాము. కాని ఏనాడో కట్టినటువంటి ఆనకట్టయొక్క పరిస్థితి ఆవిధంగానే వుండడం, దాని ప్రమాణానికి మించిన పరి స్థితిలో యీనాటికీ పనిచేస్తూ వుండడంవలన దానిని పునర్నిర్మాణం చేయవలసిన అవసరం వున్నది ఆయకట్టు పెరగడంవల్ల నైతేనేమి, ఆ ప్రాంతంలో రెండవ పంటకు నీరు పూర్తిగా సరఫరా చేయవలసిన అవసరాలు ఏర్పడడంవల్ల నైతే నేమి ఆ ఆనకట్ట తలుపులు 6 అంగుళాలు ఎత్తు చేయవలసి వుంటుందని, 3 కోట్ల రూపాయలతో ఆ సదుపాయం జరుగుతుందని గతములో అసలు, ప్రయత్నించడం జరిగింది. కాని ఇరిగేషను శాఖామాత్యులు ఆ తలుపులు ఎత్తు చేయాలనే ఆలో చన విరమించబడిందని యీ సమావేశంలోనే ఒక ప్రశ్నకు సమాధానంగా యిచ్చారు. ఇది గోదావరి డెల్టాలోని వారందరికీ చాల ఆందోళనకరమైన విషయం. దీనిని సరైన పరిస్థితిలోకి తేవాలంటే - 16 కోట్ల రూపాయల ఖర్చుతో అక్కడ బారేజి నిర్మాణం జరిగితే ఆ ప్రాంతాలన్నిటికి కూడ రెండవ పంటకు కూడ పూర్తి నీటి సదుపాయం ఏర్పడుతుంది. లోకలైజేషను స్కీమువల్ల వచ్చే అసంతృప్తికరమైన పరిస్థితులు పూర్తిగా సర్దుబాటు కావడానికి అవకాశం ఏర్పడు తుంది. కావలసినంత ఉత్పత్తి పెరగడానికి కూడ అవకాశం ఏర్పడుతుంది ఆ బారేజికి కాబోయే 16 కోట్ల రూపాయలలోను సుమారు 4 కోట్ల రూపాయల వరకు అక్కడవుండే ప్రజలు తమంత తాముగా యివ్వడానికి అనుకూలంగా వున్నారు. గతములో తలుపులు ఎత్తుచేయడానికి మూడుకోట్లు అవుతుందనేది ప్రభుత్వ ఉద్దేశంలో వున్నది. ఆ మొత్తమును జతచేసి, మరొక పదికోట్ల రూపా యలు కేంద్రప్రభుత్వం నుంచి తెచ్చుకోగలిగితే 16 కోట్ల రూపాయలతో యీ బారేజి నిర్మాణం చేసుకోడానికి అవకాశం ఏర్పడుతుంది. అప్పుచేసినా, పప్పుచేసినా - యీ నాడు ఉత్పత్తి నధికం చేయడానికి యిది ఒక ప్రముఖమైన సాధనము. ఇది రెమ్యూనరేటివ్ ఎఫర్ట్ కనుక ప్రభుత్వం శ్రద్ధతీసుకొని బారేజి నిర్మాణానికి పూనుకొంటుందని ఆశిస్తున్నాను.

ఈమధ్యన కొవ్వాడ, తమ్మిలేరు, ఎర్రకాలవ - యీ పథకాలన్నిటికీ కూడ శంఖుస్థాపనలు జరిగాయి. వీటికి బడ్జెటులో అలాట్‌మెంట్స్ లేనందుకు విచారపడవలసి వస్తోంది ప్రభుత్వంవారు వీటిని సత్వరమే తీసుకొని పూర్తిచేస్తా రని ఆశిస్తున్నాను.

బస్సులను జాతీయం చేశారు. ముఖ్యంగా మా పశ్చిమ గోదావరిజిల్లా మాన్సాపురు నియోజకవర్గ ప్రాంతంలో బస్సుల నడక, ప్రయాణీకుల సౌకర్యాల

స్థితి చూచినట్లయితే ఎంత అధ్వాన్న పరిస్థితులు వున్నాయో తెలుస్తుంది. ఇదివరకువున్న సౌకర్యాలను మరో రూపంలో ఊడదీసేసుకున్నామా అనే అనుమానం కలుగుతోంది ప్రజలు యీ విషయంలో ప్రభుత్వంమీద తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. నర్సాపురం బస్సుడిపోలో 38 బస్సులు వున్నాయి. అందులో 14 బస్సులు గత 5, 6 నెలలనుంచి మూలపడి షెడ్డులో వున్నాయి. అందులో నిత్యం 7, 8 బస్సులు చెడిపోతూ వుంటాయి, ఆగిపోతూ వుంటాయి మిగిలేవి 15, 16 బస్సులు వర్షాకాలంలో చినుకులు పడితే ప్రయాణీకులకు రక్షణలేని పరిస్థితి వున్నది ఎక్కడైనా చిన్నమరమ్మతు వస్తే దాని parts కోసం ఏలూరుకాని హైదరాబాదు కాని spare parts దొరకక పోవడం వల్ల చాలా అసౌకర్యంగా ఉంటున్నది అలా మూలపడినవి, బాగుపడనివి కూడా ఉన్నాయి. వందలాది ప్రయాణీకులు ఎండాకాలంలో బస్సు స్టాండులలో, పెళ్లిళ్ల సీజన్‌లో ఎంతబాధ అనుభవించారో వేరే చెప్ప నక్కరలేదు. నరసాపురంనుంచి పాలకొల్లు ఆరుమైళ్ల దూరం 30 నయాపైసలు చార్జి మామూలుగా అర్థగంటలో ప్రయాణం పూర్తికావలసిన దూరం ఇప్పుడు ఆ ప్రయాణం చేయాలంటే ఒక పూట పైచిలుకు పడుతోంది రిక్షాపై వెడదామంటే వాళ్లు రు 2-4-0 వరకు అడుగుతున్నారు ఈ పరిస్థితులలో బస్సు దొరకడం మామూలుగా కాస్త తలఎత్తుకుని తిరిగి నోరున్న మాబోటివారికే కష్టంగా వుంటే, తూర్పుగోదావరి జిల్లానుంచి వచ్చేవారు, ఆఫీసులకు, కచేరికి పని ఉండి వచ్చేవారి పరిస్థితి చూస్తే చాలా దుర్భరంగా ఉంది దీనికి పూర్తిగా radical treatment చేసి వెనువెంటనే సత్వర చర్యలు తీసుకొనకపోతే చాలా కష్టం. పెండ్లి ముహూర్తాలు బస్సులలో దాటిపోయిన దృష్టాంతాలున్నాయి. కోర్టు వాయిదాలు దాటిపోయిన వారనేకమంది ఉన్నారు ప్రయాణం అంటే బాధపడే పరిస్థితులు ఈనాడు ఉన్నాయి ప్రయాణ సౌకర్యాలు స్థంభించి పోయిన పరిస్థితులున్నాయి. ఇవన్నీ ప్రభుత్వం గుర్తించి సర్దుబాటు చేసుకోవాలి. ఆర్ టి. సి. బస్సులు నడిచే అన్నిచోట్ల ఈవిధంగా ఉంది. యుద్ధం రోజులలో ఎలాంటి చర్యలు తీసుకుంటామో ఆవిధంగా సత్వరమైన చర్యలు తీసుకుని rectify చేయవలసిన అవసరం ఉంది. ఇందుకు కేటాయించిన ధనాన్ని సద్వినియోగం చేయాలని కోరుతున్నాను. ఇల పకుర్రు-సిద్ధాంతం వద్ద ఈమధ్య వంతెన కడుతున్నారు. ఇల పకుర్రునుంచి సిద్ధాంతం వరకు రోడ్డును హైవేస్‌వారు తీసుకోవాలని చాలా కాలంనుంచి 10, 15 సంవత్సరాలనుంచి, కోరుతూ వస్తున్నాము. దీనిపై ఎస్టిమేట్సు జరిగాయి కాని దానిపై ఎట్టి చర్య ప్రభుత్వంనుంచి రాలేదు. దీనిని గుర్తుపెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. నరసాపురం నుంచి వేములదీవి వరకు 5 మైళ్ళ 4 ఫర్లాంగుల రోడ్డు వేయడానికి ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు పంపుకోవడం జరిగింది. అక్కడి నాలుగైదు గ్రామాలలోని మత్స్య పారిశ్రామికులు రోజూ చాలా ఖరీదైన సరుకును నరసాపురం మార్కెటులో అమ్ముడానికి ఆరుమైళ దూరంనుంచి పెద్ద గంపలను నెత్తిపై పెట్టుకుని

వస్తూంటారు. స్త్రీలుకూడా అంత బరువుతో వర్షంతో బాడిలో బందలో అవస్థలు పడుతూ వస్తూంటే మార్గ సౌకర్యం లేకపోవడం న్యాయంకాదు. ఆహారం తరువాత రెండవ ఆహారంగా ఉంటూ ఎక్కువ విలువకలిగి export కు వీలైన చేపల పరిశ్రమను వృద్ధిచేయాలని అనుకుంటున్నాము తద్రీత్యా ఫిషరీస్ డైరక్టరు గారు హైవేస్ వారిని తీసుకోవాలని కోరడం, రికమెండు చేయడం జరిగింది. కాని ఇంతవరకు బడ్జెటులో లేకపోవడం విచారించ తగిన విషయం. ఒక్క విషయం చెప్పి ముగిస్తాను. భూములపై అదనంగా వేయదలచుకున్న పన్ను విషయంలో ఒక్క సూచన చేస్తాను అయిదెకరాల లోపు భూమి ఉండే వారిపై పరకమైన పన్నులు భారం పడకుండా వుంటే చిన్నతరగతి వారికి అధిక భారం లేకుండా సౌలభ్యంగా ఉంటుంది ఈసూచనను సెలక్టు కమిటీ స్టేజ్‌లోనైనా గమనించి పన్నుల హెచ్చింపు విషయమై ప్రజలలో వుంటున్న ఆందోళన దృష్ట్యా ఈ పదుపాయం చేయాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంలో కోరుతున్నాను నరసాపురంలో ఎప్పడో పూర్వం డచ్ వారు పరిపాలన చేసేకాలం నుండి ఓడరేవు ఉంది అందుకు చిహ్నాలు ఉన్నాయి ఆ ఓడరేవును మైనర్ పోర్టుగా కూడా ఈరోజువరకు treat చేయకుండా ఉన్నారు పోర్టు డెవలప్‌మెంట్ బోర్డు మీటింగ్ జరిగింది మైనర్ పోర్ట్‌గా ఎజెండాలోనికి రాకుండా పోయింది ఆప్రాంతంలో ఎంతో export కావలిసిన material ఉంది కొబ్బరి, ధాన్యం ఉంది. పరిశ్రమలున్నాయి వ్యవసాయ పరికరాలకు సంబంధించి, బీడీఆకు వచ్చే అవకాశం ఉంది Iron ore వచ్చే అవకాశం ఉంది పంచదార ఫ్యాక్టరీలున్నాయి ఆ ఓడరేవును అభివృద్ధిని చేస్తే ఈ ఎగుమతులన్నింటికి అవకాశం ఉంటుంది. అందుకే ఆఓడరేవు అభివృద్ధి విషయమై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

Sri P Anthony Reddy (Ananthapur) ·— Mr Spe'ker, Sir, I heartily support the Budget presented by the Finance Minister The Deputy Leader of the Opposition enumerated a litany of omissions mad^ by the Government and then he accused the Government saying that the progress was very slow But he did not tell us whether the lack of progress was due to neglect on the part of the Government or due to lack of certain things on which the Government had no control at all Now-a-days the w' ole country is short of money. Our financial resources are poor. We are taking every step by which we can a' gment the resources Secondly, we are handicapped for lack of iron, cement and similar material Under these circumstances, can any Government do good progress? It is impossible. Suppressing certain facts which are beyond the control of the Government and accuse the Government that it has not done this or that, is not fair Therefore, if on the other hand, the critic of the Government had shown us the ways by which we could augment our financial resources, by which we could get more iron and steel and by which we could get lot of cement, I am sure, our Government would have been quite happy, would have been grateful to him and would have mplemented his sugges tions. He did not offer any suggestions bu

simply criticised the Government This is nothing but mere exaggeration.

I would like to congratulate the Government, especially for tackling the problems in the drought-affected areas of the State As a matter of fact during the last four years certain parts of the State have been affected by famine conditions In Anantapur District for which I am a witness, I have to congratulate the Government as well as the officials for the prompt action the Government have taken As soon as the Government came to know that famine conditions were existing, famine works were started immediately wherever the agricultural labourers without work they were supplied enough of food grains immediately and as quickly as possible and thus reduced the strain of the famine conditions of the people For these things I congratulate the Government as well as the officials.

I would like to congratulate the Government for one or two schemes they have formulated. The first thing I appreciate is that the Government has decided to take the responsibility of educating really brilliant pupils who are handicapped economically and for which also I congratulate the Government In our country educational concessions are given mainly on the basis of caste This is rather a sorry state of affair We have got scheduled caste and Backward Class lists I have no complaint against the Scheduled Caste and other Backward Classes The Harijans and Girijans are backward economically and socially and to a great extent the most exploited castes in our country. It is rather deplorable that any one can spuriously get his name included in a particular list of backward classes If a Brahmin says he is a Nayi Brahmin, he becomes a member of backward class. In the same manner, if a Kapu says he is a Konda Kapu, he can be included in the list of backward classes There are many rich people even in these Backward Classes On production of certificate saying that their incomes are below a certain limit, they are made eligible for educational concessions. I therefore request the Government, in view of all these things, to scrap the Backward Class tists and if there are people who are really backward and who are oncluded in Backward class lists they may be given benefits of educaional concessions and people who do not deserve should not, under any circumstancess, make themselves eligible by using some name or other for these educational concessions. If that is done, I think things will be more equitable and more fair.

Next Sir, I would like to thank the Government for introducing the old age pension scheme A few months back, the Government felt that destitute old men and women should be given some pension and they fixed the age limit at 70 years but now they have reduced it to 65 years. I am very grateful to them but I only wish that this scheme is made Statewide so that all the destitute old people may get the benefit of these pensions.

The third point for which I have to congratulate the Government is for having taken a decision that no village should go without a

drinking water well There are lots of villages in Rayalaseema districts where the villagers have to go from 3 to 5 miles to get drinking water and during the rainy season they drink water pooled in ponds which is most unhealthy and often they are victims of Guineaworm and other diseases More than a crore of rupees has been provided for which the Government deserves congratulations.

I would like to make a few suggestions with regard to the drught affected areas Certain parts of the State are habitually drought affected and the people there depend on the vagaries of the monsoon I feel that the Government is not tackling this problem properly They have not given serious thought to this problem First they must find out the method by which the rain water that falls on the soil is conserved for which I find only one method *i.e.*, contour bunding for soil conservation Firstly soil is preserved and secondly water is conserved to increase the subsoil water. The Government have launched this scheme, but I wish they put it in a more intensive way so that the drought affected areas may have the advantage of this contour bunding.

Secondly the Government have started the method of giving subsidies for irrigation wells This is also very commendable I wish that the Government allots more funds ans increases the number of wells so that the ryot may not depend on the vagaries of the monsoon

I would like to bring to the notice of the Government one point for which we have been agitating for the last 4 or 5 years and that is deepening of the wells The people are agitating that they should be supplied with drills for deepening the wells. The Government have not taken this point seriously into their head If every Panchayat Samithi is supplied with a drill even by giving them a loan, I am sure this problem could be tackled to a great extent Another requirement to deepen the well is rock-blasting units Somehow or other we do not have the rock-blasting units Why not the State Government write to the Government of India that these rock-blasting units which are lying idle with the Military are supplied to the ryots whereby the people can get more water by blasting the rocks? If you want to better the lot of the ryots in these drought affected areas, they must be supplied with cheap power. Unfortunately the allotment for supply of electricity is very little and if this state of affairs is allowed to go on, there is no salvation for people who are living in these drought affected areas. Thank you, Sir.

*శ్రీ ఎల్. లక్ష్మణదాసు పాతపట్నం — అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన యీ బడ్జెను నేను బలపరుస్తూ కొన్ని సూచనలు మాత్రం చేస్తున్నాను. మనం అనేక పన్నులు వేసుకొని వస్తున్నాం. గత పది సంవత్సరాలనుంచి 100 కోట్లపైన బడ్జెటును తీసుకొని వచ్చాం. పన్నులు వేయడం లేకుండా పరిపాలన సాగిడం సాధ్యంకాదు కాని పన్నులు వేసేటప్పుడు భరించేవారు ఎంతవరకు మోయగలరనే విషయంకూడా చూసుకోవాలి. ఈమధ్య నేను కొంతమంది ఆర్థిక శాస్త్రవేత్తలతో మాటలాడినప్పుడు మూడవ పంచవర్ష ప్రణాళికలో

క్రొత్త పన్నులు వేయకుండా మనకు కావలసిన ధనాన్ని సంపాదించుకొని దేశాన్ని అభివృద్ధి చేసుకోడానికి అవకాశాలు ఉన్నాయి ప్రభుత్వానికి ధైర్యం ఉండాలని చెప్పారు. ఈనాడు దేశంలోఉన్న బంగారాన్ని control చేసుకునే పద్ధతికి ప్రభుత్వం పూనుకుంటే బంగారం యింతకన్న హెచ్చు ఉండకూడదని limit పెడితే క్రొత్తపన్ను వేయకుండా ఆ బంగారంతో దేశానికి కావలసిన ధనాన్ని సేకరించుకొని దేశాన్ని అభివృద్ధి చేసుకోవచ్చునని చాలమంది సూచనలు చేశారు. ఆ విషయం మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీర్ఘంగా ఆలోచించాలని కోరుతున్నాను. తరువాత నేడు రైతుల విషయంలో ఒక దురభిప్రాయం ఉంది. అది ప్రభుత్వంలో వచ్చిందేమో అనుకుంటాను ధరలు పెరిగినవి రైతుల పరిస్థితి బాగుందనే అపోహ వచ్చింది. నేను గత రెండు సంవత్సరాలనుంచి బడ్జెటు సమావేశాలలో చెబుతున్నాను. అటువంటివి రాకుండా చూసుకొనడానికి ప్రభుత్వం వెంటనే పూర్వం కుమారప్ప కమిటీని వేసిన మాదిరిగా యీ పది సంవత్సరాలలో రైతుల ఆర్థిక పరిస్థితి ఎంతవరకు బాగుపడిందని పరిశీలన చేయడానికి ఒక కమిటీని వేసి తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారు యిచ్చిన statement చూస్తే చాల సంతోషం కలిగింది. ముఖ్యమంత్రిగారు రైతుగా రైతు ప్రతినిధిగా ధైర్యసాహసాలతో యిచ్చారు. "నాలాంటి పలుకుబడి గలవానికి, ఆలిండియా కాంగ్రెసు ప్రెసిడెంటుకి, ఒక అప్పుకోసం దరఖాస్తు పెట్టుకుంటే ఆరుమాసాలు పడితే సామాన్యమైన రైతుగతి ఏమిటి ?" అని వారు యిచ్చిన స్టేటుమెంటునుబట్టి ఆయన రైతాంగానికి నాయకత్వం వహించవలసిన వారని తెలుతోంది. ఆయనకు నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను అటువంటి పరిస్థితులలో రైతుయొక్క ఆర్థిక పరిస్థితి ఏమిటి ? దేశానికి డబ్బు కావాలంటే పన్నులు వేసుకోవడంలో తప్పులేదు. ప్రభుత్వం చేస్తున్న industrial development వల్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి. మా ప్రాంతంలో ఆముదాలవలస అనే చిన్నగ్రామంలో యిదివరకు ఎకరం భూమి 50 రూపాయిలకు దొరికేది. యిప్పుడు ఎకరం 10 వేల రూపాయలకు కూడా దొరకడంలేదు అటువంటి ధనాన్ని extra గా వచ్చిన ధనంలో సగమైనా తీసుకొనడానికి పట్టణాలలో ఎందుకు ప్రభుత్వం ప్రయత్నం చేయకూడదని ప్రశ్నిస్తున్నాను. పట్టణాలలో నోరున్న వారున్నారు. పత్రికలున్నాయి. వాటిద్వారా ప్రభుత్వంపైన ఒత్తిడి తెస్తారు ఆ విధముగా పట్టణాలలో అధిక లాభాలపై పన్నులువేస్తే ఒకేసారి పదికోట్లు రాకపోవచ్చు కాని మనకు కావలసిన ధనంలో కొంతవస్తుంది ఆ విధముగా పట్టణాలలో పన్నులు వేసుకోవచ్చు. తరువాత సేల్సుటాక్సులో ఎంతో leakage ఉందనీ దానిని అరికడితే కనీసం 20 కోట్ల రూపాయలు వస్తుందని నిపుణులైన ప్రొఫెసర్ ఉపద్రష్టగారు మనకు చెప్పారు. ఎందుకు దానిని పరిశీలన చేయకూడదు ? ఎక్కడ ఈ leakage ఉన్నది ? ఏ విధముగా మనము వసూలు చేసుకోవచ్చును. ఇవన్నీ చేసిన తరువాత ఇంకా ప్రభుత్వానికి డబ్బు చాలకపోతే రు. 45 కోట్లు కాదు, 100 కోట్లు రూపాయలైన వసూలు చేయవచ్చు. 30 కోట్ల రూపాయలతో 1952 లో మన బడ్జెటు ఆరంభ

మయినది. ఇవాళ 100 కోట్ల రూపాయలతో ఇక్కడ బడ్జెటు ప్రవేశపెట్టుకొంటున్నాము. 200 కోట్ల రూపాయలయినా సంపాదించుకోవచ్చు. ప్రజల ఆర్థిక పరిస్థితి బాగుపడిన తరువాత రాబడిలో ఇంతపన్ను వేస్తున్నామని అన్నా ప్రజలు ఇవ్వడానికి సిద్ధముగా వుంటారు అలా చేసిననాడు దేశములోని ప్రజలు చాల సంతోషిస్తారు ఇప్పుడు మనము అభివృద్ధి కార్యక్రమాలు సాధించలేదని కాదు. ప్రపంచములోని ఏ రాజ్యముకూడ స్వతంత్రము వచ్చిన 10 సంవత్సరాలలో మనము సాధించినంత అభివృద్ధిని సాధించలేదు. అందుకు కాంగ్రెసు ప్రభుత్వము, కాంగ్రెసు వాదులు ఎంతయినా గర్వపడవలసిన అవసరమున్నది. కాని ఎక్కడ అన్యాయము వుంది అనేది మనము పరిశీలన చేసుకోవాలి మనకు రావలసిన 15 కోట్ల రూపాయల రాబడి పోతున్నదే. అది ఎందుకు సంపాదించకూడదు? ఈ విషయాలన్నింటిని పరిశీలన చేయడానికి ఒక కమిటీని వేయాలని ఆర్థిక మంత్రిగారిని హృదయ పూర్వకముగా కోరుతున్నాను భూమి మీద పన్ను ధైర్యముగా వసూలు చేసుకొంటున్నాము 2 కోట్ల రూపాయలు బకాయాలు వసూలు చేసుకొన్నాము ఇప్పుడు ఒక్క కానికూడ రైతు దగ్గర వుండదు. అదే విధముగా sales tax, income tax కోటాను కోట్ల రూపాయలు కనుపించకుండా పోతూ వుందే దివాలా ఎత్తి ఇంకొక రూపముగా లక్షల రూపాయలతో వ్యాపారము పెట్టి తప్పించుకొని తిరుగుతూ వుండేవారిని ఏమీ చేయలేకపోతున్నామే! రైతు ఎక్కడకు పోతాడు? వారికి వున్న పొలాన్ని అమ్ముకొని ఎక్కడకు పోలేడుకదా కాబట్టి ఇతరులనుంచి ప్రభుత్వానికి రావలసి డబ్బును వసూలు చేయడానికి శ్రద్ధతీసుకోవాలి. Administrative reforms కావాలని గత 2, 3 సంవత్సరాలనుంచి పోరాడినాము ఆర్థిక శాఖా మంత్రిగారు దానికి సమాధానమిస్తూ ఒక కమిటీని వేశామని చెప్పారు అలా కమిటీని వేశారు ప్రజలు పెట్టే petitions మీద ఏమి జరుగుతున్నది. ప్రజలకు వేగముగా తెలియచేయాలని కోరుతున్నాను. ఇన్ని రోజులలో ఈ petitions ను అంగీకరిస్తాము. ఇన్ని రోజులవరకు అంగీకరించము అనే విధముగా ప్రజలకు తెలియచేయడానికి ఏమైన మార్గము వుంటే అది చేయాలనే ఉద్దేశముతో administration లో reforms కావాలని కోరినాము. కాబట్టి ఈ విషయము యోచన చేయాలి. శ్రీకాకుళం విశాఖపట్టణము జిల్లాలలో జమీందారీ, ఇనాందారీ ప్రాంతము హెచ్చు. గత 10 సంవత్సరాలుగా యీనాం గ్రామాలలో మైనరు ఇరిగేషను పైన ఒక్క కాని కూడ ఖర్చుపెట్టలేదు. మైనరు ఇరిగేషను చెరువులన్నీ పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు ఇచ్చేముందు repairs చేసి, సరియైన స్థితిలో పెట్టి తరువాత maintain చేయండని ఇస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాము అని ఇరిగేషన్ మంత్రి ఎ. సి సుబ్బారెడ్డిగారు శ్రీకాకుళం Conference లో చెప్పినందుకు చాల సంతోషం. ఇది చేస్తే ప్రభుత్వము ఎన్ని పన్నులు వేసినా ఇవ్వడానికి ప్రజలు సిద్ధముగా వుంటారు. వారి యొక్క కృతజ్ఞతను తెలుపుకొంటారు. Irrigation sources అన్నింటిని P. W. D. ద్వారా బాగు చేసిన తరువాత సమితులకు, పరిషత్తులకు ఇవ్వండి. అప్పుడు ఎవ్వరికి ఇచ్చినా

maintain చేసుకోడానికి అవకాశముగా వుంటుంది గత 10 సంవత్సరాలనుంచి చెరువులు repairs కాక ఇంకొక రూపము దాలుస్తున్నది నీరు లేదు. ఇప్పుడు వేస్తున్న పన్నుతో 15, 20 రూపాయలు కట్టుకోవలసి వస్తుంది వారికి ఏమి జవాబు చెప్పుకోవాలని అడుగుతున్నాను మైనరు ఇరిగేషన్ యొక్క మరమ్మత్తుల బాధ్యత ప్రభుత్వమే తీసుకొంటుంది ప్రభుత్వమే పూనుకొని repairs చేయిస్తామని హామీ ఇస్తే కృతజ్ఞతాభివందనాలే కాదు, శాశ్వతముగా బాగు పడడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను. సర్వే సెటిల్‌మెంటు విషయము మిత్రులు చెప్పారు మా జిల్లా జమీందారీ ఏరియా సర్వే సెటిల్‌మెంటు అయినది 3 ఎకరాలు వున్నవారికి 8 ఎకరాలని, 8 ఎకరాలున్న వారికి 3 ఎకరాలని వ్రాయడము జరిగింది ఒరిస్సా సరిహద్దులోని కొన్ని గ్రామాలు వున్నవి అవి పర్లాకిమిడి జమీందారీ ఏరియాక్రింద వున్నవి. ఆ గ్రామాలకుఅక్కడ నుంచి నీటి వాగులుండేవి, పంటలు పండేవి రు 20 లు దస్తు కట్టుకుంటున్నారు. సర్వే సెటిల్‌మెంటు అయిన తరువాత ఆ నీటి మీద మనకు హక్కు లేదు కాబట్టి ఆ భూములను dry lands గా మార్చివేశామని అన్నారు. వందల సంవత్సరాల నుంచి మనకు వుంటున్న హక్కును ఏ విధముగా కాపాడు కోవాలనే ఉద్దేశముతో ప్రయత్నము చేయాలని కోరుతున్నాను. సర్వే సెటిల్‌మెంటులో అవక తవకలు లేకుండా చూడాలని కోరుతున్నాను నా నియోజక వర్గములో జమీందారీ ఏరియా వున్నపుడే 50 మైళ్ల రోడ్డు వేయించారు. క్రిందటిసారి సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా మా తాలూకా ఆఫీసుకు foundation stone వేయడానికి వచ్చినపుడు చూశారు వెంటనే ఆ రోడ్డును Highways క్రిందకు తీసుకొనడము న్యాయము అని అక్కడి ఇంజనీరుతో చెప్పారు దురదృష్టవశాత్తు ఆ కార్యక్రమము సాగలేదు పరిషత్తులకు ఈ రోడ్లను అప్ప చెప్పాము కాని వారు అక్కర లేదని అన్నారని చెప్పారు. సమితులకు ఇస్తాము అని అంటే వారు అక్కర లేదని అన్నారు. మరొక సారి ప్రార్థిస్తున్నాను ఈ 50 మైళ్ల రోడ్డును repair చేయించాలని కోరుతున్నాను. తరువాత మా తాలూకాలో 2 గ్రామాలకు మాత్రమే electricity ఇచ్చారు. టెక్కలి మా తాలూకా Headquarters దానికి కూడా line sanction చేయించ వలసినదని కోరుతున్నాను. పరిషత్తుల, సమితుల విషయము గత బడ్జెటు సమావేశములో చెప్పాను. Administration ఏ విధముగా జరుగుతున్నదీ ఒక కమిటీని వేసి పరిశీలన చేయించాలని కోరుతున్నాను. ఈ పంచాయితీ రాజ్యము ద్వారా రామరాజ్యము స్థాపించుకొనాలనేది మన ఆశయము. కాని ఈ నాడు జరుగుతున్న వాటికి జరిగే ఎన్నికలను చూస్తే చాల భయంకరముగా వుంటోంది. పలుకుబడి, న్యాయబుద్ధి, పెద్దమనిషిగావున్న వాడు పంచాయితీ ప్రెసిడెంటుగా ఎన్నుకో బడుతున్నాడు. ఈ నాడు సమితి ఎన్నికలు వచ్చిన తరువాత corrupt చేస్తున్నాము. దీనిని చూసి చూడనట్లుగా వూరుకొంటే ప్రమాదమయిన పరిస్థితి వస్తుంది. గ్రామానికి పెద్ద మనిషి అని ఎవరిని అయితే

అనుకొంటున్నామో ఆ పెద్ద మనిషినే జైలులో పెడుతున్నాము. వారం, పదిరోజులు తిండి పెట్టి వోటింగుకు తీసుకొని వెళ్లడము, లంచాలు ఇవ్వడం జరుగుతున్నపుడు ఆ ఎన్నికల ద్వారా దేశము ఎటువంటి పరిస్థితులలోనికి వస్తుందో గమనించాలి 20, 30 వేల రూపాయలు ఖర్చు పెట్టి సమితి అధ్యక్షులయితే అక్కడ ఏమి న్యాయ పరిపాలన జరుగుతుంది. కాబట్టి ఈ వ్యవహారాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. పరీక్ష చేయడమే కాదు. C. I. D. Department ద్వారా అవకతవకలను ప్రభుత్వము తెలుసుకోవాలి. అప్పుడే వీటిని సక్రమ మార్గములో పెట్టినవారము అవుతాము. ఈ నాడు రైతాంగము పరిస్థితులు బాగా వున్నాయని, భూమి రేట్లు బాగా పెరిగాయని పన్నులు వేస్తున్నాము. పన్నులు వేయకుండా పరిపాలన సాగడానికి వీలుకాదు కాని సెలక్టు కమిటీ స్టేజ్‌లో జాగ్రత్తగా ఆలోచించాలి. 'Last straw that breaks the camel's back అనే పద్ధతి తేకూడదు. రైతాంగము పరిస్థితి బాగా వుంటే వారు దేశము కొరకు sacrifice చేయడానికి వెనక తీయరని మనవి చేస్తున్నాను. 10 ఎకరాలు 20 ఎకరాలున్న వారిపైన పన్నులు వేసి వారిని ఇంకా దించేసి వారి పిల్లలను చదివించుకోలేని పరిస్థితులు తీసుకొని వచ్చి banks లో డబ్బువున్న వారిని విచ్చల విడిగా విడిచి పెడితే దేశముయొక్క అభివృద్ధి నాశనం అవుతుందని మనవి చేస్తున్నాను. దేశానికి త్యాగము చేయవలసిన అవసరం ఏదైన వుంటే ధనవంతులచేత చేయిద్దాము. ఆ త్యాగాలు మించిపోయిన తరువాత ఇంకా డబ్బు చాలకపోతే బీద రైతాంగం పైన పన్నులు వేసి దేశాన్ని ముందుకు తీసుకు పోవడానికి ప్రయత్నము చేద్దాము. సంజీవరెడ్డిగారి హయాములో ఈ పని జరుగుతుందని నాకు తెలుసు. మన ముఖ్యమంత్రి సంజీవరెడ్డి గారు అనేక క్లిష్ట పరిస్థితులలో దేశాన్ని ముందుకు తీసుకొని పోయారు ఈ నాడు రెండోసారి ముఖ్య మంత్రి అయిన పిదప న్యాయానికి దారితీసే మార్గంలో పరిపాలన నడుపుతారనే సంపూర్ణ విశ్వాసం నాకుంది. పత్రికలు ఎన్ని వ్రాసుకున్నా, ధనవంతులు ఎంత గోల చేసుకొన్నా వారిపై ఎంత హెచ్చు పన్ను వేయటానికి వీలు వుంటుందో అంతే వేయటానికి ప్రయత్నం చేద్దాము. దేశావసరాలకు అదీ చాలకపోతే రైతులపై కూడా రూపాయికి రూపాయేగాక రెండు రూపాయల వరకు వేద్దామని చెబుదాము మనం నాశనం అయినా మన పిల్లల బాగు కోసం భరించాలని చెబుదాము. ధనవంతులపై వేయగల్గినంత వేసే పిదప మీ నుండి వసూలు చేస్తున్నామని రైతాంగానికి నచ్చ చెబుదాము. ఆ విధంగా 100 కోట్లే కాదు, అవసరమైతే 200 కోట్ల రూపాయల రాబడి సంపాదించి అయినా సరే దేశాన్ని అన్ని రంగాలలోనూ ముందుకు తీసికొని పోవటానికి, అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేద్దాము. అందువల్ల ఈ విషయా లన్నీ సమగ్రంగా ఆలోచించి న్యాయం చేకూర్చవలసినదిగా ఆర్థిక మంత్రి గారిని కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

శ్రీ కె. గురునాథరెడ్డి (కనగిరి):—అధ్యక్షా, మొన్న ప్రవేశ పెట్టిన బిల్లు ద్వారా 5 కోట్ల పన్ను విధించబోతున్నారు. 30 సంవత్సరాల క్రితం విధించిన

పన్నులు ఇప్పటివరకూ అలాగే వున్నాయని, ఈ నాడు భూముల విలువ పెరిగింది కనుక పన్నులను అధికం చేస్తున్నామని ప్రభుత్వం చెప్పింది. భూముల విలువలు పెరిగిన మాట నిజమే. దానితోపాటు అన్ని వస్తువుల ధరలు పెరిగాయన్నది కూడా గమనించాలి. 1931-32 వ సంవత్సరములో మనిషి సగటు ఆదాయం 65 రూపాయలు వుందని ఆర్థిక శాఖా నిపుణులు చెప్పారు. ఇప్పుడు తలసరి ఆదాయం 300 రూపాయలకుపైన వుంది అదే విధంగా 1931-32 సంవత్సరంలో ధరల సూచి 100 రూపాయలు వుంటే ఇప్పుడది 400 రూపాయలకు పెరిగింది ఈ నాడు సామాన్య మానవుడికే కాదు, రైతుకు కావలసిన ప్రతి వస్తువు ధర విపరీతంగా పెరిగింది. అటువంటి రైతులపై అధిక భారం వేసి వారిని కష్టపెట్టి జాతీయాదాయాన్ని పెంచాలనుకోవటం సరైనది కాదు. ఈ పన్నులు చూసినప్పుడు తెలంగాణాలోని ప్రజలు "తిరిగి సిద్ధోని కాలం వచ్చిందిరా" అని అనుకుంటున్నారు మొగలాయి జమానాలో అక్రమంగా అనేక పన్నులు విధించి గోళ్ళూడగొట్టి వసూలు చేసిన కాలాన్ని 'సిద్ధోనికాలం' అనేవారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం విధిస్తున్న పన్నులు చూసి తిరిగి ఆ 'సిద్ధోనికాలం' వచ్చిందనుకొంటున్నారు ఆ నాడు ధరలు చూస్తే ధోవతి రు॥ 2-0-0 లకు దొరికేది. ఒక మణుగు ఇనుము రు॥ 1-8-0 వుండేది. కలుపు తీయటానికి కూలి కావాలంటే 0-1-6 ఇస్తే వచ్చేవాడు. జీతకాడు 10 రూపాయలకు దొరికేవాడు. ఈ రోజుల్లో జీతకాడు కావాలంటే 200 రూపాయలు ఇచ్చినా దొరకటం లేదు ఆనాడు 50 రూ॥ లకు దొరికే ఎద్దు ఈ నాడు 400 రూపాయలకు కూడా దొరకటం లేదు. ఆ విధంగా ప్రతి వస్తువు ధర నాలుగైదు రెట్లు పెరిగింది. ఏ వస్తువు ధర చూసినా ఆకాశాన్ని అంటుతోంది. అందువల్ల రైతులు చాల బాధలకు లోనవుతున్నారు. తెలంగాణాలోని భూములు బలహీనమైనవి ఎంత ప్రయత్నించినా ఎక్కువ పంట పండదు. ఎన్ని పంచవర్ష ప్రణాళికలు గడిచినా రైతులకు మాత్రం ఏ సదుపాయములూ కల్గటం లేదు 1951 వ సంవత్సరములో రైతులు 900 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి అప్పులు వుంటే ఆవే ఈ నాటికి వరకు తీర్చలేని స్థితిలో వారు వుంటే వారిపై యింకా అదనంగా పన్నుల భారం వేస్తే అవీ ఇవీ వారు ఎలా భరించగలరో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ విధంగా వారికి నిరుత్సాహము, నిస్పృహ కలుగచేస్తే వారు అధికాహారోత్పత్తికి తోడ్పడలేరు ఇప్పటికే కోట్ల కొలది డబ్బు వెచ్చించి ఇతర దేశాల నుండి ఆహారధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నాము. 1960 వసంవత్సరం వరకు మనం అమెరికా నుండి 3 కోట్ల 5 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను తెప్పించుకొన్నాము. దానికి రు॥ 15 33 కోట్లు చెల్లించాము. 1960 వ సంవత్సరంలో శ్రీ ఎస్. కె. పాటిల్ గారు 170 లక్షల టన్నుల ధాన్యం 600 కోట్ల రూపాయలకు కొనటానికి ఒప్పందము కుదుర్చుకొన్నారు. గ్రామాలలోని రైతులు ఒక ప్రక్క షావుకార్లకు, మధ్య దళారీలకు వడ్డీలకు వడ్డీలు కట్టలేక బాధపడుతూ తాతల కాలంనుండి వున్న భూమిని అమ్ముకొనేందుకు సిద్ధపడుతున్నారు. ప్రభుత్వం కేవలం మాటలు చెప్పటమే

కాని ఆచరణలో రైతులకు ఏమీ సహాయం చేయటం లేదు. రైతు పండించిన ధాన్యం అమ్మించటానికి, దానికి తగు ధర లభించేదానికి ప్రభుత్వం ఏమీ హామీ ఇవ్వటం లేదు. రైతులు ధాన్యం అమ్మేటప్పుడు ధరలు తగ్గిపోవటం, రైతులు కొనుక్కొనేటప్పుడు పెరగటం జరుగుతున్నది. మధ్య వ్యాపారులు పంటను కొని ఎక్కువ ధరకు అమ్ముకోవటం వల్ల ఆ లాభం రైతుకు దక్కటం లేదు. కనుక ప్రభుత్వమే రైతుల నుండి ధాన్యం కొని, వారికి గిట్టుబాటయ్యే ధరకు గ్యారెంటి ఇస్తే కాని వారి బాధలు కొంత తీరవు. మధ్య దళారీలు రైతులను దోచేస్తుంటే ప్రభుత్వం చూస్తూ కూర్చుంటున్నది కాని రైతులకు హామీ ఇవ్వ లేకుండా పోతున్నది. అందుకని ప్రభుత్వము ఆ విధానాన్ని చేపట్టాలి అంతే కాకుండా మన దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగిందని చెప్పుతున్నారు కాని వాస్తవంగా చూచినట్లయితే ఇది ఉత్పత్తి పెరుగుదల కాదని భావిస్తున్నాను. ఎట్లాగు అంటే, ఈ వేళ మన దేశంలో సుమారు 26 కోట్ల ఎకరాల భూమిలో 7½ కోట్ల టన్నుల ఆహార ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తున్నారు. కాని చైనా దేశములో 28 కోట్ల ఎకరాల భూమిలో మొత్తం 25 కోట్ల టన్నుల ఆహార ధాన్యం ఉత్పత్తి అవుతున్నది దీనివల్లనే తెలుస్తుంది ఆంధ్ర ప్రభుత్వము రైతాంగానికి ఏ విధంగా సహాయం చేస్తున్నదనేది. ఇది గమనించవలసియున్నది. మన దేశంలో ఈ వేళ ప్రభుత్వము యొక్క పూర్తి సహాకారము లేకుండానే 26 కోట్ల ఎకరాల భూమి సేద్యం అయినప్పటికిని, 7½ కోట్ల టన్నుల ఆహార ధాన్యం మాత్రం పండిస్తున్నారు అదే గాక, మూడవ ప్రణాళిక అంతానికి 16 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు పండిస్తామని చెప్పుతున్నారు. కాని ప్రభుత్వము వ్యవసాయానికి ప్రణాళికలలో కేటాయించిన డబ్బు చూచినట్లయితే, ఈ 26 కోట్ల ఎకరాల భూమిలో 12, 13 కోట్ల టన్నుల ఆహార ధాన్యం ఇదివరకు పండించి ఉండవలసినది. కాని, ప్రభుత్వము యొక్క పూర్తి సహాకారము లేనందువలన, ఈ వేళ మన దేశంలో రైతాంగం ఈ విధంగా చాలా తక్కువ ధాన్యాన్ని ఉత్పత్తి చేయగలిగారు అందుకని, విదేశాలలో ఏ విధంగా ప్రభుత్వము రైతాంగానికి సహాయం చేస్తున్నారో, ఆ విధంగానే ఇక్కడ కూడా ప్రభుత్వము రైతాంగానికి సహాయం చేసినట్లయితే, అధికంగా ఉత్పత్తి జరగ గలదు. ఇప్పుడు మన ప్రణాళికలలో వ్యవసాయానికి కేటాయిస్తున్న డబ్బు, అది న్యాయంగా వినియోగించడం లేదు. అందువలన అది వ్యవసాయోత్పత్తికి తోడ్పడం లేదు అనేది గమనించవలసియున్నది. ఈ వేళ ప్రణాళికలలో కోట్ల కొలది డబ్బు మన దేశంలో కేటాయించారు. కాని ఈ వేళ నిజంగా మన పరి స్థితులు చూస్తే వ్యవసాయానికి కేటాయించిన డబ్బు నూటికి 75 పాళ్లు ఆ వ్యవ సాయానికి ఉపయోగపడడం లేదు అనేది గమనించవలసియున్నది. ఉదాహ రణకు స్థానిక సంస్థలలో, జిల్లా పరిషత్తులలో వాటికి మనం పంపించేటటువంటి డబ్బు అక్కడ దుర్వినియోగం చేయడం జరుగుతున్నదనేది అందరికి తెలిసినటు వంటి విషయమే Blocks లో జరిగే వ్యవహారం చాలా ఉన్నది. ఎడ్లకు, ఇంజన్లకు బావులకు మొదలగు వాటికి అప్పులు ఇస్తున్నారు. కాని ఆ డబ్బు తీసుకున్న

వారు దేనికైతే డబ్బు ఇవ్వబడాలో, దానికి ఉపయోగించడం లేదు ఎడ్లకు గాను ఇస్తే, ఎడ్లను కొనడం లేదు బావులకుగాను ఇస్తే, వాటికొరకు ఉపయోగించడం లేదు. ఆ డబ్బును ఇతర ఖర్చులకు వినియోగిస్తున్నారు. వ్యవసాయం కొరకు ఖర్చు పెట్టడం మాత్రం చాలా తక్కువ అని మాత్రము గమనించాలి ప్రభుత్వము Blocks లో జరిగేపని తెలుసుకోవాలంటే, ఒక జిల్లాలో 3,4 బ్లాకులు తీసుకొని, వాటిలో జరుగుతున్న వ్యవహారాలు పరిశీలించి, మన ప్రణాళికకు కేటాయించిన డబ్బు ఏ విధంగా ఖర్చు అవుతున్నదో తెలుస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆ తరువాత ఏమి చేయాలనేది ఆలోచించవలసి యుంటుంది. అంతేకాదు, ఈ రోజున ప్రభుత్వము వ్యవసాయం కొరకు ఇస్తున్న అప్పులు పేద రైతాంగానికి అందడం లేదు పెద్ద భూస్వాములే వాటిని కాజేస్తున్నారు పేదవారికి అవి దొరకడం లేదు. వారి భూములు తాకట్టు పెట్టుకొన్న వారికి అప్పులు దొరకడం కష్టంగా ఉంది. గ్రామాలలో రైతాంగం ఇంకా చాలా దెబ్బతినడం జరుగుతున్నది వారు అనేక బాధలకు గురి అవుతున్నారు. పటేలు పట్వారీలు శిస్తులు వసూలు చేయడంలో నూటికి 10 రూపాయలు వాళ్ల ఖర్చులకు గాను తీసుకొంటున్నారు. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వము, ఈ బీద రైతాంగం నుంచి ఇంక అయిదుకోట్లు రాబట్టాలని వారి మీద మరల పన్నులు వేయడం అనేది చాలా అన్యాయం. అసలు మూడవ ప్రణాళికలో ప్రభుత్వము రు. 45 కోట్ల వరకు పన్ను వేయాలని ఆలోచిస్తున్నారు కాని, ఇప్పుడు 5 కోట్లకు పన్ను వేస్తున్నారంటే, ఇంక రు. 40 కోట్లు వచ్చే మూడేళ్లలో వేస్తారన్న మాట. అది ఏ రూపంలో వేస్తారో ఏ విధంగా ఉంటుందో చెప్పడానికి వీలులేదు. మూడు సంవత్సరాలు, పది పది కోట్లు వేసినట్లయితే, అది దేనిమీద పడుతుందో ఏమో! ఇప్పటికే పరిస్థితి చాలా కష్టంగా ఉన్నది. కనుక, ఈ అయిదు కోట్ల కొరకు ఈ విధంగా పన్నులు విధించడం చాలా అన్యాయమని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

* శ్రీ పి. నరసారెడ్డి (నిర్మల్) — అధ్యక్షా, Finance Minister గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెటును సమర్థిస్తూ నాజిల్లాకు సంబంధించిన కొన్ని విషయాలు మనవిచేయ దలచినాను. ముఖ్యంగా మనం planned economy కావాలని, Third Five-Year Plan ను జయప్రదంగా చేసుకోవాలని, targets అన్నీ పూర్తిచేసుకోవాలనే, ఉద్దేశంతో taxation లోను, Budget కేటాయింపు లోను ఒక bold policy మనము తీసుకొన్నాము. కాని ప్రతిపక్ష సభ్యులు plan క్రింద డబ్బుకేటాయించే టటువంటి ఈ విధానం సరికాదని, మనదగ్గర డబ్బుకొరత ఉన్నది గనుక plan scrap చేయాలని, plan scrap చేయకపోయినట్లైతే, prohibition అయినా scrap చేయాలని ఏవేవో సూచనలు చేశారు. ఇప్పుడు రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయి, పది సంవత్సరాలైన తరువాత, మూడవ ప్రణాళిక జరుగుతున్నటువంటి సమయంలో ఈ plan ను scrap చేయాలని ఇప్పుడు ఆలోచించడం అనేది ఏమీ బాగలేదని మనవిచేస్తున్నాను. ఒక convicted policy, ఒక definite scheme ద్వారా మనం ఎప్పుడైతే

పోతున్నామో అప్పుడు, మన targets reach అయ్యే కొరకు మనము డబ్బు ఏలాగో సంపాదించి సక్రమంగా అది ప్రజలకొరకు ఉపయోగపడేటట్లు చూడాలి. అంతేగాని, ఏదో కేటాయింపు బాగలేదని, లేక taxation వద్దని చెప్పడం వల్ల, మనము ముందుకు పోలేము. ముఖ్యంగా మిత్రులు ఆందోని రెడ్డి గారు చెప్పినట్లు, ఈ బడ్జెటును ప్రవేశపెట్టడంలో Finance Minister గారు ఈ land proposals చాలా commendable గా ముందుకు పోవాలని వారుచెప్పారు. ముఖ్యంగా education విషయంలో, 300 రూపాయలు income లోపల ఎవరికిఉంటె, వారి పిల్లలకు ప్రభుత్వము సహాయం ఇచ్చి వారు చదువుకొనే దానికి అవకాశం కల్పించడం అనేది చాలా commendable అని తమకు మనవిచేస్తున్నాను. ఎందుకంటె, 1960 లో మా అదిలాబాదు జిల్లా పరిషత్తు ద్వారా అక్కడ బీద students ఎవరైతె Matriculation లో I class వస్తుందో, ఎవరికైతె మంచి marks వస్తాయో, అటువంటి 10, 15 students కు, general funds లో నుంచి సహాయం చేయుటకు కొంత కేటాయింపు చేయాలని నిర్ణయించి నప్పటినుంచి, దాదాపు మూడు సంవత్సరాలుగా, అటువంటి విద్యార్థులు కాలేజీలలో తెచ్చుకొన్న marks వారి results చూస్తే, చాలా సంతోషమవుతుంది. ఆవిధంగా సహాయంపొంది కాలేజీలలో చదువు కొన్నటువంటి విద్యార్థులు I class, II class తెచ్చుకొంటున్నారు. కనుక ఇంతకుముందు వారు చెప్పినట్లు, ఏదో Backward class కు, scheduled caste కు మాత్రం సహాయంచేయాలి, ఇతరులకు చేయవద్దు అనేటటువంటి ధోరణి బాగలేదని నేను మనవిచేస్తున్నాను. ఎందుకంటె నిజాము ప్రభుత్వము ఉన్నప్పుడు, "ఆలా ఖాందాన్" ఉన్నవారికే ఉద్యోగాలు, చదువు, ఇప్పిస్తారని సామాన్యంగా ప్రజలు అనుకొంటూ ఉండేవారు ఆలాగె, ఇప్పుడు scheduled castes, Backward classes కు మాత్రమే concessions, preferences ఇస్తామంటె మిగతా మధ్యతరగతివారు, ఇతర జాతులవారు ఎక్కడికి పోవాలనే వాదన ఆ ప్రాంతాలలో బయలుదేరింది. అటువంటి బేదాభిప్రాయాలకు తావులేకుండా ప్రభుత్వము చేస్తుందని ఆశిస్తున్నాను. రెండవది, ముఖ్యంగా అదిలాబాదు జిల్లా ఎక్కువ మెట్టప్రాంతము గలది. అక్కడ చూస్తే పెద్ద పెద్ద ప్రాజెక్టులు పోచంపాడు ప్రాజెక్టు, కదంప్రాజెక్టు తీసుకొన్నారు. మూడు నాలుగు సంవత్సరాల నుంచి ఎంతోడబ్బు కేటాయింపు అయినది గాని సామాన్యరైతుకు ఏవిధమైన లాభం కనిపించుట లేదు. మైనర్ ఇరిగేషన్ స్కీమ్సుకు మూడవ ప్లానులో 18 కోట్లు పెట్టినామని, ఇంకొక 10 కోట్లు అదనంగా ఏర్పాటుచేసే ప్రయత్నం చేస్తామని ఫైనాన్సు మినిస్టరుగారు చెప్పారు. ఆ Minor Irrigations Works తీసుకొని చురుకుగా పనిచేస్తే మధ్యతరగతి రైతులకు చాల లాభం అవుతుందని మనవి చేస్తున్నాను. పోచంపాడు ప్రాజెక్టుకు 62-63 లో 11 లక్షలు కేటాయింపు అయినది. ఈ ప్రాజెక్టు క్రింద submerge అయ్యే గ్రామాలు 25 నిర్మల్ తాలూకలో ఉన్నవి. ఆగ్రామాలకు పంచాయితీ సమితివారు గాని, జిల్లా పరిషత్తువారుగాని development programmes కు ఏమాత్రం డబ్బు కేటాయింపు చేయుటలేదు. ఆ భూములను ప్రభుత్వం తీసుకొనుటలేదు. ఆ భూములకు

అక్కడి ప్రజలకు ఎప్పటికి compensation దొరుకుతుందో, వారందరినీ ఎప్పటికి rehabilitate చేస్తారో తెలియక వారు ఆందోళన పడుతున్నారు. త్వరలో ఆ ప్రాజెక్టు నిర్మాణం అయ్యే అవకాశం లేదంటున్నారు అది సెంటర్ సబ్జెక్టు అయిఉన్నది కనుక ఆగ్రామాల విషయం ఏమి కానున్నదోనని ఆందోళన చెందు తున్నారు. స్టేటు తీసుకుంటే బాగుండేది. మనరాష్ట్ర ప్రభుత్వం, సెంట్రల్ గవర్నమెంటుతో ప్రయత్నంచేసి ఆ ప్రాజెక్టు నిర్మాణం త్వరలో తీసుకొని అక్కడ submerge అన్యగ్రామాలవారికి rehabilitate చేయుటకు సూచనయిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. కడం ప్రాజెక్టు అయిపోతుంది. స్వర్ణప్రాజెక్టు 48 లక్షల ప్రాజెక్టు తీసికొనియున్నారు 1959లో శంఖు స్థాపన అయినది. ఏమాత్రంపని ఆరంభం కాలేదు Assistant Engineer Division అయినది Land acquisition proposals రెండు సంవత్సరాలనుండి కావటంలేదు. ఆ ప్రాజెక్టు కంట్రాక్టకు యిచ్చారన్నారు, వారురావటంలేదు; పనిజరగటంలేదు. పదివేల ఎకరాలు సేద్యం అవుతుందని ప్రభుత్వం హామీ ఇచ్చింది land acquisition proposals చురుకుగా జరుగుటలేదని మొదలైన సమాధానాలు చెబితే మాత్రం ఆ డబ్బు కేటాయింపు base అవుతుంది. మనం plan schemes కు డబ్బు కేటాయింపు చేసుకొంటున్నాము. ఉద్యోగులు చురుకుగా పనిచేసి పనులు కడతేర్చాలనే ప్రయత్నం ఏమాత్రంలేదు. ఇంతకుముందు British Government ఆఫీసర్సు వారి ప్రభుత్వ interests లో ఎలాపని చేస్తుండేవారో చూశాము. ఇప్పుడుమన Executive Engineers- any of Superiority తో technical aspect అని ఇంకొక aspect అని సంవత్సరాల తరబడి పనులను అలానే ఉంచుతున్నారు. Plan schemes సరిగాకావటం లేదని ప్రతిపక్షనాయకులు, పెద్దలు అంటున్నారంటే అది గవర్నమెంటు ఉద్యోగులకుగాని, కాంగ్రేసు పాలసీలో లోపంలేదు. బ్యూరొక్రటిక్ టెంపెన్సిలో మార్పురాక పోతే ఈ ప్లాన్‌స్కీమ్సు జయప్రదం కావు. మూడవప్రణాళిక target పూర్తి కావు. మైనర్ ఇరిగేషను స్కీమ్సుకు 25కోట్లు మూడవప్లానులో కేటాయింపు చేస్తున్నారని బడ్జెటుస్పీచ్‌లో చెప్పారు. చిన్న చిన్న ప్రాజెక్టుసు-8 లక్షలు, 10 లక్షలు ఖర్చుతో పూర్తిఅయ్యేది మాజిల్లాలో ఎక్కువగా ఉన్నవి అక్కడ జనసంఖ్యతక్కువ; ఏరియా చాలాఉంది. ఎక్కువ మెట్టభూములు ఆ ప్రాంతం అభివృద్ధి కావాలంటే minor irrigation schemes సర్వేచేయటం takeup చేస్తే రైతాంగానికి సహాయం జరుగుతుంది.

• ఇంతవరకు రెండు ప్రణాళికలు పూర్తియినా developmental works లో మ్యునిసిపాలిటీలకు సహాయం జరుగలేదు. మాజిల్లాలోకి సిటీ మునిసిపాలిటీలు ఉన్నవి. వాటినిగురించి జిల్లాపరిషత్తు ద్వారాగాని, పంచాయతీ సమితీ, ప్లానింగ్ డిపార్టుమెంటు ద్వారాగాని ఏమాత్రం సహాయం లేదు. water works schemes కుగాని, ఇతర స్కీమ్సుకు గాని ఏమాత్రం డబ్బుకేటాయింపు లేదు. జిల్లాపరిషత్తుల, పంచాయతీ సమితుల ప్లాన్ స్కీమ్సువలె, మ్యునిసిపాలిటీస్‌కు కూడ plan schemes వేయాలి లేక మునిసిపల్ ఏరియాస్‌ను పంచాయతీ సమితులుగా మార్చి లేక జిల్లాపరిషత్తులకు సంబంధం కలిసి ప్రతి సంవత్సరం డబ్బు కేటాయింపు

చాలని మనవిచేస్తున్నాను - కేరళ ఆక్టులో మ్యునిసిపల్ ఏరియాస్‌ను జిల్లా పరిషత్తుల పంచాయితీ సమితుల ambile లోకి తెచ్చినట్లు మనంకూడ చేసి డబ్బు కేటాయింపు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మాజిల్లాలో రెండు మ్యునిసిపాలిటీస్‌కు, ఒక్కొక్క మ్యునిసిపాలిటీకి 25 వేల జనాభా ఉన్నటువంటివి, దాదాపు 6 సంవత్సరాలనుంచి water worksకావాలని ప్రయత్నం చేస్తున్నారు కేంద్రప్రభుత్వంగాని, స్టేటుగవర్నమెంటుగాని చేసిన annoucements లో ప్రతి ఒక్క వెయ్యి జనాభాకు 10 వేలు, Rural water supply schemes ఖర్చు పెడు తున్నామన్నారు. అదేధోరణిలో మ్యునిసిపాలిటీస్ విషయంలో water works కు ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. నిర్మల్ సిటీ మ్యునిసిపాలిటి, మంచిర్యాల సిటి మ్యునిసిపాలిటిలకు water works కు వెంటనే శాంక్షన్ చేయా లని కోరుతున్నాను 1961-62 ఎస్టిమేట్సుచూస్తే 1 కోటి 1 లక్ష వేసుకొన్నాము ఆ ఏస్టిమెట్సు అన్ని మంచి water works, విశాఖ పట్టణం జిల్లాలో, ఖర్చు పెట్టాలని estimate చేశారు డబ్బు పూర్తిగా ఖర్చుకాలేదు. రెండు చోట్ల ఖర్చు పెట్టేబదులు deserving municipality కులోన్ ద్వారగాని, గ్రాంట్‌ద్వారాగాని water works కొరకు యిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

ఆదిలాబాదు జిల్లా Backward district కి ప్రభుత్వ దృష్టిలో ఉన్నది. కొండజాతివారున్నారు. అక్కడ భూములుకూడా మంచివిలేవు. ఎక్కడో Black cotton soil ఉన్నా, తూర్పుభాగములో సారవంతమైన భూములులేవు plan schemes లో contirbution యిచ్చేశక్తి ఆ ప్రజలకు లేదు. ఇంతకు ముందు scheduleds tribes concession ఢిల్లీనుంచి వచ్చినప్పుడు ఆదిలాబాదు జిల్లా ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. tribal population ఉన్నచోట pilot project areas క్రింద declare చేయకుండ tribal blocks అని 5 లక్షలుగాని, 10 లక్షలుగాని కేటాయింపుచేస్తే బాగుంటుందని మెమోరాండంయిచ్చేరు దేభర్ భాయికమీటి వారు అంగీకరించారు. విచారిస్తామన్నారు. ఆ విషయం తమద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. అలాంటి tribal areas కొరకు projects యివ్వము ఈ tribal blocks క్రింద డబ్బు కేటాయిస్తే బాగుంటుందని మనవి చే స్తున్నాను. 1961 – 62 బడ్జెట్‌లో మూడుకోట్ల రూపాయలు తెలంగాణా రీజినల్‌కమిటీ సిఫార్సులపై తెలంగాణాలో రోడ్ రవాణాకొరకు శాంక్షన్ చేశారు. అక్కడి ప్రజల కంట్రిబ్యూషన్ లేకనే ఆ డబ్బు ఉపయోగించబడింది. మా ప్రాంతంలో ట్రయిబల్ ఏరియా, బేక్‌వర్డ్ ఏరియా చాలా ఉన్నది గనుక (మా అదిలాబాద్ జిల్లాలో) వాటర్ సప్లయి స్కీముకు, మరి ఇతర డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌కు ప్రభుత్వం హెచ్చుడబ్బు కేటాయిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. 61-62లో ఫింగర్లింగ్స్ సప్లయి చేయటానికి 26 లక్షలు ఫిషరీస్ క్రింద కేటాయించినట్లు బడ్జెట్‌లో చూపింపబడింది. ఆ ఫిషరీస్ డిపార్టుమెంట్ మా జిల్లాలో చాలా అధ్వాన్నస్థితిలో ఉన్నది. అందులో ఏమీ జరుగుతున్నదో ఆ ఫిషరీస్ డిపార్ట్ మెంట్ వారికే తెలియదు. విజయవాడనుండి ఫింగర్లింగ్స్ తీసుకువచ్చి ఆ

టాంక్‌లో కలిపామని చెప్పారు. అది ఆ ఫిషరీస్ డిపార్టుమెంట్ వారికే తెలియకుండాచేసినారు. అక్కడ ప్లానింగ్ స్కీములు సరిగా, సక్రమంగా అమలు జరపటంలేదు. ఆ స్కీములు చురుకుగా చేయాలనే ఆలోచన గవర్నమెంట్‌కు ఉన్నప్పటికి "ఆ డబ్బు నేషనల్ వెల్త్, దానిని వేస్ట్ చేయకూడదు" అనే అభిప్రాయం ఉద్యోగస్థులకు ఎంతవరకురాదో, అంతవరకు ఎన్నిప్లాను స్కీమ్సు తీసుకొన్నా ప్రయోజనం ఉండదు. వాళ్లపై ప్రభుత్వం చర్య తీసుకోకుండా ఉంటే, ప్రభుత్వం ఎంత డబ్బు కేటాయింపు చేసినా, అనవసరంగా దుర్వినియోగం చేస్తారు. ప్లాన్‌ఫండ్స్ వేస్ట్‌చేయకూడదని మేము ప్రజాప్రతినిధులము—ప్రభుత్వ ఉద్యోగస్థులకు అప్లికేషన్ ఇచ్చాము కాని ఫిషర్‌మెన్‌కు ఏ మాత్రం సహాయం కాలేదు. ఫిషరీస్ డిపార్టుమెంట్‌కు సంభంధించి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో వేరువేరు రూల్సు ఉన్నాయి. లీజింగ్ రైట్స్ విషయమై—కో-ఆపరేటివ్ సొసైటీలు ఉన్నా, తెలంగాణాలో ఓపెన్‌ఆక్షన్ తీసుకోవాలి అని హైదరాబాదు రూలు ప్రకారం నడిపిస్తున్నారు. ఆంధ్రలో బోర్డు స్టాండింగ్ ఆర్డర్ నెంబరు 4 ప్రకారం అక్కడ ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్స్ ఉంటే, 3 ఇయర్స్ రెంటల్‌మీద ఫిషరీస్ కో-ఆపరేటివ్స్ కే ఇవ్వాలని అక్కడ నిర్ణయం ఉన్నది. తెలంగాణాలో ఉన్న పద్ధతికి, ఆంధ్రలో ఉన్న పద్ధతికి తేడా ఉన్నది. తెలంగాణాలో ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్స్ ఆర్గనైజ్ అయినాగాని, వారికి 3 ఇయర్ రెంటల్ బేసిస్‌లో చెరువులేగాని, కుంటలే గాని ఇవ్వటంలేదు. ఆంధ్రలో ఉన్నదే ఇక్కడ కూడ అమలుజరిపితే బాగుంటుంది. ఈ ఫింగర్లింగ్స్‌కు, ఇంకా అనేక ఇతర ప్లాను స్కీములకు యీ 62-63 లో కూడ యీ ఫిషర్‌డిపార్టుమెంట్‌లో ఖర్చు పెట్టుకుంటున్నాము. కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు ఆ చెరువులు ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను "బడ్జెట్ సరిగాలేదు,' కాంగ్రెస్ ప్రభుత్వం పది సంవత్సరాలనుండి పరిపాలన చేస్తున్నా, మనరాష్ట్రం ఏమాత్రం డెవలప్ కాలేదు, లెఖ్ఖలుచూస్తే మనరాష్ట్రం 14వ రేంక్‌లో ఉంది అని ప్రతిపక్షంలో ఉన్న పెద్దలు సెలవిచ్చారు. మనకు ఇంకో దురదృష్టమేమిటంటే—మనకు కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజమ్ చేసే అపోజిషన్‌కూడాలేదు. ఇంగ్లండ్‌లోగాని, హౌవుస్ అఫ్ కామన్స్‌లో గాని బడ్జెట్‌ను విమర్శించేటప్పుడు ఆల్‌టర్‌నేటివ్ ప్రపోజల్స్ ప్రతిపక్షం సూచిస్తుంది. ప్రతిపక్షంకూడ మంత్రులవలె, కొంతమంది కొన్ని ప్రత్యేక పోర్టిఫోలియోలు తీసుకొని ప్రత్యేకంగా స్టడీచేసి, ప్రభుత్వంవేసే టాక్సులు బాగుండకపోతే, ఆల్‌టర్‌నేటివ్ టాక్స్ ప్రపోజల్స్ చూపిస్తారు. మన ప్రతిపక్షం యీ టాక్స్ బాగాలేదంటుందేగాని, ఆల్‌టర్‌నేటివ్ టాక్స్ ప్రపోజల్స్ చూపించటంలేదు. గోల్డ్‌స్మిత్ ఎసేస్‌లో ఒకటిఉంది. ఒక ఆర్టిస్ట్ ఒక మంచి పోర్ట్రేట్‌వేసి క్రిటిసైజ్ చేయమని అంటే-50 మంది క్రిటిసైజ్‌చేశారట. అంత బాగావేసిన విమర్శవచ్చిందే అని ఆ ఆర్టిస్ట్‌బాధ పడితే, అతని మిత్రుడు ఒకడు విమర్శించమనిగాక, ఇందులో ఏది బాగుందో కామెంట్‌చేయమని ఇంకోబోర్డు పెట్టమని అన్నాడు. అప్పుడు ప్రతివారు ముక్కు-బాగుందని ఒకరు, మొగం